
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నిజామాబాద్
20
బుధవారం 3 జనవరి 2018
మంగళవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31.4 । కనిష్ఠం 14.9



జిల్లా కలెక్టర్‌గా ఎంఆర్‌ఎం రావు



బోధన్ సబ్ కలెక్టర్‌గా నియమితులైన అనురాగ్ జయంతి

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రెండు మూడు రోజుల్లో బాధ్యతల స్వీకరణ
- బోధన్ సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ బదిలీ
- జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా ట్రాన్స్‌ఫర్
- ఆమె స్థానంలో అనురాగ్ జయంతి నియామకం

.....వివరాలు 3లో..

కస్టం మిల్లింగ్‌లో కనికట్టు!

- జిల్లాలో కస్టం మిల్లింగ్ బియ్యం పక్కదారి
- పూర్తిస్థాయిలో తిరిగి ఇవ్వని వైనం
- విజిలెన్స్ తనిఖీలలో బట్టబయలు
- చర్యలు తీసుకోకుండా అధికారులపై పాలకుల ద్వారా ఒత్తిళ్లు -9లో



అధికారుల తనిఖీలు (ఫైల్)

దర్జాగా.. దందా

ఆంధ్రజ్యోతి పరిశీలన

జిల్లాలో ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదు. పలువురు అక్రమార్కులు ఇసుక దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. నగరంతో పాటు పలు మండలాల్లో డంప్‌లను ఏర్పాటు చేసి తరలిస్తున్నారు. ప్రభుత్వ పథకాల పేరిట రాత్రులు డంపు చేస్తూ.. పగలు ప్రైవేటు పనులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఇసుక డంప్‌లు వెలుస్తున్నా.. అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు, రవాణా, భూగర్భ జల శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతోనే ఈ దందా యథేచ్ఛగా కొనసాగుతున్నట్టు తెలుస్తోంది. అంతేకాకుండా ఇసుకాసురులకు పలువురు ప్రజాప్రతినిధుల అండదండలు సైతం పుష్కలంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఎక్కడైనా అధికారులు ఇసుక రవాణాను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే సదరు నేతల ద్వారా ఒత్తిడి తెచ్చి తమ దందాను కొనసాగిస్తున్నారు.

- జిల్లాలో యథేచ్ఛగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా
- నగరంతోపాటు ఇతర ప్రాంతాల్లో వెలుస్తున్న ఇసుక డంప్‌లు
- దందాకు కలిసొస్తున్న శాఖల మధ్య సమన్వయ లోపం
- పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలు
- నిత్యం రవాణా చేస్తూ రూ.లక్షలు గడిస్తున్న ఇసుకాసురులు

9లో



నగరంలోని ఫ్రూట్ మార్కెట్ ప్రాంతంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్

ప్రతిభకు ధర కరువు

- ప్రతిభ పసుపు రకానికి గిట్టుబాటు ధర కరువు
- క్వింటాలుకు రూ.5,600 నుంచి 6,800 పలుకుతున్న ధర
- జిల్లా మార్కెట్ యార్డ్‌కు భారీగా తీసుకొస్తున్న ఇతర జిల్లాల రైతులు
- తక్కువ వ్యవధి పంట, నాణ్యత లేదనే సాకుతో ధర పెట్టని వ్యాపారులు
- తీవ్రంగా నష్టపోనున్న రైతులు
- ఎండిన పంటను తీసుకురావాలంటున్న చైర్ పర్సన్



7లో

ఆర్మూర్-ఆదిలాబాద్ లైన్‌కు రెడ్ సిగ్నల్

- భూమి సమకూర్చడం, 51 శాతం వ్యయం భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విముఖత
- ఒప్పందం జరగకపోవడంతో పెండింగ్‌లో రైలు మార్గం
- కేంద్రం రూ.280 కోట్లు కేటాయించినా ఫలితం శూన్యమే

9



కృషి



మడి సిద్ధం చేస్తున్న రైతులు

వరి నారుమడి-యాజమాన్య పద్ధతులు

ఆర్మూర్ రూరల్, జనవరి2 : రబీ సీజన్‌లో వరిపంట సాగు చేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారు. ఇతర ప్రాంతాలలో నాట్లు ముందుగానే వేసినప్పటికీ ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాలలో నారు పోశారు. చలి ఎక్కువగా ఉన్నందున రైతులు నారు మడుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవ సాయాధికారులు సూచిస్తున్నారు.

- వరినారు చలికాలంలో చలి తీవ్రతను తట్టుకుని ఏపుగా పెరగడానికి మొలకెత్తిన వరి విత్తనాలు చల్లుకొనడానికి ఎత్తు నారుమడిని తయారు చేసుకోవాలి. నారుకు నీరు పెట్టి తీసి వేయడానికి చిన్న కాలువ ఏర్పాటు చేయాలి.
- ఎకరానికి అవసరమ్యే నారు 2 గుంటల నారు మడిని చేసుకుని 9 కిలోల నత్రజని యూరియ ఎరువును, కిలో బాస్వరం కిలో పోటాష్ ఎరువులను వేయాల్సి వుంటుంది. నారుమడిని తయారు చేసే సమయంలో దుక్కిలో వేయాలి. చలికాలమైనందున భాస్వరం ఎరువును 2 కిలోల వరకు రెట్టింపు వేయాలి.
- నారు ఒకటి, రెండు ఆకులు తయారయ్యే వరకు నీటిని పలుచగా కట్టాలి. తదుపరి ఉదయం నీరు కట్టి సాయంత్రం తీసివేసినట్లయితే చలి నుంచి నారును కాపాడుకోవడమేకాకుండా నారు త్వరగా పెరిగే అవకాశముంది.
- చలి తీవ్రత చాలా ఎక్కువగా వున్నట్లయితే నారుమడిపై కొంత ఎత్తులో ప్లాస్టిక్ టార్ఫలిన్ షీట్లతో రాత్రి కప్పి ఉదయం తొలగించాలి.
- చలికాలంలో రబీ సీజన్ చలి ప్రభావం వల్ల జింకు పోషకలో పంగమనించవచ్చు. ఫలితంగా ఆకులు మూడు నాలుగు ఆకులు మధ్య ఈనే పాలిపోయి ఇసుక రంగు మచ్చలు ఏర్పడి పెలుసుగా మారి నారు ఎదగక కురుచబడిపోతుంది. నివారణకు 2 గ్రాముల జింక్ సల్ఫేడ్‌ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ఇనుము లోపంతో లేత ఆకులు తెల్లగా మారి నిర్వీర్యమవుతాయి. దీంతో నారు ఎదగదు. నివారణకు లీటరు నీటిలో 20 గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్‌ను లీటరు నీటిలో 2 గ్రాములు పిచికారి చేసుకోవాలి.
- కాండ తొలుచు పురుగు నుంచి నారును కాపాడుకోవడానికి ఒక కిలో 3 జీకార్బోఫ్యూరాన్ గుళికలు ఎకరాం నారుమడికి నాట్లువేసే వారం రోజుల ముందు చల్లుకొని నివారించవచ్చు.
- నాట్లు వేసుకుని ముందు నారు కొసలను తుంచి నాట్లు వేసుకోవాలి. మొక్కల సాంద్రత చదరపు మీటరుకు 33 దుబ్బులు వుండేలా నాటుకోవాలి.



నారుమడి

దాణాకు ప్రత్యామ్నాయం- అజోల్లా

బాల్కొండ, జనవరి2: పశుపోషణలో అధికంగా ఖరీదు చేసే సమీకృత దాణాను వాడడం వల్ల పాల ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నందున, ప్రత్యామ్నాయంగా అజోల్లా చౌకగా, చక్కగా ఉపయోగపడుతుంది. అజోల్లా నీటిలో తేలియాడుతూ, నత్రజని స్వీకరిస్తూ, పెరిగే ఒక నాచుమొక్క వీటికి వేర్లు, కాండం లేకుండా కేవలం ఆకులే ఉంటాయి. అజోల్లాలో మాంసకృత్తులు 25-35 శాతం, శరీరానికికావలసిన అమైనోఅసిడ్లు 7-10 శాతం బీ కెరోటిన్ 1380 మైక్రోగ్రాములు, విటమిన్ బీ.12 1.19 మిల్లీగ్రాములు, కాల్షియం మిల్లీ గ్రాములు, కోబాల్ట్ 0.61 మిల్లీ గ్రాములు, ఇనుము 7.3 మిల్లీగ్రాములు, సోడియం 0.26 మిల్లీగ్రాములు, మెగ్నీషియం 4.3 మిల్లీ గ్రాములు, సల్ఫర్ 0.27 మిల్లీగ్రాములు, ఫాస్పరస్ 0.86 మిల్లీగ్రాములు,జింక్ 4.1 పీపీఎం, కాపర్ 0.9 పీపీఎం 100 గ్రాములలో అభిస్తాయి. అజోల్లాలో తక్కువ పీచు పదార్థం ఉంటుంది. సులభంగా జీర్ణమవుతోంది.రైతులు ఇంటి దగ్గర నీటి అవసరం లేకుండా, స్వల్ప విస్తీర్ణంలో, తక్కువ కాలంలో, అధిక దిగుబడిలో సాగుచేసుకోవచ్చు. కేజీల అజోల్లా 1 కేజీ దాణాతో సమానం. కిలో అజోల్లా ఉత్పత్తి ఖర్చు కేవలం 0.50 పైసలు మాత్రమే అవుతుంది.


అజోల్లా ఉత్పత్తి ఇలా..

- చెట్ల నీడలో సూర్యరశ్మి అంతంత మాత్రమే ప్రసరించే ప్రాంతంలో 2.25 మీ. పొడవు 1.5 మీ.వెడల్పు, 10సెం.మీ లోతు ఉన్న గోతిని తీసి దాంట్లో పాలీథిన్ షీట్ నీరు నిలిచేటట్లు పరవాలి.
- గొయ్యిలో షీట్‌పైన 30-35 కిలోల జల్లెడ పట్టిన సారవంతపైన మట్టిని క్రమపద్ధతిలో సరిసమానంగా వెదజల్లాలి.
- 20లీ. నీటిలో 2-5 రోజులు నిల్వ ఉంచి చీకిన 4కిలోల ఆవుపెడ, 30 గ్రా.సూపర్ ఫాస్పేట్‌ను కలిపి ఆ ద్రావణాన్ని గోతిలో మట్టిపై చల్లి 10 సెం.మీల ఎత్తు వరకు నీరు నింపాలి.
- శుభ్రపైన 1000-1500 గ్రా. తాజా అజోల్లా కల్చర్‌ను గోతిలో వేయాలి.ఆ తర్వాత నీటిని అజోల్లాపై చల్లితే మొక్క నిటారుగా పెరుగుతుంది. తొట్టిలో అజోల్లా వారం రోజుల్లో 8-10 కిలోలు అవుతుంది.
- ఏడవ రోజు నుండి చదనపు మీటర్‌కు 500-600 గ్రాముల అజిల్లా దిగుబడి వస్తుంది. ఎక్కువ దిగుబడి రావాలంటే ఎక్కువ స్థాయిలో గుంటలు తయారు చేసుకోవాలి.

అధిక దిగుబడి పొందాలంటే..

- ప్రతీ రోజు అజోల్లా గోతాలో కిక్కిరిసి పోకుండా తీసివేయడం, అజొల్లా గోతిలో సూర్యరశ్మి డైరెక్టుగా పడకుండా చూడడం, తొట్టిలో నీటి మట్టం సమంగా కనీసం 5 సెంటీమీటర్లు తగ్గకుండా జాగ్రత్త తీసుకోవాలి.
- ప్రతీ 5 రోజులకోసారి సూపర్ ఫాస్ఫేట్ 20 గ్రాములు, కిలో ఆవుపెడ ప్రతీ వారానికి ఒక సారి సూక్ష్మపోషకాల మిశ్రమం, ప్రతీ చదరపు మీటర్‌కు 10 గ్రాముల ఫ్యూరడాన్, 2 శాతం బావిస్టిన్, ప్రతీ 10రోజులకు నీటిని తీసి శుభ్రమైన నీటితో నింపాలి. నెలలకోసారి మట్టిని మార్చాలి.
- అజోల్లాను దాణాతో పాటు 1.5 కిలోలు కలిపి వాడడం వల్ల పశు ఆరోగ్య ప్రమాణాలు పెరగడమే కాకుండా, పాల దిగుబడి 15-20 శాతం మరియు వెన్నశాతం పెరుగుతుంది. రైతులకు ప్రతీ లీటరుకు 0.60-1.50 పైసలు అధిక లాభం లభిస్తుంది. చైనా, వియత్నాం, ఫిలిప్పీన్స్ మొదలగు దేశాలలో ప్రసిద్ధి చెందిన ఈ అజోల్లాను తమిళనాడు, కేరళ, రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో సాగు చేస్తున్నారు.

అజోల్లా



రూ. 52.93 కోట్లతో అంతర్గత పైప్‌లైన్, ట్యాంకుల నిర్మాణం

▼ 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విజయ్‌కుమార్



ఆంధ్రజ్యోతి: ఇంటింటికీ నల్లా నీరు అందించాలని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం నిర్వహణ పనులు ఏ దశకు చేరుకున్నాయి?

డీఈ: ప్రస్తుతం బాల్కొండలో అంతర్గత పైప్‌లైన్ నిర్మాణం పూర్తి స్థాయికి చేరింది. గ్రామాల్లో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, అంతర్గత పైప్‌లైన్ నిర్మాణం పూర్తి అయింది. ఇంటింటికీ నల్లాలను బిగించి బాల్కొండ, భీమ్‌గల్, మోర్తాడ్, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా మండలాల్లో ట్రయల్‌రన్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా డివిజన్‌లో ఏఏ పనులు చేపడుతున్నారు?మిషన్ భగీరథ పనుల కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

డీఈ: ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంట్రా విలేజ్ క్రింద అంతర్గత మంచి నీటి పైప్‌లైన్, ట్యాంకుల నిర్మాణం పూర్తి కాగా, ప్రస్తుతం కొన్ని చోట్ల ట్యాంకుల నిర్మాణం చివరి దశకు చేరుకున్నాయి.

ఆంధ్రజ్యోతి: బాల్కొండ నియోజకవర్గంలో ఇంట్రా విలేజ్ పథకం కింద ఎన్ని నిధులు మంజూరయ్యాయి?

డీఈ: జీవో 24 సంబంధించి, జీవో 351 పాత బాల్కొండ మండలానికి 2272.16 లక్షలు, భీమ్‌గల్, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల, వేల్పూర్, 3021.17 లక్షలు, మొత్తం రూ. 5293.33 లక్షలు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: ఈ పథకం క్రింద మొదట ఏఏ మండలాలను ఎంపిక చేశారు? నిర్మాణం పనులు ఏ దశకు చేరుకున్నాయి?

డీఈ: ప్రభుత్వ జీవో 351 బాల్కొండ మండలంలో 25 ట్యాంకులు చేపట్టాల్సి ఉండగా, 23 పూర్తి కాగా రెండు నిర్మాణం దశలో ఉన్నాయి. ఇందులో 120 కిలో లీటర్లు, 60 కిలో లీటర్లు, 20 కిలో లీటర్ల, 20 కిలో లీటర్లు, 40 కిలో లీటర్లు, 10 కిలో లీటర్ల ట్యాంకులు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఎన్ని విడతలుగా మిషన్ భగీరథ అంతర్గత పైప్‌లైన్, ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నారు?

డీఈ: ప్రభుత్వం పథకం నిర్వహణ కోసం రెండు విడతల్లో జీవోలు జారీ చేసింది. జీవో 351, జీవో 24ను అమలు చేస్తోంది. 351 ప్రకారం మొదటి విడత అంతర్గత పైప్‌లైన్, ట్యాంకుల నిర్మాణం కోసం బాల్కొండకు రూ. 52.93 కోట్లు, ఆర్మూర్‌కు రూ. 51 కోట్లు, బాల్కొండ మండల కేంద్రానికి రూ. 22.72 లక్షలు నిధులు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి: పథకం నిర్వహణ కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?ఇప్పటి వరకు ఎవరికైనా నోటీసులు అందించారా?

డీఈ: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మిషన్ భగీరథ పథకంలో నిర్దేశిత గడువులోగా లక్ష్యం చేరుకునేందుకు గ్రామస్థుల సహకారంతో పనులు చేపడుతున్నాము. పనుల్లో నిర్లక్ష్యం వహించిన మోర్తాడ్ కాంట్రాక్టర్‌కు నోటీసు జారీ చేశాం. ఇంట్రా విలేజ్ కింద పది రోజుల్లో నల్లాలను పరీక్షించి నీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

- బాల్కొండ

పాడిని ప్రభావితం చేసే గాలికుంటు వ్యాధి

మాక్లూర్, జనవరి2: పాలదిగుబడిని ఘననీయంగా తగ్గించి పాడి రైతులకు ఆర్థికంగా చాలా నష్టం కలిగించే పశువ్యాధులలో గాలికుంటు వ్యాధి ఒకటి, గాళ్లు, నోటిపుళ్లు, మూతిపుళ్లు, గిట్టల పుళ్లు అని కూడా పిలవబడే ఈ వ్యాధులు పిలుస్తుంటారు. 1554వ సంవత్సరంలో ఈ వ్యాధులు యూరప్‌లో గుర్తించారు. ఈ వ్యాధి సూక్ష్మాజి సూక్ష్మజీవుల (వైరస్) వలన సోకుతుందని పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్‌కుమార్ తెలిపారు. గాలికుంటు వ్యాధిని కలిగించే సూక్ష్మజీవి జంతువుల వైరస్‌లలో అత్యంత సూక్ష్మమైనది. పేడ వంటి విసర్జక పదార్థాలలో రక్తంలో ఈ జీవి బతకగలుస్తుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు ఈ జీవి విజృంభిస్తుంది.

వ్యాధి ఏఏ భాగాలకు సోకుతుంది..

ఇది దీర్ఘకాలిక వ్యాధి కాదు. స్వల్పకాలికమైనది. ప్రమాదకరమైన ఈ అంటు వ్యాధి జంతువుల యొక్క నోటిలో గిడ్డలు, కాళ్లు, చనుకట్లమీద పుళ్లుగా ఏర్పడి గుర్తించబడుతుంది. శరీరంలో ఆహార వానిక మార్గంలో కూడా సోకుతుంది. గాలికుంటు వ్యాధి భారతదేశం, శ్రీలంక, నేపాల్, మయంమార్ దేశాలలో ఎక్కువగా సోకుతుంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్ వంటి దేశాలలో ఈ వ్యాధి లేదు.

వ్యాధి తీవ్రత..



గాలికుంటు సోకడం మొదలైతే నూటికి నూరు శాతం అన్ని పశువులకు సోకు తుంది. పెద్ద పశువులు ఈ వ్యాధివలన చనిపోయే అవకాశాలు తక్కువ. చిన్న వయస్సు పశువులు మాత్రం చనిపోతాయి.

ఏఏ జంతువులకు సోకుతుంది..

ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, అడవి మృగాలకు వ్యాధి సోకుతుంది.

జిల్లా కలెక్టర్‌గా ఎం.రామ్మోహన్‌రావు

నిజామాబాద్, జనవరి 2, (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్‌గా ఎం. రామ్మోహన్‌రావును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులను జారీచేసింది. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్‌శాఖలో జాయింట్ సెక్రెటరిగా పనిచేస్తున్న ఆయనను బదిలీ చేసి జిల్లా కలెక్టర్‌గా నియమించింది. ఈయన 2007 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. కేంద్రపాలిత ప్రాంత రాష్ట్రాల్లో పనిచేసిన ఆయన డిప్యూటేషన్‌పై రాష్ట్రానికి వచ్చారు. 3నెలలుగా ఖాళీగా ఉన్న జిల్లా కలెక్టర్‌గా ఆయనను నియమించారు. ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో ఒకటిరెండు రోజులలో ఆయన కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకొనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా రవీందర్‌రెడ్డి గత మూడు నెలలుగా పనిచేస్తున్నారు. గత ఆగ ష్టునెలలో జిల్లా కలెక్టర్‌గా ఉన్న యోగాతారాణాను హైదరాబాద్ కలెక్టర్‌గా బదిలీచే వారు. జేసీగా ఉన్న రవీందర్‌రెడ్డిని ఇన్‌చార్జిగా నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్‌లను బదిలీచేసిన ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌గా ఆయనను నియమించింది.

బోధన్ సబ్ కలెక్టర్ బదిలీ :

బోధన్ సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆమెను జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమీషనర్‌గా నియమించింది. ఆమె స్థానంలో అనురాగ్ జయంతిని బోధన్ సబ్ కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. 2015 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్‌గా ఉన్నారు. శిక్షణ పూర్తిచేసుకోవడంతో మొదటి పోస్టింగ్ బోధన్ సబ్ కలెక్టర్‌గా నియమించారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానం పొందాలి

నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెహరాజ్



మాట్లాడుతున్న నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెహరాజ్

నవిపేట, జనవరి 2: విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానం పొందాలని హైదరాబాదులోని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెహరాజ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ మీడియం చ దువుతున్న విద్యార్థులకు తెలుగు,ఇంగ్లీష్ మీడియంలో చదివే విద్యార్థులతో సమానంగా గుర్తింపు ఉంటుం దన్నారు. ప్రభుత్వం ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షలలో ఉర్దూ మీడియం విద్యార్థులకు సౌలభ్యంగా ఉండే విధంగా పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ భాషకు రెండో అధికార భాషగా గుర్తించడం అభినందనీయమన్నారు. గతంలో ఆడపిల్లలకు పెద్ద చదువులు అవసరం లేదనుకునేవారని కాని ప్రస్తుతం ఈ విషయంలో తల్లిదండ్రులలో మార్పు వచ్చిందని అన్నారు. తమ కుమారులతో పాటు కుమార్తెలతో కూడా పెద్ద చదువులు చదివిస్తున్నారని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో గణేష్‌రావు, డబిల్‌పూర మాజీ కార్పొరేటర్ షకీల్ హమీద్, ఎంఐఎం మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, ప్రధాన కార్యదర్శి షేక్ అర్షద్ ఖురేషి, అలీం, అర్షద్ హుస్సేన్, తజుమూల్, ఎస్‌ఎంసీ చైర్మన్ సలాం తదితరులు పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో ఎంఐఎం పార్టీ రాష్ట్రంలో కీలకమవుతుంది

రెంజల్, డిసెంబర్ 2: రాబోవు రోజుల్లో ఎంఐఎం పార్టీ రాష్ట్రంలో కీలకమవుతుందని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ అన్నారు. మంగళవారం భైంసా నుంచి బోధన్‌వైపు వెళ్తుండగా సాటాపూర్ గ్రామంలో ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజ్ బేగ్ ఇంట్లో ఆయన అల్పాహారం తీసుకున్నారు. రాష్ట్రంలో మైనార్టీ ఓట్లే కీలకమని ఆయన అన్నారు. ఆయన వెంట స్థానిక ఎంఐఎం నాయకులు ఉన్నారు.

పింఛన్ డబ్బులు ఇప్పించాలని బీడీ కార్మికుల రాస్తారోకో



బాల్కొండలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న బీడీ కార్మికులు

బాల్కొండ, జనవరి 2 : పింఛన్ డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని పాత జాతీయ రహదారిపై బీడీ కార్మికులు రాస్తారోకోకు దిగారు. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. సుమారు 200 మంది బీడీ కార్మికులు స్థానిక పోస్టాఫీస్ ఎదుట ఆందోళన చేసి, అక్కడి నుంచి వచ్చి జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. మూడు రోజులుగా పోస్టాఫీసు చుట్టూ తిరిగినా తమకు డబ్బులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఈ పోస్టాఫీస్ పరిధిలో 300 మంది బీడీ కార్మికులుండగా అందులో రోజుకు 100 మందికి, లేదా కేవలం 20 మందికి మాత్రమే పింఛన్‌లు ఇస్తున్నారన్నారు. విషయం తెలుసుకున్న పోస్టాఫీస్ అధికారి ఘటనా స్థలానికి రావడంతో లబ్ధిదారులు వాగ్వావాదానికి దిగారు. బ్యాంకులో సరిపడా డబ్బులు లేనం దునే పింఛన్‌ల పంపిణీలో ఆలస్యం జరుగుతోందని పోస్టాఫీస్ అధికా రులు బదులిచ్చారు. బీడీ కార్మికుల రాస్తారోకోతో రహదారికి ఇరువైపులా వాహ నాలు నిలిచి పోయాయి. చివరికి రెండు రోజుల్లో డబ్బులు ఇచ్చేలా ప్రయత్ని స్తామని పోస్టాఫీస్ అధికారులు చెప్పడంతో కార్మికులు రాస్తారోకోను విరమించారు.

పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను వెంటనే చెల్లించాలి

రుద్రూరు, జనవరి 2: రుద్రూరు మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గత ఎనిమిది నెలల క్రితం చేసిన ఉపాధి హామీ పనులకు ఇప్పటి వరకు బిల్లులు అందకపోవడం సిగ్గుచేటని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. బొప్పాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ ప్రజలతో సమావేశ ఏర్పాటుచేశారు. గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది నెలల క్రితం గ్రామంలోని 500మంది కూలీలు ఉపాధి హామీ పనులు చేయగా పదిహేను రోజుల కూలీ డబ్బులు ఇంతవరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. కూలీలకు సమయానికి కూలీ డబ్బులు చెల్లించకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని అన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నామ్ శంకర్, సాయిలు, మారుతి, ఎగొండ తదితరులు ఉన్నారు.

తెలంగాణ యూనివర్సిటీ డైరీ ఆవిష్కరణ



టీయూలో 2018 డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి, జనవరి 2: టీయూలో నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకుని 2018 డైరీని మంగళవారం వీసీ చాంబర్‌లో ఉపకు లపతి సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్‌లు, డైరిరూప కల్పన కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. అతి పెద్ద సైజులో నాణ్యమైన ఆయిల్ ప్రింట్ ముద్రణ, ఆకర్షణీయమైన పరిపాలన భవనం ముఖచిత్రంతో కొత్త డైరీ రూపుద్దికుందని అందుకు కృషి చేసిన డైరీ రూపకల్పన సిబ్బందిని వీసి, రిజిస్ట్రర్‌లు అభినందిం చారు. గతంలో ఎన్నడులేని విధంగా డైరీలో ప్రతి నెల చివరన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ముఖ్యమైన ప్రదేశాలు గొల్కోండకోట,చార్మినార్ ఓరుగల్లు కోట, అమరవీరుల స్థూపం, రాష్ట్ర స్థాయి ప్రాజెక్టులు శ్రీరాంసాగర్, నిజాంసాగర్, రాష్ట్ర చిహ్నాలు పాలపిట్ట, కృష్ణ జింక, తంగేడుపువ్వు, కొర్ర మత్త, పండుగలు బతుకమ్మ, బోనాలు, పథకాలు మిషన్‌కాకతీయ, ఇమేజ్ టవర్, టీహబ్, ప్రపంచ తెలుగు మహాసభలు, 31 జిల్లాల సమగ్ర స్వరూపంతో తెలంగాణ తల్లి విగ్రహం వంటి అత్యంత ఆకర్షనీయమైన చిత్రపటాలతో అందంగా పొందుపర్చార న్నారు. అంతేకాకుండా డైరీలో బోధన, బోధనేతర సిబ్బంది, పాలన పదవుల వివరాలు, అనుబంధ కళాశాలల సమాచారాన్ని సమగ్రంగా అందించడంతో పాటు విశ్వవిద్యాలయాల లక్షాలను నిర్దేశించారు. ఈ డైరీ నిర్మాణంలో అహ ర్నిశలు శ్రమించిన రూప కల్పన సభ్యులు డాక్టర్ రాజారాం, డాక్టర్ నాగరాజు, సంపత్‌కుమార్, లావణ్య, పబ్లికేషన్ సెల్ డైరెక్టర్ సత్యనారాయణ, అధ్యపకులను వీసి, రిజిస్ట్రర్ లు అభినందించారు.

టీయూలో మతోన్మాదుల దిష్టిబొమ్మ దహనం

డిచ్‌పల్లి, జనవరి 2: మహారాష్ట్రలోని పూణెపట్టణంలో గల భీంకోర్‌గావ్ గ్రామంలో శౌర్మ దివస్‌లో పాల్గొన్న విద్యార్థులపై దాడిచేసి వాహనాలను ధ్వంసం చేసిన ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్‌ల దాడులను ఖండిస్తూ మంగళవారం విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అంబేద్కర్ సంఘ ప్రతినిధి అశోక్ మాట్లాడుతూ శౌర్య దివస్‌లో పాల్గొన్న వారందరిని పథకం ప్రకారమే దాడి చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటి అంబేద్కర్ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

డీఆర్వో కార్యాలయానికి సమాచారశాఖ రికార్డులు

నిజామాబాద్ అర్బన్, జనవరి2: బస్‌పాస్‌ల రెన్యూవల్ విషయంలో జర్నలిస్టు నాయకులు సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్‌పై కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఇన్‌చార్జి డీఆర్‌వోచే సమాచారశాఖ కార్యాలయ రికార్డులను తనిఖీ చేయించారు. మధ్యాహ్నం సమయంలో ఇన్‌చార్జి డీఆర్‌వో వినోద్‌కు మార్ ఏడీ కార్యాలయానికి వెళ్లి రికార్డులన్ని డీఆర్‌వో కార్యాలయానికి తీసుకు వచ్చారు. రికార్డులన్నీ డీఆర్‌వో క్షుణ్ణంగా పరి శీలించారు.

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,650
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,150
వెండి	10 గ్రాములకు	రూ. 420

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్: జవాన్ - 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : టూ కంట్రీస్ - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : హలో - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఎంసీఏ - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : టైగర్ జిందా హై (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : ఒక్కక్షణం - 11.15, 2.15, 6.15, 9.15

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 - ఒక్కక్షణం - 10.40
ఎంసీఏ - 1.30, 4.20, 7.15, 10.10
స్క్రీన్ 2 - టైగర్ జిందా హై (హిందీ) - 10.30, 1.30, 7.30
ఒక్కక్షణం - 4.30, 10.30
స్క్రీన్ 3 - టూ కంట్రీస్ - 10.45, 4.30
హలో - 1.50, 7.40, 10.20

- నిజామాబాద్ అర్బన్

పదోన్నతి పొందిన ట్రాన్స్‌కో ఉద్యోగికి సన్మానం

నందిపేట, జనవరి 2: మండలంలోని నికాల్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం పదోన్నతి పొందిన ట్రాన్స్‌కో ఉద్యోగి నాగేష్‌ను స్థానిక సర్పంచ్ దూడ శేఖర్, డొంకేశ్వర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ జైడి తిరుపతిరెడ్డి సన్మానించారు. నికాల్‌పూర్ అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పని చేస్తున్న నాగేష్‌కు ఇటీవల పదోన్నతి లభించింది. ఆయన నిజామాబాద్‌కు లైన్‌మెన్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నాగేష్‌ను ఘనంగా సన్మానించారు. ఖాళీ అయిన అసిస్టెంట్ లైన్‌మెన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పని చేయని చేతి పంపులతో ప్రజల పరేషాన్

▸▸ అడుగంటినవి అర్ధ సెంచరీ పైనే ▸▸ మరమ్మతులు చేయాలని గ్రామస్తుల డిమాండ్ ▸▸ పట్టించుకోని సంబంధిత అధికారులు

జర దేఖో!!



కంఠంలో పని చేయని చేతి పంపు



ఉమ్మెడలో మరమ్మతులకు నోచుకోని చేతి పంపు

నందిపేట, జనవరి 2: ప్రజల దాహార్తిని తీర్చడానికే ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేతి పంపులు వేయిస్తుంటారు. వేలాది రూపాయలు వెచ్చించి వేస్తే అవి పని చేయన ప్పుడు ప్రజల దాహార్తి ఎలా తీరుతుంది. కొన్ని రోజులైతే ఎండాకాలం షురైతోంది. ప్రస్తుతం ప్రారంభంలోనే బోరుబావులు ఊగు తున్నాయి. పూర్తి స్థాయిలో నీటిని అందించడం లేదు. నంది పేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు, 8 అనుబంధ గ్రామాలు ఉన్నాయి. అధికారిక లెక్కల ప్రకారం మండలంలో 354 చేతి పంపులు ఉన్నాయని, అందులో పని చేయనివీ 50 వరకు ఉండవచ్చని చెబుతున్నారు. నిజానికీ ప్రతీ గ్రామంలో రెండుకూ పైగా చేతి పంపులు మరమ్మతులకు నోచుకోవడం లేదు. కొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆనవాళ్లు కోల్పోయి ఇదీ చేతి పంపేనా అన్నట్లు గ్రామాల్లో దర్శనమిస్తున్నాయి. మండలంలోని తల్వేద, వెల్మల్, కంఠం, చౌడమ్మ కొండూర్ గ్రామాల్లో కాలనీకి ఒకటి చొప్పున మరమ్మతులకు నోచుకో వడం లేదు. పని చేయని చేతి పంపును అలాగే వదిలేసి మరో చోట కొత్తది ఏర్పాటు చేస్తున్నారు. దీంతో వేలాది రూపా యలను అధికారులు, ప్రజా ప్రతినిధులు మట్టి పాలు చేస్తున్నారు. పని చేయని చేతి పంపులను మరమ్మతుల ద్వారా, లేదా రీ ఫ్లషింగ్ ద్వారా వినియోగంలోకి తీసుకు రావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

బోర్లు ఎత్తిపోయి..



మండలంలోని పలు గ్రామాల్లో భూగర్భ జలాలు ఇంకిపోవడంతో బోర్లు ఎత్తిపో యాయి. నీళ్లు ఉన్న చేతి పంపులను ఎప్ప టికప్పుడు మరమ్మతులు చేయిస్తున్నాం. నీటి వినియోగం ఎక్కువగా ఉన్న చోట సింగిల్ ఫేజ్ మోటార్లను అమర్చి ప్రజల దాహార్తిని తీరుస్తున్నాం. రాబోయే వేస విని దృష్టిలో పెట్టుకొని మ రీన్ని చేతి పం పులు వేయడానికి ప్రతిపాద నలు సిద్ధం చేశాం. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం.

- రవీశ్వర్‌గౌడ్, ఈవోపీఆర్డీ, నందిపేట

ముందస్తు చర్యలు చేపట్టాలి..



వేసవి సమీపిస్తున్నందున అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి. ఎండలు ముదరక ముందే ఏ గ్రామాల్లో ఏ కాలనీ లో బోర్లు వేయాలి, ఉన్న వాటిని రిపేర్ చేయాలని అనేవి ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలి. ముఖ్యంగా సింగిల్ ఫేజ్ మోటార్ల బిగింపుకు అ నుకూల ప్రదేశాలను ఎన్నుకోవాలి. దాహార్తి సమస్య ఉండకుండా చూడాలి.

- పొలాస ముత్యం, గ్రామస్థుడు, వెల్మల్

ఇంటర్వ్యూ

పకడ్బందీగా 'పది' పరీక్షలు నిర్వహిస్తాం



లింగన్న, ఎంఈవో, నందిపేట

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని పదో తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్నాయి? ఎంత మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు?

ఎంఈవో: 9 పరీక్ష కేంద్రాలు ఉండ గా 900లకు పైగా మంది విద్యార్థులు హాజరుకానున్నారు.

ఆంధ్రజ్యోతి: ఏయే పాఠశాల లకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాయడా నికి వస్తారు?

ఎంఈవో: 17 ప్రభుత్వ హైస్కూల్స్, 9 ప్రైవేట్ పాఠశాలలు, ఒకటి కేజీబీవి నుంచి విద్యార్థులు పరీక్షలు రాయడానికి వస్తారు.

ఆంధ్రజ్యోతి: గతంలో బర్కత్ పురా కాలనీలోని ఉర్దూ పాఠశాలలో ఎసెస్సీ సెంటర్ ఏర్పాటు చేశారు కదా? ఇప్పు డు ఉంటుందా?

ఎంఈవో: పలుగుట్ట ప్రాంతంలో ఉ న్న మోడల్ స్కూల్‌కు మార్చాం.

ఆంధ్రజ్యోతి: ఎందుకుమార్చారు ?

ఎంఈవో: ఉర్దూ హైస్కూల్‌లో వస తులు లేవు. పైగా అక్కడ దుర్గంధం వె దజల్లుతుంది కాబట్టి అక్కడికి మార్చాం.

ఆంధ్రజ్యోతి: పరీక్షల నిర్వాహకులను ఏ విధంగా నియమించారు?

ఎంఈవో: ఒక్కోక్క సెంటర్‌కు ఒక చీఫ్ సూపరిండెంట్, ఒకరు డిపార్ట్ మెం ట్ ఆఫీసర్, 20మంది విద్యార్థులకు ఒకరు చొప్పున ఇన్విజిలేటర్లను నియ మిస్తాం.

- నందిపేట

లెన్స్ స్టోరీ

గోవధశాలను తరలించాలి



నందిపేట మండల కేంద్రంలోని బర్కత్ పురా కాలనీలో ఉన్న గోవధ శాలను ఊరి బయటకు తరలించా లని కాలనీ వాసులు కోరుతున్నారు. ఉర్దూ మీడియం స్కూల్ పక్కనే ఉండడంతో విద్యార్థులకు దుర్గంధం వెదజల్లుతుందని గ్రామస్థులు ఆరోపి స్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కేటా యించాలని కోరుతున్నారు.

- మాక్లూర్

గల్ఫ్ బాధితుల సమస్యలపై గవర్నర్‌కు వినతి

ఆర్మూర్, జనవరి 2: గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని భారతీయ జన తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్. కే. లక్ష్మణ్ , ప్రవాస భారతీయ హక్కులు, సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోట పాటి నరసింహంనాయుడు మంగళవారం గవర్నర్ నరసింహన్‌కు వినతి పత్రం సమర్పించారు. వేల కోట్లతో గల్ఫ్ మైగ్రెంట్స్ వేల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, విదేశాలకు వెళ్లి వచ్చిన వారికి పావు లావడ్డీకి రుణాలు అందించాలని, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, గల్ఫ్‌లో మరణించిన వారి కుటుంబాల వారికి రూ. ఆరులక్షలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టామ్‌కామ్ ద్వారనే గల్ఫ్‌కు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ అధ్యక్షుడు, కో టిపాటి నరసింహం వినతి పత్రంలో కోరారు.



గవర్నర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్, కోటపాటి నరసింహం నాయుడు

వింగ్స్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



కేక్‌కట్ చేస్తున్న చిన్నారులు

ఆర్మూర్‌అర్బన్,జనవరి2: ఆర్మూర్ పట్టణం లోని వింగ్స్ పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సాబీర్‌హుస్సేన్ చిన్నారుల తో కేక్‌కట్ చేయించారు. అనంతరం నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నా యి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిల్పారెడ్డి, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

'వడ్డీలేని రుణాల మంజూరులో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం '

ఆర్మూర్ అర్బన్, జనవరి2: పోదుపు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలలు అందజేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిం దని పీఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. గోదావరి అన్నారు. ఆర్మూర్‌లో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మంగళవారం మహిళా సంఘాలకు రుణాలు , వడ్డీలు అంశంపై నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వాలు మహిళా సంఘాలకు పొదుపు ఖాతాలు తీసి పావల వడ్డీ రుణాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం టీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డీలేని రుణాలు లేక ఇటు పావల వడ్డీ రుణాలు లేక రెండు రూపాయల వడ్డీ కట్టాల్సిన పరిస్థితి ఉందని ఆవే దన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వడ్డీలేని రుణాలు మంజూరు చేసిందో దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభత్వం స్పందించి వడ్డీలేని రుణాలు ఇవ్వడం కుదరనప్పుడు పావలా వడ్డీ రుణాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం. సత్తెక్క, ఏరియా అధ్య క్షురాలు పద్మ, ఉపాధ్యక్షురాలులక్ష్మీ, పుష్ప, సునీత, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి

ఆర్మూర్

షార్ట్ సర్క్యూట్‌తో గోదాం దగ్ధం

ఆర్మూర్ అర్బన్, జనవరి 2: ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని కిరాణ దుకాణం సరుకుల నిలువ ఉంచే గోదాంలో మంగళవారం వేకువ జామున షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైందని యజ వని రవిందర్‌గౌడ్ తెలిపారు.మామిడిపల్లి నుంచి గోవింద్ పేట్ వెళ్లె మార్గంలో గత కొన్నేళ్ల క్రితం రవీందర్ గౌడ్ కిరాణ దుకాణాలకు సరఫరా చేసేందుకు ఐటీసీ కంపెనీకి చెందిన సరుకుల కోసం గోదాం తీసుకున్నారు. కాగా మంగళవారం వేకువ జామున గోదాం నుంచి పోగలు రావడంతో చుట్టు పక్కల వారు గమనించి అగ్ని మాపక సిబ్బందికి సమా చారం అందజేశారు. ఫైర్‌సిబ్బంది మంటను ఆర్పి ట వేసే ప్రయత్నం సరుకులు పూర్తిగా కాలిపోయాయి.

సంక్షిప్తం

ఇంక్రిమెంట్ ప్రకటించడం పట్ల హర్షం



డీఈకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ఆర్మూర్ అర్బన్, జనవరి 2: రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ విద్యుత్ ఉద్యోగులకు నూతన సంవత్సర కానుకగా ప్రత్యేక ఇంక్రిమెంట్ ప్రకటించడం పట్ల 1104 యూనియన్ విద్యుత్ ఉద్యోగులకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని విద్యుత్ డీఈ కార్యాలయంలో నూతన సంవత్సరంలో సందర్భంగా డీఈ సాలియా నాయక్ , ఏఏఓ రాజేంద్ర ప్రసాద్‌లను టిఇఇ 1104 విద్యుత్ ఉద్యోగులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌నాయక్, గంగారాం, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

దేవాంగ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

ఆర్మూర్, జనవరి 2: మండలంలోని ఆలూరు గ్రామంలో మంగళవారం దేవాంగ సంఘ కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్సీ ఆకుల లలిత శంకుస్థాపన చేశారు. కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్సీ కోటా నుంచి రూ.ఐదు లక్షలు కేటాయించారు. మున్నూర్ కాపు, గురడి రెడ్డి సంఘాలలో ఎమ్మెల్సీనీ ఘనంగా సన్మానిం చారు. మున్నూర్ కాపు సంఘానికి రూ. ఐదు లక్షలు, గురడిరెడ్డి సంఘానికి రూ.10 లక్షలు మంజూరుచేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్ అర్బన్, జనవరి 2: ఆర్మూర్ పట్టణంలోని కండెరాయుడు మల్లన్న స్వామి ఆలయంలో పౌర్ణమి సదర్భంగా గ్రామా భివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రో చ్ఛారణాల మధ్య యజ్ఞం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాలు నిర్వహించారు.ఎమ్మెల్సీ ఆకుల లతిత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆరోగ్య కార్యకర్తలకు ట్యాబ్‌ల పంపిణీ

ఆర్మూర్ అర్బన్, జనవరి 2: ఆర్మూర్ మండలం దేగాం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను మహిళా ఆరోగ్య కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ శంకర్ మాట్లాడుతూ ప్రతినెల 12 బిబి ఇంటర్నెట్ సదుపాయం గల బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డుతో ట్యాబ్‌లను మహిళా ఆరోగ్య కార్యకర్తలకు అందజేసినట్లు తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో గర్భిణుల వివరాలు, ప్రసవాల సంఖ్య, కేసిఆర్ కిట్ టీకాల వివరాలను ట్యాబ్‌లో పొందుపర్చలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్‌హెచ్ఎం కోఆర్డినేటర్ నారాయణ, పాల్గొన్నారు.

నందిపేట నాన్‌స్టాప్ బస్సుల నిలిపివేతకు యత్నం



నందిపేటకు వస్తున్న నాన్ స్టాప్ బస్సులు

- నాలుగింటిలో రెండు బస్సులనే నడపాలని ప్రయత్నం
- ప్రైవేట్ వాహనదారులకు మద్దతిస్తున్న ఆర్టీసీ అధికారులు
- ప్రజా ప్రతినిధుల ఒత్తిడే కారణమా?

నందిపేట, జనవరి 2: నందిపేట మండల ప్రజలకు ప్రయాణాన్ని సులబరతం చేయాలని ఆర్‌టీసీ సంస్థ యోచించింది. ఇందులో భాగంగా నాలుగు మినీ నాన్‌స్టాప్ బస్‌లను కేటాయించింది. గత నెల 29న ఆర్‌టీసీ అధికారులు నాన్ స్టాప్ బస్‌లను ఆర్భాటంగా ప్రారంభించారు. అర గంటకు ఒకటి చొప్పున నాన్ స్టాప్ బస్‌లు నడవడంతో ప్రయాణీకులు ప్రైవేట్ వాహనాలను వదిలి ఆర్‌టీసీ బస్‌ల వైపు మళ్ళారు. తక్కువ చార్జీ, తక్కువ సమయంలో ప్రశాతంగా గమ్యం చేరుతున్న సమయంలో అధికారులు ప్రయాణీకులపై బాంబు పేలుస్తున్నారు. నాలుగు నాన్ స్టాప్ బస్‌లలో రెండింటిని మాత్రమే నడుపుతామని ఆర్‌టీసీ అధికారులు బావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నాన్ స్టాప్ బస్‌ల కారణంగా టాటాఏసీలు నడవడం లేదని మంగళవారం వాహన యజమానులు జిల్లాకు చెందిన ఒక ప్రజా ప్రతినిధిని కలిశారని, వెంటనే స్పందించిన ఆయన ఆర్‌టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ప్రైవేట్ ఆపరేటర్ల కొమ్ముకాస్తున్న ఆర్‌టీసీ అధికారులు నాన్ స్టాప్ బస్‌ల బంద్‌కు ప్రయత్నిస్తున్నారని, నాలుగు బస్‌లకు బదులుగా రెండు మినీ నాన్‌స్టాప్‌లను మాత్రమే నడుపుతారని ఆర్‌టీసీ ఉద్యోగి ఒకరు తెలిపారు. నాన్ స్టాప్ బస్‌లను నిలిపేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

'నిరాహార దీక్షను విజయవంతం చేయండి'

నందిపేట, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను పాత పద్దతినే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3న ఆర్మూర్ మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ఒక్కరోజు నిరాహార దీక్షను విజయవంతం చేయాలని తెలుగు దేశం నాయకులు కోరారు. మంగళవారం నందిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పోల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేగాం యాదాగౌడ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జ్యోతి నారాయణ మాట్లాడారు. వార్డు మెంబర్లుగా గెలిచి సర్పంచ్ స్థానాన్ని అధికార బలంతో గెలుచుకోవాలనే ప్రభుత్వ ఎత్తుగడను తిప్పికొట్టాలని కోరారు. పరోక్ష పద్దతి కాకుండా ప్రత్యక్ష పద్దతిలోనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఒక్కరోజు నిరాహర దీక్షకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. పార్టీలకు అతీతంగా దీక్షకు అలాగే ధర్నాకు హాజరు కావాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దంతాల ఆనంద్, సీనీయర్ నాయకులు మల్లేష్, ఫెరోజ్, జావీద్, సుక్కబొట్ల మోహన్, లక్ష్మిపతి తధితరులు ఉన్నారు.



నందిపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

నందిపేట,జనవరి2: మాక్లూర్ మండల పరిషత్ కార్యాలయం సముదాయంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్, ఎంపీ కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చిత్రపటాలకు రాష్ట్ర కార్యదర్శి దాదన్నగారి విఠల్ రావు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. రైతులకు వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతులు సంతోషంగా ఉన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వలననే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరి నర్సాగౌడ్, చింతల మోహన్, రాజేశ్వర్ గౌడ్, వైస్ ఎంపీపీ అడేంధర్, ఎంపిటీసీలు కోక హైమద్, మండల కోఆప్షన్ సభ్యులు గౌస్, నాయకులు కూరపాటి రమేష్ ఉన్నారు.

లక్ష్మీనరసింహ ఆలయంలో పూజలు

ఆర్మూర్ అర్బన్, జనవరి 2: పౌర్ణమి సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం , అర్చన , శాస్త్రోక్తంగా నిర్వహించారు. హిందూవాహిణి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భకులు పాల్గొని అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో హిందూవాహిణి సభ్యులు పుప్పాల గిరిధర్, ఆకుల శ్రీనివాస్, ద్యాగ ఉదయ్, పూజ నరేందర్, బోట్ల శ్రీనివాస్, బ్రహ్మన్‌పల్లి లింగన్న, పుప్పాల సతీష్, కోలు చంద్రశేఖర్, దొండి ప్రకాశ్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని పెర్కిట్ గ్రామంలోని విశాఖనగర్ కాలనీలో శ్రీరామ సత్యనారాయణ స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహిం చారు. వేల్పూర్ మాజీ ఎంపీపీ మోతె రామగౌడ్ దంపతులు పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రెండు గ్రామాల్లో టీకాల కార్యక్రమం



నడ్కుడలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న అధికారులు

నందిపేట, జనవరి 2: మండలంలోని జీజీ నడ్కుడ, గాదేపల్లి గ్రామాల్లో మంగళవారం మండల పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో 16వ విడత ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ లక్కం ప్రభాకర్ మాట్లాడుతూ 3నెలలు దాటిన లేగదూడలకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసుకోవచ్చని సూచించారు. గ్రామంలోని అన్ని గేదెలు, ఆవులు, ఏడ్లకు వ్యాధి నివారణ టీకాలు వేస్తే మేకలు,గొర్రెలకు గాలికుంటు వ్యాధి సోకదని డాక్టర్ ప్రభాకర్ వివరించారు. రెండు గ్రామాల్లో కలిపి 2400 పశువులకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే బుధవారం నందిపేట మండలంలోని మరో గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల మందు వేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ లక్కం ప్రభాకర్ చెప్పారు. రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కట్టు మల్లారెడ్డి, చిన్నారెడ్డి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వివిధ యువజన సంఘాల సభ్యులు, రైతులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.


'ప్యాకర్స్‌కు జీవన భృతి పునరుద్ధరించాలి'

నందిపేట, జనవరి 2: జిల్లాలోని ప్యాకర్స్‌కు జీవన భృతిని పునరుద్ధరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కె గంగాధర్ డిమాండ్ చేశారు. మంగళవారం 2014 నుంచి పని చేస్తున్న బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని ఏఐకెఎంఎస్ ఆద్వర్యంలో బీడీ ప్యాకర్స్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవర్ధన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కె గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొదట్లో బీడీ ప్యాకర్లకు జీవన భృతి ఇచ్చిందని, కొన్ని నెలల తర్వాత రద్దు చేసిందని పేర్కొన్నారు. వారికి పునరుద్దరణ చేసి, 2014నుంచి బీడీ కార్మికులుగా పని చేస్తున్న ప్రతీ ఒక్కరికి జీవన భృతి కింద రూ.1000 ఫించన్ ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కె గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బి బాగులు, పీవైఎల్ నాయకులు రాందాస్, రాములు, బీడీ ప్యాకర్స్ తధితరులు ఉన్నారు.



నందిపేటలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న బీడీ ప్యాకర్స్

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయిట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.




రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్ఱిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథ : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్ వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రతిభ పసుపునకు ధర కరువు!

ఖిల్లా జనవరి2: నిజామాబాద్ మార్కెట్‌యార్డ్‌కు వస్తున్న పసుపు పంటతో శోభసంతరించుకుంది. నిజామాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ప్రతిభ రకం పసుపును రైతులు మార్కెట్ యార్డ్‌కు తరలిస్తున్నారు. ప్రతిభ రకం పసుపు ఆరు నెలలలోపు పంట చేతికి వస్తుంది. ఈ రకం పసుపు నెల రోజుల పాటు ఎండబెట్టిన తేమగానే ఉంటుంది. ఈ సీజన్‌లో వచ్చే ప్రతిభ రకం పసుపునకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ప్రస్తుతం ఈ రకం పసుపు క్వింటాల్‌కు రూ. 5,600ల నుంచి రూ. 6,800 వందల వరకు ధర పలుకుతోంది. పైగా ఈ ఖరీఫ్ సీజన్ ఆశించిన మేర వర్షాలు కురియకపోవడంతో చాల చోట్ల దిగుబడి తగ్గిపోయింది. వర్షాలు సమృద్ధిగా కురిస్తే ఎకరాకు సుమారు 25నుంచి 30క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేది. కానీ ప్రస్తుతం ఎకరానికి సుమారు 10నుంచి 15క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. గత వారం రోజుల కితం మొదలయిన పసుపు ఇప్పటికి సుమారు మూడు వేల క్వింటాళ్ల వరకు మార్కెట్‌కు వచ్చింది. గుట్టలు గుట్టలుగా పసుపు కొమ్ముల రాసులు మార్కెట్ ఆవరణలో పోసి ఉండడంతో యార్డ్ కళకళ లాడుతుంది. వారం రోజులుగా తమ పంట పొలాల నుంచి వాహనాల ద్వారా రైతులు పసుపును మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. నగరంలోని వ్యవసాయ మార్కెట్‌కు ఖరీఫ్‌లో సాగు చేసిన పసుపు వస్తుంది. దీంతో వ్యవసాయ మార్కెట్‌కు కొత్త పసుపు శోభ కనిపిస్తుంది. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ప్రతిభ రకం పసుపును రైతులు మార్కెట్‌కు తరలిస్తున్నారు.



మార్కెట్‌లో పసుపు పంటను బస్తాల్లోకి ఎత్తుతున్న కూలీలు

నాణ్యత లేదన్న సాకుతో తగ్గిన ధరలు..

ప్రతిభ రకం పసుపు నాణ్యత లేదని వ్యాపారులు సాగు చేసిన పసుపునకు వ్యాపారులు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. మార్కెట్ యార్డ్‌కు తక్కువ పరిమాణంలో పసుపు వచ్చినప్పటికీ రైతులకు మద్దతు ధర రావడం లేదు. వ్యాపారులు తక్కువ కాలవ్యవధిలో పండిన ప్రతిభ రకం పసుపుకు తేమ ఉండడం సహజం. నెల రోజుల పాటు ఎండబెట్టినా తేమ తగ్గదని అంటున్నారు. దీంతో ప్రస్తుతం యార్డ్‌కు తక్కువ పరిమాణంలో పసుపు వచ్చినా ధర మాత్రం పెరుగడం లేదు. ముందస్తుగా మార్కెట్‌కు తరలించిన పసుపునకు మద్దతు ధర వస్తుందని భావించినా ఫలితం కనిపించడం లేదు.



తూకం వేస్తున్న దృశ్యం



గిట్టుబాటు ధర కల్పించాలి

ఈ ఏడాది పసుపు పంట దిగుబడి తక్కువగానే వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగా మార్కెట్‌కు తరలించినా ధరలు తక్కువగానే ఉన్నాయి. పంటలు వేయడానికి ఖర్చులు ఎక్కువగానే అయ్యాయి. ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడడంతో ఆశించిన మేర దిగుబడి రాలేదు. తీరా మార్కెట్‌కు తీసుకొచ్చినా పంటకు ఎక్కడ గిట్టుబాటు ధర రావడం లేదు.

- బద్దం గంగాధర్, హసాకొత్తూర్, నిజామాబాద్ జిల్లా



ఎండిన పసుపు పంటనే మార్కెట్‌కు తరలించాలి

పసుపు రైతులకు పంటకు తగిన గిట్టుబాటు ధరను అందించడానికి కృషి చేస్తాం. రైతులు తాము పండించిన పంటను తరలించే ముందు నాణ్యత ప్రమాణాలు పాటించాలి. తేమ ఉండ కుండా తేమ లేనిఎండిన పసుపును తరలించాలి. నాణ్యమైన పసుపుకు గిట్టుబాటు ధరలు వచ్చేలా మార్కెట్‌కమిటీ చర్యలు తీసుకుంటుంది. వ్యాపారులు, రైతుల మధ్య సమన్వయం ఏర్పర్చి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తాం. మార్కెట్‌కు తీసుకొచ్చిన పసుపు వ్యవసాయదారులకు తమ సిబ్బంది అందుబాటులో ఉండి అవగాహన కల్పిస్తున్నాం.

- కులచారి దివ్య, నిజామాబాద్ మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్

అభినవ భగీరథుడు సీఎం కేసీఆర్

▸▸ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ, జనవరి 2: రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి, ఇంటింటికీ నల్లా నీరు అందించి, ఆడ బిడ్డల కష్టాలను దూరం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అభినవ భగీరథుడి అవతారం ఎత్తారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ గ్రామంలో ఉభయ జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఇంటింటికీ తాగునీరు సరఫరాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 40 వేల కోట్లతో మిషన్ భగీరథ పనులు చేపట్టడం జరిగిందన్నారు. మొత్తం కోటి ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికే ఈ మిషన్ భగీరథ పనులను చేపట్టడం జరిగిందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారని, ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి మిషన్ భగీరథను చూసి వెళ్తున్నారన్నారు. అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. మరో నెల రోజుల్లో పనులను పూర్తి చేసి ఇంటింటికీ తాగునీరు అందిస్తామన్నారు. కామారెడ్డి జిల్లా మొత్తానికి మిషన్ భగీరథ ద్వారా నీరందించడానికి 832 నివాస సముదాయాలకు 2 వేల కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో మొత్తం 70 వేల 697 ఇండ్లున్నాయని, ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందజేస్తామని ఆయన తెలిపారు. మిషన్ భగీరథతో ఇక నుంచి కుళాయిల దగ్గర కొట్లాటలు ఉండవని, ఇంట్లో మహిళల కష్టాలకు సెలవు ప్రకటిస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథను నూతన సంవత్సరం కానుకగా ఆడ బిడ్డలకు బహుమతిగా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారన్నారు. దేశాయిపేట్ గ్రామంలో మొత్తం 704 ఇళ్లకు కుళాయిలు బిగించి ఉన్నాయని, ఉభయ జిల్లాల్లో మొట్ట మొదటి సారిగా నీటి సరఫరా చేయడం ఆనందదాయంగా ఉందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ రంగానికి ఉచితంగా 24 గంటలు విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. 70 ఏళ్ల రాజకీయం చేసిన నాయకులు కూడా ఊహించలేని అభివృద్ధి ప్రస్తుతం కేసీఆర్ హయాంలో జరుగుతుందన్నారు. వచ్చే ఏడాది నుంచి కాళేశ్వరం ద్వారా గోదావరి నీటితో నిజాంసాగర్ ప్రాజెక్టును నింపి ఆయకట్టు రైతాంగానికి రెండు పంటలకు సరిపడా నీరందిస్తామన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. రైతులకు పెట్టుబడులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వమే ముందస్తు పెట్టుబడి అందజేస్తుందని, ఎకరాకు 8 వేల రూపాయలు అందజేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం రాష్ట్రంలో పంట భూములను సస్యశ్యామలం చేయడమేనని, అందుకోసం అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ సత్తయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంపత్ గౌడ్, ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ సిహెచ్ గోపి, దేశాయిపేట్ సర్పంచ్ బూనేకర్ జ్యోతి ప్రకాష్, ఎంపీటీసీ స్వరూప, ఎంపీపీ రేష్మా బేగం ఎజాస్, జడ్పీటీసీ జంగం విజయ గంగాధర్, మండలాధ్యక్షులు మోహన్ నాయక్, ప్రశాంత్, శ్రావణ్, ఎర్వల కృష్ణారెడ్డి, దుద్దాల అంజిరెడ్డి, నార్ల సురేష్ గుప్త, నారాయణ రెడ్డి, కొర్ల పోతురెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పోచారం

సంక్షిప్త వార్తలు

విద్యుదాఘాతంతో రైతు మృతి

నాగిరెడ్డిపేట, జనవరి 2: కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని కన్నారెడ్డి గ్రామానికి చెందిన రైతు మాటూరి ప్రవీణ్‌కుమార్ (25) మంగళవారం ఉదయం తన పొలం వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఎస్సై శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రవీణ్ కుమార్ వరి నారుమళ్లకు నీరు పారబెట్టేందుకు మంగళవారం ఉదయం పొలానికి వచ్చాడు. పొలం చుట్టూ పంటను కాపాడడం కోసం చుట్టు వైర్‌ను అమర్చుకున్నాడు. తన బోరుబావికి వస్తున్న సర్వీసు వైరు పోలం వద్ద కర్ర స్తంభానికి అమర్చాడు. కరెంట్ పోల్ విరిగి పడి సర్వీసు వైరు కిందపడిపోయింది. విద్యుత్ సరఫరా జరగడంతో పొలం వద్దకు వెళ్లిన ప్రవీణ్‌కుమార్‌కు కరెంట్ షాక్ తగిలింది. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు.

అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

జుక్కల్, జనవరి 2: కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని ఖండేబల్లూర్ గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు జుక్కల్ ఎస్సై కాశీనాథ్ పేర్కొన్నారు. బిచ్కుంద నుంచి ఖండేబల్లూర్ మీదుగా కంగ్టి వైపు తీసుకెళుతున్నారన్నారు. ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు.

పద్మాజివాడి సింగిల్‌విండో డైరెక్టర్ భూంరెడ్డి మృతి

సదాశివనగర్ రూరల్, జనవరి 2: కామారెడ్డి పట్టణంలోని పద్మాజివాడి సింగిల్ విండో డైరెక్టర్ నోముల భూంరెడ్డి గుండె పోటుతో మరణించాడు. గతంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా పనిచేసాడు. అంత్యక్రియలకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర సమితిలో 10 సంవత్సరాలుగా క్రియాశీలకంగా పని చేసిన భూంరెడ్డి మరణం పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంత్యక్రియల్లో వైస్ ఎంపీపీ రూపెందర్‌రెడ్డి, సర్పంచ్ సరోజన ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ సంగం కాశీనాథ్, ఏఎంసీ డైరెక్టర్ శోభ హరినారాయణ పాల్గొన్నారు.

రెండు రోజులుగా ఆలయం మూసివేత

● నేడు బాలరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుద్ధి కార్యక్రమం



ఉప్లూర్ ఆలయంలో కొబ్బరి చెట్లను తొలగిస్తున్న గ్రామకమిటీ సభ్యులు



కమ్మర్‌పల్లి, జనవరి 2: సోమవారం ఆలయంలో కొబ్బరి చెట్టు విరిగిపడి విద్యార్థి మృతిచెందాడు. దీంతో ఆలయంలో మిగిలిన మోరో ఐదు కొబ్బరి చెట్లను మంగళవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తొలగించారు. వేప చెట్టు కొమ్మల్ని కూడా తొలగించారు. విద్యార్థి మరణానంతరం ఆలయాన్ని సోమవారం నుంచి మూసి ఉంచారు. మంగళవారం దేవుడికి పూజా నైవేద్యం కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ భక్తులకు ఆలయంలోకి అనుమతించలేదు. బుధవారం ఆలయశుద్ధి, హోమం, శాంతి పూజలు, పుణ్యావచనం ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఆలయాన్ని తిరిగి తెరుస్తామని ఆలయ ప్రధాన అర్చకుడు రాజేశ్వరరావు తెలిపారు. బాలుడి మరణం బాధాకరమన్నారు. ప్రతీ సోమవారం భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని సోమవారం నూతన సంవత్సరం కావడంతో భక్తుల రద్దీ నెలకొందన్నారు.

● గంటల వ్యవధిలో..

ముగ్గురికి కుటుంబ సభ్యుల అంత్యక్రియలు

మండల కేంద్రంలో వివిధ కారణాలతో మరణించిన ముగ్గురికి వారివారి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. మీదివాడకు చెందిన వృద్ధురాలు సింగిరెడ్డి మేడిపల్లి రాజు (75) అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మరణించాడు. అదే గ్రామానికి చెందిన శివన్న (70) మంగళారం సాయంత్రం ఐదు గంటలకు అనారోగ్యంతో మరణించాడు. కాగా కొబ్బరి చెట్టు విరిగి పడి మరణించిన విద్యార్థి మణికంఠ తండ్రి రమేష్ ఇజ్రాయెల్ నుంచి మంగళవారం మధ్యాహ్నం స్వగ్రామానికి చేరుకోగా కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అనంతరం మణికంఠ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. మంగళవారం గంటల వ్యవధిలోనే ముగ్గురికి వారివారి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

అదృశ్యమైన వృద్ధుడు శవమై తేలాడు





రఘుపతి చెరువు వద్ద పోశెట్టి శవాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

నందిపేట, జనవరి 2: నిజామాబాద్ జిల్లా నందిపేట మండల కేంద్రంలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన కోనేరు పోశెట్టి(68) మూడు రోజుల కిందట అదృశ్యమయ్యాడు. మంగళవారం రఘుపతి చెరువులో శవమై తేలాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వారణాసి సంతోష్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 30న రాత్రి 9గంటలకు కుటుంబ సభ్యులు కలిసి భోజనం చేసి పడుకున్నారు. ఉదయం నిద్ర లేచి చూసే సరికి పోశెట్టి కనిపించలేదు. చుట్టూ పక్కల ఇంట్లో, బంధువుల గ్రామాల్లో వెతికినా దొరకలేదు. ఈ మేరకు కూతురు ఎరుకల సునీత ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని వెతికినా దొరకలేదు. మంగళవారం చెరువులో శవమై తెలాడు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. అనంతరం పోస్టుమార్టానికి శవాన్ని తరలించినట్లు ఎస్సై వారణాసి సంతోష్ కుమార్ తెలిపారు.

అనుమానంతో భార్యను హత్యచేసిన భర్త



హత్యకు గురైన లక్ష్మీ

బోధన్, జనవరి 2: నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రాకసిపేటలో మంగళవారం అనుమానంతో భార్యను భర్త హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం రాకసిపేటకు చెందిన సలిగింజ లక్ష్మీ (45) ఆమె భర్త రాములుకు గత కొంత కాలంగా అనుమానంతో విభేదాలు కొనసాగుతున్నాయి. ఆమెపై అనుమానంతో భర్త రాములు ఎప్పుడూ గొడవ పడేవాడు. సోమవారం రాత్రి ఇదే విషయమై భార్యభర్తల మధ్య గొడవ చోటు చేసుకుంది. భార్య ప్రవర్తనపై అనుమానానికి గురైన భర్త రాములు కర్రతో దాడిచేసాడు. దీంతో ఆమె మృతి చెందింది. మృతురాలి సో దరుడు మంగళవారం బోధన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తమ సోదరిని భర్త కిరాతకంగా హత్య చేశాడని కర్రతో దాడి చేసి తలపై తీవ్రంగా దాడిచేసి హత్యకు పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కామారెడ్డి కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు

కామారెడ్డి, జనవరి 2: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని పలు శాఖలలో ఆయా విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మంగళవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. బీసీ సంక్షేమశాఖ కార్యాలయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీమైనార్టీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు దేవిదాస్, ప్రేమ్ కుమార్ కేక్ కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రేవంత్, సూపరిండెంట్ నర్సింహారావు, సహదేవ్, శ్రీధర్, వెంకటాద్రి, జీవన్, సుధా, విలియమ్ తదితరులు పాల్గొన్నారు.



కేక్‌ను కట్ చేస్తున్న బీసీ, మైనార్టీ వెల్ఫేర్ అధికారులు

వర్నిలో గోవుకు అంత్యక్రియలు



గోవుకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న గ్రామస్థులు

వర్ని, జనవరి 2: నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జలాల్‌పూర్ గ్రామంలో గోమాత అంత్యక్రియలను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ ఆలయానికి చెందిన ఆవు మృతి చెందడంతో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బాజా భజంత్రీల మధ్య గోవునకు పూజలు నిర్వహించి, ఊరేగించి అంత్యక్రియలు నిర్వహించారు.

వర్నిలో వ్యక్తి అదృశ్యం



క్రిష్ణరావు

వర్ని, జనవరి 2: నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోటయ్యక్యాంప్ గ్రామానికి చెందిన వేమల క్రిష్ణరావు (60)అదృశ్యమైనట్లు ఏఎస్ఐ రజాక్ తెలిపారు. గతనెల 30న ఇంటి నుంచి వెళ్లిన క్రిష్ణరావు తిరిగిరాలేదని భార్య లత మంగళవారం పోలీసేస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వివరించారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో

ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

కామారెడ్డి, జనవరి 2: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదుట మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న 1600 ల కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బాల్‌రాజు డిమాండ్ చేశారు. ఆచార్య తిరుపతిరావు కమిటీ నివేదికను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఫీజుల దోపిడిని అరికట్టి ఇప్పుడు ఉన్న ఫీజులను సగానికి తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రతీ సంవత్సరం 10 శాతం ఫీజులు పెంచుకునే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిపై విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ప్రతినిధులు రాము, నరేందర్, సంతోష్, వినయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపేటలో వృద్ధుడి ఆత్మహత్య

దోమకొండ, జనవరి 2: కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన పున్న చిన్న నర్సింలు (62) మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. దోమకొండ ఎస్సై నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గత కొంత కాలంగా చిన్న నర్సింలు ఆస్తమా వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో మనస్థాపానికిగురై మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్సై తెలిపారు.

కస్టం మిల్లింగ్ అంతా దందానే!

▸▸ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న కొంతమంది మిల్లర్లు ▸▸ విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడి

నిజామాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): కస్టం మిల్లింగ్ అంతా దందానే. రైసుమిల్లుల యజమానులు గడువును దృష్టిలో పెట్టుకుని ముందుగా మిల్లింగ్ చేసిన బియ్యాన్ని కొంతమేర తిరిగి ఇస్తున్నా, మిగిలిన వాటిని మార్కెట్‌కు తరలించి, అమ్మకాలు చేస్తున్నారు. కొంతమంది మిల్లర్లు పూర్తిస్థాయిలో కస్టం మిల్లింగ్ బియ్యాన్ని పంపిస్తున్నా, మిగిలినవారు మాత్రం ఇవ్వడంలేదు. విజిలెన్స్ తనిఖీల్లో ఈ విషయాలు బయటపడుతున్నాయి. అధికారులు విస్తుపోయే విధంగా వాస్తవాలు బయటకు వస్తున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు ఎన్నిమార్లు తాఖీదులు పంపినా మిల్లర్లలో మాత్రం కదలిక రావడంలేదు. తమకున్న రాజకీయ పలుకుబడి, ప్రజా ప్రతినిధులతో ఉన్న సాన్నిహిత్యంతో అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి, అధికారుల నోరు మూయిస్తున్నారు. జిల్లాలో గత నెలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు చేసిన తనిఖీల్లో ఈ విషయాలు బయటపడ్డాయి. నిజామాబాద్, బోధన్, కోటగిరి రైసు మిల్లులో తనిఖీలు చేపట్టగా కస్టం మిల్లింగ్‌కు సంబంధించి బియ్యం పక్కదారి పట్టినట్లు గుర్తించి, సంబంధిత మిల్లర్లపై కేసులు నమోదు చేశారు. నిజామాబాద్, బోధన్ రైసు మిల్లులో పీడీఎస్ బియ్యం తనిఖీ చేసినప్పుడు ఈ విషయాలు వెల్లడయ్యాయి. కోటగిరి రైసుమిల్లులో కస్టం మిల్లింగ్ కోసం ఇచ్చిన పది వేల క్వింటాళ్ల వడ్లు, బియ్యం లేవు. ప్రభుత్వానికి తిరిగి కస్టం మిల్లింగ్ బియ్యం ఇవ్వాల్సివున్నా పట్టించుకోకుండా,. బియ్యాన్ని మొత్తం బయటకు పంపించారు. నెల్లూరు నుంచి వచ్చే వడ్ల ద్వారా గడువులోగా బియ్యాన్ని కస్టం మిల్లింగ్ కింద అందజేస్తామని యజమానులు అధికారులకు తెలిపారు. జిల్లాలో ఈ యేడాది ఖరీఫ్‌లో లక్షా 51వేల 134 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించారు. జిల్లాలోని రైసుమిల్లులకు వాటి కెపాసిటీ ఆధారంగా కేటాయింపులు చేశారు. కస్టం మిల్లింగ్ బియ్యాన్ని ఈ నెల 31 లోగా ఇవ్వాలని ఆదే శాలు ఇచ్చారు. గడువుకు అనుగుణంగా బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించాలని కోరారు. జిల్లాలో రైసుమిల్లర్లకు కేటాయించిన వరి ధాన్యానికి అనుగుణంగా లక్షా 833 మెట్రిక్ టన్నుల బియ్యం తిరిగిరావాల్సివుండగా, వరి ధాన్యం కేటాయింపులు చేసి సుమారు రెండు నెలలవుతున్నా ఇప్పటివరకు 65 వేల 460 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే తిరిగి రైసుమిల్లర్లు ఇచ్చారు. ప్రతీ క్వింటాకు 64.92 కిలోల బియ్యాన్ని కస్టం మిల్లింగ్ కింద తిరిగి ఇవ్వాల్సివుంది. దీని ఆధారంగానే ధాన్యం కేటాయింపులు జరిపారు. బహిరంగ మార్కెట్‌లో బియ్యం రేట్లు పెరగడంతో కొంతమంది మిల్లర్లు ముందస్తుగానే ఈ బియ్యాన్ని అమ్ముకున్నారు. మరికొంతమంది మిల్లర్లు మాత్రం కస్టం మిల్లింగ్ కింద బియ్యాన్ని తిరిగి ఇచ్చారు. మిగిలిన మిల్లర్లు ఇవ్వకపోవడంతో పౌరసరఫరాల శాఖ అధికారులు ఆయా మిల్లర్ల మీద ఒత్తిడి తెస్తున్నారు. కొన్ని మిల్లుల్లో తనిఖీ చేయడంతో ఈ విషయాలు బయటపడ్డాయి. మిగిలిన మిల్లుల్లో తనిఖీలు జరిపితే పెద్ద ఎత్తున బయటపడే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది. తమ మిల్లుల్లో ఎలాంటి తనిఖీలు జరుగకుండా ఉండేందుకు కొంతమంది మిల్లర్లు చక్రం తిప్పుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న వారి ద్వారా ప్రయత్నాలు చేస్తూ, అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. జిల్లాలోని కొంతమంది ప్రజాప్రతినిధులు కూడా మిల్లర్లకు సహకరించడంతో అధికారులు కూడా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని రైసుమిల్లుల్లో జరుగుతున్న తతంగాలపై విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదికను అందించినట్లు తెలుస్తుంది. జిల్లాలో కస్టం మిల్లింగ్ కింద ఈ నెలాఖరులోగా వంద శాతం బియ్యం మిల్లర్ల నుంచి వచ్చే విధంగా చూస్తామని పౌరసరఫరాల శాఖ అధికారి కృష్ణ ప్రసాద్ తెలిపారు. కోటగిరి మిల్లులో తనిఖీ చేసినపుడు బియ్యం లేవని, కస్టం మిల్లింగ్ కింద గడువులోగా బియ్యాన్ని తిరిగి ఇవ్వని మిల్లరపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వివరించారు.

జిల్లాలో ఆగని ఇసుక అక్రమ రవాణా

▸▸ నగరంతోపాటు పలు ప్రాంతాల్లో వెలుస్తున్న ఇసుక డంప్‌లు ▸▸ ప్రజాప్రతినిధుల ద్వారా అధికారులపై ఒత్తిళ్లు



ముజాహిద్‌నగర్‌లో నిల్వవున్న ఇసుక



వర్ని రోడ్డులో..

నిజామాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇసుక అక్రమ రవాణా ఆగడంలేదు. ఇసుక దందాను అక్రమార్కులు నడిపిస్తూనేవున్నారు. నగరంతోపాటు పలు మండలాల్లో డంప్‌లను ఏర్పాటుచేసి తరలిస్తున్నారు. అమ్మిసొమ్ము చేసుకుంటున్నారు. నగరం నడిబొడ్డుతోపాటు జిల్లావ్యాప్తంగా పలుచోట్ల ఈ ఇసుక డంప్‌లున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. రాత్రివేళల్లో ఈ దందా ఎక్కువగా కొనసాగుతోంది. రెవెన్యూ, మైనింగ్, పోలీసు, రవాణా, భూగర్భ జల శాఖలు సమన్వయం లేకపోవడంతో, అనుమతులు లేకుండానే ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. జిల్లాలో ప్రభుత్వ పథకాల కోసమే ఇసుక అనుమతులిస్తూ, ఇందుకోసం జిల్లాలోని పలు ప్రాంతాల్లో రీచ్‌లను కేటాయిస్తున్నారు. ప్రభుత్వ పనులకు అనుగుణంగా వీటిని క్యూబిక్ మీటర్ల ఆధారంగా కేటాయింపులు చేస్తున్నారు. కోటగిరి, బోధన్, నవీపేట, నందిపేట, వేల్పూర్, మోర్తాడ్, సిరికొండ, మోపాల్ మండలాల్లో అభివృద్ధి పనుల కోసం ఈ ఇసుక కేటాయింపులను చేస్తున్నారు. ప్రతీ బుధ, శుక్ర వారాల్లో ఇసుక తవ్వుకునే విధంగా అనుమతులు ఇస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారుల సిఫారసు ఆధారంగా ఆయా మండలాల తహసీల్దార్లు ఇసుక కేటాయింపులను చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా ఈ కేటాయింపులు జరుగుతున్నాయి. జిల్లాలో మిషన్ భగీరథ, కాళేశ్వ ర పథకం కింద ఉన్న 20, 21 ప్రాణహిత-చేవెళ్ల ప్యాకేజీ పనులు, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం, రోడ్డు పనులు, మిషన్ కాకతీయ చెరువు పనులకు ఈ ఇసుక కేటాయింపులు చేస్తున్నారు. ఇసుక తవ్వకాలపై పర్యవేక్షణ లేకపోవడంతో ఇసుక ఎక్కువగా అక్రమంగా తరలిపోతుంది. ఈ పనులకు క్యూబిక్ మీటర్ ఆధారంగా కేటాయింపులు చేస్తున్నా, రీచ్‌ల వద్ద వేయింగ్ చేసేందుకు మిషన్లు లేకపోవడంతో ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీల ద్వారా ఎక్కువ మొత్తంలో తరలిస్తున్నారు. ఎక్కడైనా అధికారులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే రాజకీయ నాయకుల ద్వారా ఒత్తిళ్లు తెస్తున్నారు. మార్గమధ్యలో కూడా పట్టించుకునేవారు లేకపోవడంతో కొన్ని లారీలను పక్కదారి పట్టించి, ఇసుకను తరలించి నిల్వ చేస్తున్నారు. రాత్రివేళల్లో బయటకు పంపిస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ ఇసుక డంప్‌లు ఉన్నాయి. నగరంలోని ముజాహిద్‌నగర్, గంగాస్థాన్, సాయినగర్, హౌజింగ్‌బోర్డు కాలనీ, ఫ్రూట్ మార్కెట్, వినాయక్‌నగర్, అర్సపల్లితోపాటు పలు ప్రాంతాల్లో నిల్వచేస్తున్నారు. వీటితోపాటు బోధన్, ఆర్మూర్, మున్సిపాలిటీల శివారుల్లో ఈ నిల్వలు పెడుతున్నారు. ఖాళీ ఫ్లాట్లలో గోడలు కట్టి, ఈ ఇసుక నిల్వలు పెడుతున్నారు. అవసరమైన సమయంలో వీటిని బయటకు తరలించి అమ్మకాలు చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైనవారికి లారీ నాలుగు వేల నుంచి ఎనిమిది వేల రూపాయల మధ్య అమ్మకాలు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ దందా కొనసాగుతుంది. ప్రభుత్వ పథకాలకు అనుమతులు ఇచ్చిన కొన్ని గ్రామాల్లోని వాగులను కూడా ఇసుక తవ్వకందారులు వదిలిపెట్టడంలేదు. ఇష్టారీతిగా వాటిని తవ్వి, ఇతర ప్రాంతాలకు పంపిస్తున్నారు. ఇసుక అమ్మకాలను అరికట్టాల్సిన శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో ఎవరూ పట్టించుకోవడంలేదు. రాత్రివేళ జరిగే ఈ ఇసుక తవ్వకాలపై అధికారులు దృష్టిసారిస్తే భూగర్భ జలాలు తగ్గే అవకాశం తక్కువగా ఉంటుంది. రెవెన్యూ ఇంజనీరింగ్ అధికారులు మాత్రం తమ పరిధిలో ఉన్నంత మేరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం కూడా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థకు ఇసుక కేటాయింపులు చేయకపోవడంతో ఇళ్ల నిర్మాణం చేసుకునే వారికి బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేసే అవకాశంలేదు. జిల్లాలో టీఎస్ఎండీసీకి ఇప్పటివరకు కొత్తగా అనుమతులు ఇవ్వలేదని మైనింగ్‌శాఖ ఏడీ సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వ పథకాలకు మాత్రమే ఇసుక రీచ్‌లను కేటాయింపు చేశామన్నారు. ప్రైవేటుగా ఇళ్లు కట్టుకునేందుకు ఆయా డివిజన్ల పరిధిలో రెవెన్యూ అధికారులు అనుమతులిస్తున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అన్ని రకాల చర్యలు చేపడతామన్నారు.

ఆర్మూర్ - ఆదిలాబాద్ రైలు మార్గానికి చిక్కుముడి

▸▸ భూమి, సగానికి పైగా ఖర్చు రాష్ట్రం భరించాలంటున్న కేంద్రం ▸▸ నిర్ణయం వెలువరించని రాష్ట్రం ▸▸ కుదరని జాయింట్ వెంచర్ ఒప్పందం

ఆర్మూర్, జనవరి 2: ఆర్మూర్-ఆదిలాబాద్ రైలుమార్గానికి చిక్కుముడి పడింది. ఇందుకు కావాల్సిన భూమిని సమకూర్చడంతోపాటు, వ్యయంలో 51 శాతం వాటా భరించాలనే నిబంధనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీంతో జాయింట్ వెంచర్ ఒప్పందం జరగక రైలుమార్గం పెండింగ్‌లో పడింది. ఆర్మూర్-ఆదిలాబాద్ రైలుమార్గాన్ని జాయింట్ వెంచర్‌లో ఏర్పాటుచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏడాది కిందట నిర్ణయించాయి. గత జనవరి 24న రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ వెంచర్‌లో చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ, అప్పటి కేంద్ర రైల్వేశాఖామంత్రి సురేష్ ప్రభుకు లేఖను పంపింది. మంత్రులు అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్న, ఆదిలాబాద్ ఎంపీ నగేష్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి రాంచంద్ర తేజావత్ రైల్వే మంత్రికి లేఖ అందజేశారు. దీంతో కేంద్రం రైలుమార్గానికి ఆమోదం తెలిపింది. భూమి సమకూర్చడంతోపాటు, ఇందుకయ్యే వ్యయంలో 51 శాతం భరించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో రైల్వేశాఖ, బోర్డుకు లేఖ రాసింది. ఏడు రాష్ట్రాలతో ఒప్పందాలు చేసుకున్నందున మార్పులు సాధ్యం కాదని రైల్వేబోర్డు రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన లేఖలో స్పష్టం చేసింది. అప్పటినుంచి ఈ ప్రాజెక్టులో కదలిక లేదు. గత ఆగస్టులో ఈ రైలుమార్గంపై ఆదిలాబాద్ ఎంపీ నగేష్ లోక్‌సభలో ప్రస్తావించారు. తెలంగాణ ప్రభుత్వం జాయింట్ వెంచర్ కమిటీ ఏర్పాటు చేయలేదని, కమిటీ ఏర్పాటుచేస్తే ఆర్మూర్-ఆదిలాబాద్ రైలుమార్గంపై నిర్ణయం తీసుకుంటామని లోక్‌సభలో రైల్వేశాఖ సహాయమంత్రి రాజన్‌గోహైన్ తెలిపారు. నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ వరకు 136 కి.మీ. రైలు మార్గం సర్వే చేశామని, ఈ మార్గంలో రేట్ ఆఫ్ రిటర్న్స్ 10.77 శాతం మైనస్‌లో ఉందని తేలిందన్నారు. గతంలో రైలుమార్గాలకు కేంద్ర ప్రభుత్వమే బడ్జెట్‌లో నిధులు కేటాయించేది. ప్రత్యేకంగా రైల్వే బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టేవారు. ఒక్కో ప్రాజెక్టుకు దశలవారీగా నిధులు కేటాయించేవారు. ఒక రైలుమార్గం పూర్తికావాలంటే 20, 30 ఏళ్లు పట్టేది. ఆర్మూర్ మీదుగా చేపట్టిన నిజామాబాద్-పెద్దపల్లి రైలుమార్గం పూర్తికి 25 సంవత్సరాలు పట్టింది. ఇలా జాప్యం జరగడంతో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్య పద్ధతిని తెరమీదకు తెచ్చింది. రైలుమార్గానికి భూమి సమకూర్చడంతోపాటు వ్యయంలో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తే అనతి కాలంలోనే పనులు పూర్తిచేయాలని భావిస్తోంది. ఏ మార్గం చేపట్టాలనేది రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయించాలి. ఇప్పటికే పలు రాష్ట్రాలతో ఒప్పందాలు కూడా జరిగాయి. తెలంగాణ రాష్ట్రంలోనే ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉంది.

భారీగా పెరిగిన అంచనా వ్యయం

ఆర్మూర్-ఆదిలాబాద్ రైలుమార్గం అంచనా వ్యయం పదేళ్లలో నాలుగింతలు పెరిగింది. 2007-08 బడ్జెట్‌లో సర్వే కోసం కేంద్రం నిధులు కేటాయించింది. ఈ మార్గానికి రూ.699 కోట్లు అవసరమని సర్వేలో తేలింది. సవరించిన అంచనా ప్రకారం రూ.2,800 కోట్లు అవసరమవుతాయి. తెలంగాణతోపాటు ఏడు రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో చేపట్టే రైల్వే ప్రాజెక్టుల విషయంలో రైల్వేశాఖ విధి విధానాలు రూపొందించుకుంది. ఆయా ప్రాజెక్టులకయ్యే వ్యయంలో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 49 శాతం కేంద్రం భరించాలి. రూ.2,800 ఖర్చయ్యే ఆర్మూర్, ఆదిలాబాద్ మార్గానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.1,428 కోట్లు భరించాల్సి ఉంటుంది. తుది ఒప్పందం చేసుకునే సమయంలో చిక్కుముడి ఏర్పడింది.

ఆర్మూర్-ఆదిలాబాద్ రైలుమార్గం జాయింట్ వెంచర్‌లో చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.280 కోట్లు కేటాయించడంతో తొందరలోనే పనులు ప్రారంభమవుతాయనే నమ్మకమేర్పడింది. వీలైనంత తొందరగానే పనులు పూర్తవుతాయని స్థానికులు భావించారు. ఈ రైల్వేలైన్ పూర్తయితే నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల వారికి రైలు సౌకర్యం ఏర్పడుతుంది. ఆదిలాబాద్, హైదరాబాద్‌కు నేరుగా రైలుమార్గం ఏర్పడుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులూ.. అలసత్వం వద్దు

▸▸ మూడు రోజుల్లో ఫైళ్లు క్లియర్ చేయండి : ఇన్‌చార్జి కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

నిజామాబాద్ అర్బన్, జనవరి 2: జిల్లాస్థాయి అధికారులు అన్ని విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం ప్రదర్శించొద్దని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అధికారులను హెచ్చరించారు. స్థానిక ప్రగతిభవన్‌లో జిల్లా అధికారులతో మంగళవారం సమావేశమయ్యారు. జిల్లాస్థాయి అధికారులు తమ శాఖల పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. మూడ్రోజులకు మించి ఏ ఒక్క శాఖలో ఫైళ్లు పెండింగ్‌లో ఉండరాదని, లేకుంటే షోకాజ్ నోటీసులు జారీస్తానని హెచ్చరించారు. శాఖల పరిధిలో పరిష్కారమయ్యే ఫైళ్లు క్లియర్ చేయాలని, తనవద్దకు వచ్చే ఫైళ్లు పంపడంలో నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పథకాలన్నింటినీ సమర్థవంతంగా అమలుచేయాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలన్నారు. ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. డీఆర్‌డీవో పీడీ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి డీఆర్వో వినోద్ కుమార్ పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్ కోసం భవన పరిశీలన

సుభాష్‌నగర్, జనవరి 2: వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకోసం నగరంలోని రెవెన్యూ భవనాన్ని ఇన్‌చార్జి కలెక్టర్, టీఎన్జీవోస్ నాయకులు పరిశీలించారు. బుధవారం వెల్‌నెస్ సెంటర్ సీఈవో కల్వకుంట పద్మ రానున్న నేపథ్యంలో ఈ భవనాన్ని పరిశీలించారు. ఈ నెలలోనే ఎంపీ చేతులమీదుగా వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు. టీఎన్జీవోస్ అధ్యక్షుడు అలుక కిషన్, సుమన్, బుస్స ఆంజనేయులు తదితరులున్నారు.

వరినాట్లు వేయడానికి పొలాన్ని ఎడ్లతో దమ్ము చేస్తున్న రైతు





నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్న మహిళలు

కామారెడ్డి జిల్లాలో వరినాట్లు ఊపందుకున్నాయి. బోరుబావులు, చెరువుల కింద ఉన్న పొలాల్లో రైతులు నాట్లు వేస్తున్నారు. పొలం పనులతో రైతులు బిజీబిజీగా మారారు. నాలుగు రోజులుగా వరినాట్లు మరింత ఊపందుకున్నాయి.
-ఫొటో గ్రాఫర్, కామారెడ్డి

ఊపందుకున్న వరినాట్లు

ఫొటో న్యూస్



పొలంలో మందు చల్లుతున్న రైతు



పొలంలో నాట్లు వేస్తున్న మహిళలు

భవిత కేంద్రాలతో పిల్లలకు భరోసా

- ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మేలు
- వినియోగించుకోవాలంటున్న విద్యాశాఖ అధికారులు

సిరికొండ, జనవరి 2 : కొంతమంది విద్యార్థులు అందరిలా పాఠశాలలకు వెళ్లలేరు. తోటి విద్యార్థుల్లాగా ఆటలాడలేరు.. సరికదా మాట్లాడను లేరు. ఈ పిల్లలున్న తల్లిదండ్రులకు నిత్యం వేదనే. తోటి పిల్లలతో పోల్చుకుని బాధపడుతుంటారు. ఇలాంటి పిల్లల కోసమే ప్రభుత్వం సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలలో 19 మండలాల్లో భవిత కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని మండల వనరుల కేంద్రాల్లో నూతన భవనాలు నిర్మించి పలు సౌకర్యాలతో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో మానసిక, శారీరక వైకల్యంగల గల పిల్లలకు ఫిజియోథెరిస్టు ద్వారా శిక్షణ అందిస్తున్నారు. సమ్మిళిత విద్యలో భాగంగా ప్రత్యేకంగా ఐఈఆర్‌పీలను, ఫిజియోథెరపిస్టులను నియమించి సాధారణ విద్యార్థులతో కలిసి చదువుకునేల శిక్షణనిస్తున్నారు. జిల్లాలో 19 మంది ఫిజియోథెరపిస్టులు 420 మందికి చికిత్సలు అందిస్తున్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం మండల విద్యావనరుల కేంద్రంలో ప్రతి వారం ఫిజియోథెరపి చికిత్సను అందిస్తున్నారు. సిరికొండ మండలం కేంద్రంలో ప్రతి మంగళవారం ఈ చికిత్సను పిల్లలకు అందిస్తున్నారు. బుద్ధిమాంద్యం, మాట వినికిడి, దృష్టి, నడకచలన సంబంధిత లోపాలున్న వారికి మెరుగైన చికిత్స అందించడంతో పాటు అభ్యాసన కార్యక్రమాల ద్వారా వారిని సాధారణ విద్యార్థులతో కలిసి నేర్చుకునేల కృషి చేస్తున్నారు. భవిత కేంద్రాలతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి వికాసానికి పాటుపడుతున్నారు.



సిరికొండ భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ చేస్తున్న దృశ్యం



ఆధారంతో నడువగలుతున్న అనాస్ అనే బాలుడు

చదువు, చికిత్స..

కొంతమంది చిన్నారులు బుద్ధిమాంధ్యం,నరాల బలహీనత తదితర కారణాలతో అచేతనంగా మారుతున్నారు. ఇలాంటి వైకల్యంతో ఇబ్బందులు పడుతున్న పిల్లలకు భవిత కేంద్రాలు భరోసా నిస్తున్నాయి. క్రమం తప్పాకుండా ఫిజియోథెరపి అందించడం ద్వారా వారిలో మార్పు తీసుకోస్తున్నారు. జిల్లాలోని భవిత కేంద్రాలలో వందలాది మంది ప్రత్యేక అవసరాల పిల్లలు చికిత్స పొందుతూ చదువు నేర్చుకుంటున్నారు.

చికిత్సతో ప్రయోజనాలు..

సిరికొండ గ్రామానికి చెందిన ఎం.డీ.ఖయ్యూం కుమారుడు అనాస్ అనే బాలుడు చిన్నతనం నుంచి నరాల బలహీనతతో నడువ లేని స్థితిలో ఉండేది. భవిత కేంద్రంలో చేసిన ఫిజియోథెరపి ద్వారా ప్రస్తుతం ఒక ఆధారం పట్టుకుని స్వంతంగా నడువగలుగతున్నాడు. బుద్ధిమాంద్యం, మానసిక వికలాంగులకు ఇక్కడ నేర్పించే హోంబేస్‌డ్ కార్యక్రమాల వల్ల వ్యక్తి గత పనులు చేసుకోవడంతో పాటు మానసికంగా సంసిద్ధులవుతున్నారు. పాఠ్యాంశాల్లో దైనందిన జీవితంలో వారికి కావసిన అంశాలను నేర్చుకోన్నారు. సాధారణ పిల్లలతో సమానంగా ఎనిమిది పిల్లలు పాఠశాలకువెళ్లి చదువు నేర్చుకుంటున్నారు. ఫిజియోథెరపి ద్వారా చాలా మంది పిల్లలను సాధారణ పిల్లలుగా తయారవుతున్నందున ప్రజలు భవితకేంద్రాలను వినియోగించుకుంటున్నారు.

ఉచితంగానే చికిత్స..

సర్వశిక్షా అభియాన్ ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచితంగానే ఫిజియోథెరపి చికిత్సలు చేస్తున్నాము. పిల్లల అవసరాలను బట్టి ఆరు నెలలు, ఏడాదికోసారి జరిగే ప్రత్యేక శిభిరాల్లో పిల్లలకు శస్త్ర చికిత్సలు ఉచితంగానే ప్రభుత్వం చేయిస్తోంది.
-గోపాల్ నాయక్, ఫిజియోథెరపిస్టు, సిరికొండ

సద్వినియోగం చేసుకోవాలి..

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు సైతం సాధారణ విద్యార్థుల్లానే తరగతిలో విద్యాభ్యాసాన్ని అందుకునేందుకు భవిత కేంద్రాలు ఉపయోగపడుతాయి. కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి మంగళవారం సిరికొండలో ఫిజియోథెరపి సేవలను అందుతాయి.
-ప్రసాద్, ఐఈఆర్‌పీ, సిరికొండ



కామారెడ్డి రూరల్, జనవరి 2 : పట్టణీకరణపై దృష్టి పెట్టిన ప్రభుత్వం కామారెడ్డి మున్సిపాలిటీని విస్తరించేందుకు పావులు కదుపుతోంది. పట్టణంలో జనాభా పెరుగుదలతో నిధులు పెరుగుతాయి. ఫలితంగా పట్టణాలకు వర్తించే పథకాలు కేంద్రం నుంచి నేరుగా వస్తాయి. దీనికోసం మున్సిపాలిటీ జనాభా లక్షకు ఏమాత్రం తగ్గకూడదు. అయితే కామారెడ్డి మున్సిపల్‌లో అధికారిక లెక్కల ప్రకారం 80,333 మాత్రమే ఉండడంతో ఇది ప్రస్తుతం సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీ స్థానంలో ఉంది. లక్ష జనాభా ఉంటేనే ఫస్ట్‌గ్రేడ్ మున్సిపాలిటీగా గుర్తించబడుతుంది. దీంతో అభివృద్ధి కోసం నిధులు మెండుగా వస్తాయి. ఇందు కోసమే ప్రభుత్వం మున్సిపల్‌కు ఆనుకుని ఉన్న గ్రామాలను విలీనం చేస్తే జనాభా పెరుగుతుందని, దీంతో పట్టణానికి నిధులు మెండుగా వచ్చే అవకాశాలున్నాయనే ఉద్దేశ్యంతోనే విలీన ప్రక్రియను ముందుకు తీసుకువచ్చింది. 9 గ్రామాలు విలీనమైతే పట్టణ జనాభా లక్ష దాటే అవకాశాలున్నాయి. దీంతో మున్సిపల్ గ్రేడ్‌వన్‌గా మారడానికి ఆస్కారం కలుగుతుంది. కామారెడ్డి మున్సిపల్‌లో విలీనమయ్యే చుట్టుపక్కల 9 గ్రామాలకు నోటీసులు అందజేసి గ్రామ సభల తీర్మానాలు పంపించాలని సూచించారు. అన్ని గ్రామాల్లోనూ మున్సిపల్‌లో విలీనాన్ని ఒప్పుకునేది లేదని ఏకగ్రీవ తీర్మానాలు చేశారు.

దూరం కానున్న ఉపాధిహామీ పథకం..

గ్రామాల్లో ఉన్న ప్రతీ ఒక్కరికి సంవత్సరానికి 100 రోజుల పని కల్పించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తోంది. దీంతో యేడాది పొడవునా ప్రతీ వ్యక్తికి పనులు లభించి ఉపాధి కలుగుతుంది. ఒక్కో వ్యక్తికి సగటున యేడాదికి రూ.20 వేల వరకు సంపాధించుకోవచ్చు. కుటుంబంలో భార్యాభర్తలిద్దరు ఉంటే రెండింతల సంపాదన కలుగుతుంది. జాబ్ కార్డు ఉన్న వ్యక్తికి పని కల్పించకుంటే నిబంధనల ప్రకారం అతనికి నిరుద్యోగ భృతి చెల్లించాల్సి ఉంటుంది. అయితే అవే గ్రామాలు పట్టణంలో విలీనమైతే ఆ గ్రామాలకు ఉపాధిహామీ పథకం దూరం కానుంది. ఇన్ని రోజులుగా ఉపాధిహామీ పథకంతో లబ్ధిపొందిన కూలీలకు ఈ పథకం దూరం కావడంతో వారు రోడ్డున పడే అవకాశాలున్నాయి. కూలీలు పట్టణంలోని అడ్డా కూలీలుగా మారే అవకాశాలున్నాయి.

ఉపాధిహామీతో ప్రయోజనాలు అనేకం..

ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామీణులు సుమారు 20 రకాల పథకాలతో ప్రయోజనం పొందుతున్నారు. బంజరు భూముల అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూముల్లో చదును చేయడం, పొలాల్లో సేద్యపు నీటి బావులను తవ్వడం, పండ్ల తోటలను సబ్సిడీపై పెంచడం, వాటిలోకి మట్టిని తరలించడం, మొక్కల పెంపకం, కందకాల తవ్వకం, గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు, పశువుల నీటి తొట్టిల నిర్మాణం, అంగన్‌వాడీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, వంట గదుల నిర్మాణాలు, పొలం గట్లపై చెట్లు పెంచడం, మురికి కాలువలు, సీసీరోడ్ల నిర్మాణాలు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు, పశువుల పాకలు తదితర వాటిని ఉపాధిహామీ పథకం కింద పొందచ్చు.

విలీనానికి ప్రతిపాదనలు..

పట్టణాలు అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక నిధులు కావాలి. నిధులు కావాలంటే పట్టణ జనాభా పెరగాలనే ఉద్దేశ్యంతో చుట్టుపక్కల గ్రామాల విలీన ప్రతిపాదనను తీసుకువచ్చారు. లక్ష జనాభా దాటితే మున్సిపల్ ఫస్ట్ గ్రేడ్‌గా మారడంతో పాటు అభివృద్ధికి సైతం నిధులు పెద్ద ఎత్తున వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం నుంచి నేరుగా నిధులు విడుదలవుతాయి. కామారెడ్డికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న 9 గ్రామాల జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలు పంపించారు.

- దూరం కానున్న 'ఉపాధిహామీ' • కొంత ఊరట...మరింత నిరాశ • గ్రామాల విలీనంపై గ్రామీణుల భిన్నాభిప్రాయం

లాభంకంటే నష్టమే అధికం..




గ్రామాలను మున్సిపాలిటీలో కలిపితే లాభం కంటే నష్టమే అధికంగా ఉంటుంది. మున్సిపాలిటీలో చేర్చితే ప్రజలకు ఉపాధిహామీ పనులు దూరమవుతాయి. అంతేగాకుండా వివిధ రకాల పన్నులు పెరుగుతాయి. ప్రజలకు పనులు కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామాల విలీనాన్ని ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నాం.
-పెరుమాండ్ల రాములు, సర్పంచ్, అడ్లూర్

విలీనంతో వెనకబడిపోతాం..



మున్సిపాలిటీలో గ్రామాలను విలీనం చేస్తే అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిపోతాం. కూలీలకు వరప్రదాయని అయిన ఉపాధిహామీని తొలగిస్తారు. దీంతో ప్రజలకు పనులు లేక అడ్డా కూలీలుగా మారే అవకాశాలున్నాయి. అంతేగాకుండా పనులను వెతుక్కుంటూ వలసలు వెళ్లే పరిస్థితులు ఎదురవుతాయి. గ్రామాలను మున్సిపాలిటీలో కలపొద్దు.
-పోలీస్ కృష్ణాజీరావు, వైస్ ఎంపీపీ

మీ కోసం



“ పరీక్షలకు సీరియస్‌గా సిద్ధమవుతున్నారా? రెప్ప వాల్చకుండా చదివేస్తున్నారా? అయితే విద్యార్థులు జర భద్రం. రెస్ట్ లేకుండా అదే పనిగా చదువులో మునిగితే నేత్రాలకు ప్రమాదమంటున్నారు నేత్ర వైద్య నిపుణులు. ఇందుకు గాను పలు జాగ్రత్త చర్యలు సూచిస్తున్నారు. పరీక్షల సీజన్ కావడంతో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీలు పడుతున్నారు. తెల్లవారు జాము,పొద్దస్తమానం, రాత్రి 12 గంటలు దాటిన తరువాత కూడా అదే పనిగా చదివేస్తున్నారు. రెప్ప వాల్చకుండా చదువుతుంటే కంటి వ్యాధి సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తోందని కంటి వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.
-నిజామాబాద్, జనవరి 2 ”

చదివేటప్పుడు జర భద్రం

- రెప్పకొట్టకుండా చదివితే ప్రమాదమే • చదివేటప్పుడు కంటికి జాగ్రత్తలు తప్పనిసరి

40 శాతం మందికి సమస్యలు..

చాలా మంది విద్యార్థులు చదువుకోవడంలో జాగ్రత్తలు తీసుకోకుండా నేత్రల సమస్యలను ఎదుర్కొంటున్నారు. దాదాపు 40 శాతం మంది కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ప్రతి వైద్యుని వద్దకు 10 మంది పిల్లలు వస్తే అందులో 4 గురికి పైగా పిల్లలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. చాలా మంది విద్యార్థులు కంటికి విశ్రాంతి ఇవ్వకుండా చదువుకుంటున్నారు.

అచ్చు సక్రమంగా లేకుంటే నేత్రాలపై ప్రభావం..



పాఠ్యపుస్తకాల్లో ముద్రించిన అక్షరాలు సక్రంగా లేకపోతే నేత్రాలపై ఒత్తిడి పెరుగుతుందని కంటి వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో రక్తం సక్రమంగా లేకపోవడం కూడా నేత్రాలపై ప్రభావం ఉంటుందని వారు చెబుతున్నారు. ప్రతి విద్యార్థి చదివేటపుడు 30 నిముషాలకో మారు విశ్రాంతి తీసుకోవడ ద్వారా నేత్ర సమస్యల నుండి కొద్ది మేరకు రక్షించుకోవచ్చునని వారు తెలుపుతున్నారు. ప్రతి విద్యార్థికి 8 గంటలు నిద్రలేని పక్షంలో నేత్ర సంబంధమైన సమస్యలు తలెత్తే అవకాశముంది.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

- కంటికి,పుస్తకానికి కనీసం ఒక అడుగు దూరం ఉండాలి
- వెలుతురు సరిగ్గా లేని గదుల్లో చదువ కూడదు.
- ప్రతీ నిముషానికి 12 నుండి 15 సార్లు కంటి రెప్ప కొడుతూ ఉండాలి
- పుస్తకంపై నీడ పడకుండా జాగ్రత్త తీసుకోవాలి
- కళ్ళపై కాకుండా పుస్తకంపైనే వెలుతురు ఉండే విధంగా జాగ్రత్త పడాలి
- సరైన క్రమంలో కూర్చుని మాత్రమే చదవాలి
- పడుకొని గాని అటూ,ఇటూ తిరుగుతూ కాని చదివితే సమస్యలు తప్పవు.
- కంప్యూటర్‌లో ఎక్కువగా బ్రైయిట్ నెస్ ఉండకూడదు. ఒక ఫీట్ దూరంగా ఉండాలి.
- కంటి అద్దాలు తీసి చదువ వద్దు.
- పండ్లు,పాలు, ఆకు కూరలు వంటి పౌష్టిక ఆహారం ఎక్కువగా తీసుకోవాలి
- నిరంతరం చదువకుండా అప్పుడప్పుడు కాస్త విశ్రాంతి తీసుకోవాలి
- 7, 8 గంటల నిద్ర చాలా అవసరం.

ఎన్నాళ్లీ 'చెత్త'పనులు.. ఇకనైనా మానుకోండి అంటూ నిజామాబాద్ నగరపాలక సంస్థ వినూత్న ప్రచారం చేస్తోంది. జనావాసాల మధ్య చెత్త పోయకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది. చెత్త పోసే ప్రాంతాలను శుభ్ర పరిచి ఆ ప్రదేశాలను రంగురంగుల ముగ్గులతో అందంగా ముస్తాబు చేస్తోంది. చుద్దాం ఇకనైనా జనావాసాల మధ్య చెత్తపోయకుండా ఉంటారో.. లేదో. -ఫొటో గ్రాఫర్, నిజామాబాద్

'బొమ్మ' పలుకు

ఐడియా అదిరింది!







నిజామాబాద్ నగరంలో జనావాసాల మధ్య చెత్తపోసే ప్రాంతాల్లో రంగురంగుల ముగ్గులు వేస్తున్న సిబ్బంది

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR INORBIT MALL 10.00,1.05,4.10,7.15,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR CENTRAL MALL 10.05,1.25,4.20,7.55,10.50
PVR FROUM MALL 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX GVK 10.00,1.40,4.15,7.20,10.40
Cinemas AMEERPET 11.30,1.30,7.45,10.45
Cinemas SHAMEERPET 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis ATTAPUR 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

ASIAN CINEPRIDE మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15
ASIAN SHIVA GANGA ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

MULTIPLEX BVK 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేమి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజిని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

PRASADS	10.00,3.30,8.40,11.15
PVR INORBIT MALL	10.40,5.25,8.10,10.50
PVR RK COMPLEX	బంజారాహిల్స్ - 1.50,10.50
PVR CENTRAL MALL	పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR FORUM MALL	10.15,1.35,4.25,8.00,10.50
INOX	ఎ/సి - 2.00,5.20,10.30
INOX	కాచిగూడ - 1.15,7.20
Cinemax AMEERPET	11.15,8.00,10.40
Cinemax SHAMEERPET	శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis KUKATPALLY	ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis CCPL - MALKAJGIRI	ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ATTAPUR	10.30,1.20,3.40,7.15
Cine Planet	- 10.40,1.50,4.50,7.40,10.30
MIRAJ	ఎ/సి - 10.45,4.15,11.00
T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN	10.45,1.50,4.50,7.40,10.40
ASIAN CINEPRIDE	11.30,2.45,6.30,9.45
ASIAN MULTIPLEX KUKATPALLY	- 11.00,1.50,4.50,7.40
ASIAN	అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA	కాప్రా - 1.50,4.45,7.45
ASIAN SHIVA GANGA	దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown	మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI SECUNDERABAD	సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
BVK MULTIPLEX	11.00,1.45,7.45,10.00
ASIAN SHAH SHAHENSHAH	చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN	10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN	10.50,1.45,4.40,7.30,10.20
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం

శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్

మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్

నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్

వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ

తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్

నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్

సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి

శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్

పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

ASIAN CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN	10.40,1.45,4.30,7.40,10.30
ASIAN MULTIPLEX KUKATPALLY	కూకట్‌పల్లి - 10.40,1.30,7.30
ASIAN	10.30,4.40,7.30,10.30
ASIAN RADHIKA	కాప్రా - 10.35,4.35,10.30
ASIAN SHIVA GANGA	దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM
ASIAN SHAH SHAHENSHAH	చింతల్ - 11.30,6.30
PVR INORBIT MALL	11.00,4.30,11.00
PVR RK COMPLEX	బంజారాహిల్స్ 11.00,7.25
PVR CENTRAL MALL	11.30,5.15,11.00
PVR FORUM MALL	1000,1.15,4.30,7.45,11.00
PRASADS	ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45
INOX	11.00,2.30,6.00,9.30
INOX	10.00,3.10,10.10,
Cinemax AMEERPET	అమీర్‌పేట - 10.15,1.00,7.20
Cinemax SHAMEERPET	శామీర్‌పేట - 11.00,4.40
Cinépolis KUKATPALLY	కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
Cinépolis CCPL - MALKAJGIRI	సిసిపిఎల్ - 10.00,6.40,10.10
Cinépolis ATTAPUR	10.30,1.20,7.30,10.45
TIVOLI SECUNDERABAD	- 11.00,4.45,7.40,10.20
Cine Planet	10.35,1.20,7.35,10.20
MIRAJ	దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
T	11.15,2.15,9.15
Cinetown	మియాపూర్ - 11.15,6.15,9.15
BVK MULTIPLEX	ఎల్.బి.నగర్ 11.00,4.30
ASIAN	హన్మకొండ - 11.00,4.40,1015
GEETHA ASIAN	నిజామాబాద్ - 10.30,4.30,10.30
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS	ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00


సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES
ASIAN ENTERPRISES RELEASE



లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్
BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర

రామ్ 70 ఎంఎం ఎ/సి - వరంగల్	వెంకటేశ్వర - తొర్రూర్
రాజా డీలక్స్ - కరీంనగర్	అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	శాంతి 70 - మరిపెడ
వెంకటేశ్వర - నల్గొండ	వెంకటరమణ - జడ్చర్ల
గణేష్ 70 ఎ/సి - ఆదిలాబాద్	వెంకటేశ్వర - తిరుమలగిరి
రంగ 70 ఎ/సి - వనపర్తి	సాయికృష్ణ 70 - పరిగి
మహేశ్వరి - నారాయణపేట	శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
నవరంగ్ 70 - గద్వాల్	సంతోష్ - రామాయంపేట
భువనేశ్వరి 70 - ఐజ	శివరామకృష్ణ - వేములవాడ
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట	మహేశ్వరి - రాయ్‌కల్
మరియు మీ అభిమాన థియేటర్లలో	SARTHAK MOVIES



సినీప్లానెట్ - కొంపల్లి	లక్ష్మీకళ - మూసాపేట్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఎంక్యూబ్ - అత్తాపూర్
బాలాజి 70 - మహబూబ్‌నగర్	మహేశ్వరి - నారాయణపేట
దుర్గ కెఎం 70 ఎ/సి - జగిత్యాల	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మాధవ్ 70 ఎ/సి - ఐజ	రంగ 70 ఎ/సి - వనపర్తి
రాఘవేంద్ర 70 ఎ/సి - జడ్చర్ల	మరియు మీ అభిమాన థియేటర్లలో

RAJENDAR FILMS - 9848162553

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి
70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30
ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00,10.40PM
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00
సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.40AM
- కాప్రా 10.40AM | - కొంపల్లి 10.45AM
వెంకటరామ 70 ఎ/సి - వరంగల్
సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం
శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట
శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ
SSV గణేష్ 70 ఎంఎం ఎ/సి - షాద్‌నగర్

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

ఈ నెల 5న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్బీనగర్
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
పరమేశ్వర్ 70 ఎ/సి - షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - నిర్మల్
వెంకటేశ్వర 70 ఎ/సి - మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి - జనగాం
శ్రీకృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి - సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎ/సి - తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

మెడికల్ షాపులు

అరుణ్ ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462 - 255255
అపోలో ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462 - 221011
హెరిటో ఫార్మసీ,నిజామాబాద్	9247009705
హెరిటో ఫార్మసీ,కామారెడ్డి	08468 -223333
లక్ష్మీ మెడికల్, బడాబజార్,నిజామాబాద్	08462-232827
అపోలో ఫార్మసీ, బడాబజార్,నిజామాబాద్	08462-251178
మెట్రో, ఖలీల్‌వాడీ, నిజామాబాద్	9297009705
అపోలో మెడికల్, ఖలీల్‌వాడి,నిజామాబాద్	9177333848
మెడ్‌ప్లస్	236913
మమత మెడికల్, ఆర్మూర్	223295
శ్రీదేవి మెడికల్ , ఆర్మూర్	225369

డయాగ్నస్టిక్ సెంటర్స్ ఫోన్ నంబర్లు

శైలజా డయాగ్నస్టిక్ సెంటర్	08462 - 229011
విజయ డయాగ్నస్టిక్ సెంటర్, సరస్వతినగర్	08462 -222288
థైరోకేర్ డయాగ్నస్టిక్ సెంటర్, నిజామాబాద్	9014339146
విజయ డయాగ్నస్టిక్ సెంటర్, సరస్వతినగర్	08462 -222255
ఎస్ఎస్ డయాగ్నస్టిక్ సెంటర్	9951324841
రాజ్యలక్ష్మీ డయాగ్నస్టిక్‌సెంటర్	9494140990
శ్రీ సురక్ష డయాగ్నస్టిక్ సెంటర్	9949143278
శ్రీ వెంకటేశ్వర డయాగ్నస్టిక్ సెంటర్	08462-221960
విజయ డయాగ్నస్టిక్ సెంటర్	08462-222288
గంగా డయాగ్నస్టిక్ సెంటర్	08462-223666
శ్రీలేఖ డయాగ్నస్టిక్ సెంటర్	08462-229011
శ్రీడయాగ్నస్టిక్ సెంటర్	08462-222628

ఆర్టీసీ విచారణ కేంద్రం

నిజామాబాద్	08462 - 220011
నిజామాబాద్	99592 26022
కామారెడ్డి	08468 - 220281
ఆర్మూర్	7382843238



వైద్యశాలలు (నిజామాబాద్)

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి	08462 231111
శశాంక్ ఆస్పత్రి	250513
ప్రగతి ఆస్పత్రి	221398
వాసవి ఆయుర్వేదిక్	9000686300
అమృతలక్ష్మీ	9849453055
వైష్ణవి ఆస్పత్రి	9014509954
పీబీకృష్ణమూర్తి భారతి క్లినిక్	221934
పాజిటివ్ హోమియోపతి	657721
ఆశీర్వాద్, సరస్వతినగర్,	220322
హైటెక్ హోమియోకేర్	235419
మ్యాక్స్‌క్యూర్ నిహారిక ఆస్పత్రి	8008158181
పట్టణ ఆరోగ్య కేంద్రం, ఇంద్రాపూర్	9346645161
పట్టణ ఆరోగ్య కేంద్రం,దుబ్బ	9396445789
పట్టణ ఆరోగ్య కేంద్రం, వినాయక్‌నగర్	9396424462
పట్టణ ఆరోగ్య కేంద్రం, మాలపల్లి	9848282993

అంబులెన్స్

శ్రీ ద్వారకామాయి ఆస్పత్రి నిజామాబాద్	7729999030
లైఫ్‌లైన్ అంబులెన్స్, నిజామాబాద్	9848070402
సాయి స్మార్ట్ అంబులెన్స్, ఖలీల్‌వాడి	9177944757
ఎస్ఆర్ అంబులెన్స్, ఖలీల్‌వాడి	8008502138
అఖిల ఆస్పత్రి, కామారెడ్డి	9849094740
ఎంజీ ఆస్పత్రి, కామారెడ్డి	08463-223333
ప్రగతినగర్ హోమ్	9849863136,
	08462-236487
ఇందూరు క్యాన్సర్ ఆస్పత్రి, అంబులెన్స్	08462-202010
బాంబే నర్సింగ్‌హోమ్	08462-220393
ప్రగతి ట్రస్టు అంబులెన్స్	08462-220393

4న కలెక్టరేట్‌లో లూయీ బ్రెయిల్ జన్మదిన వేడుకలు

కామారెడ్డి, జనవరి 2: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అంధుల కోసం ప్రత్యేక లిపిని కనుగొన్న లూయీ బ్రెయిల్ జన్మదినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా మహిళా సంక్షేమ అధికారి రాధమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4న జిల్లా కలెక్టరేట్‌లోని జనహిత భవన్‌లోని మీటింగ్ హాల్‌లో ఉదయం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు.

ఇంటర్వ్యూ

గ్రామ సభలకు అధికారులు విధిగా హాజరు కావాలి



నాగేశ్వర్, ఈవోపీఆర్‌డీ, కామారెడ్డి

ఆంధ్రజ్యోతి: మండలంలో గ్రామ సభలను ఎప్పటి వరకు నిర్వహిస్తారు?

ఈవోపీఆర్‌డీ: ఈ నెల 6 వరకు మండలంలో గ్రామ సభలను నిర్వహిస్తాం. గ్రామ సభలకు ఆయా గ్రామాల ప్రజలు విధిగా హాజరై తమ సమస్యలపై చర్చించాలి. వార్డులు వారిగా చేపట్టాల్సిన పనులు, సమస్యలపై గ్రామ సభల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలి.

ఆంధ్రజ్యోతి: గ్రామ సభల్లో ఏయే సమస్యలను చర్చిస్తున్నారు?

ఈవోపీఆర్‌డీ: గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, స్వచ్ఛ గ్రామాల ఎంపికకు తీసుకోవాల్సిన చర్యలు, హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ అంశాలపై చర్చ ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: పన్ను వసూళ్లు జరుగుతున్నాయా?

ఈవోపీఆర్‌డీ: అన్ని గ్రామాల్లో పన్నుల వసూళ్ల కార్యక్రమం కొనసాగుతుంది. పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు పన్నును వసూళ్లు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: మరుగుదొడ్ల నిర్మాణాలు ఎంత వరకు పూర్తయ్యాయి?

ఈవోపీఆర్‌డీ: ఇప్పటికే మండలంలో సుమారు 10 గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగతా గ్రామాల్లో కూడా మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: మరుగుదొడ్ల వాడకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా?

ఈవోపీఆర్‌డీ: మరుగుదొడ్లపై అవగాహన కల్పిస్తున్నాము. ఆరుబయట మలవిసర్జన వల్ల వచ్చే రోగాలు, ప్రమాదాలపై వివరిస్తున్నాము. నిర్మించుకున్న మరుగుదొడ్లను లబ్ధిదారులు వాడుతున్నారు.

- కామారెడ్డి రూరల్

మిషన్ భగీరథ నిబంధనలు పట్టవా?

● పైపైనే పైప్‌లైన్‌ల నిర్మాణం



గుర్గుల్‌లో పైపైనే వేసిన భగీరథ పైప్‌లైన్

కామారెడ్డి రూరల్, జనవరి 2: వేశామా అంటే వేశామన్నట్లుగా, పైప్‌లైన్ వేసి వెళితే మనల్ని అడిగేదెవ్వరు అన్నట్లుగా కాంట్రాక్టర్లు గ్రామాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్లు వేస్తున్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు మీటర్ లోతులో వేయాల్సి ఉండగా అవేమీ పట్టించుకోకుండా కేవలం అర ఫీటు లోతులోనే పైప్‌లైన్‌ను వేస్తున్నారు. సదరు పైప్‌లైన్లు వేసేటప్పుడు సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువవడంతో ఇష్టానుసారంగా కాంట్రాక్టులు వేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ప్రభుత్వం ఓ వైపు మిషన్ భగీరథ పనులను నాణ్యతగా చేపట్టాలని పదే పదే చెబుతున్నా సంబంధిత అధికారుల పట్టించు కోవడం లేదు. దీనికి నిదర్శనం కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో చేపడుతున్న పైప్‌లైన్ పనులు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా పైపైననే పైప్‌లైన్ పనులు చేపట్టినట్లుగా ఆయా గ్రామ ప్రజలు చెబుతున్నారు. పైపులు అర ఫీటు లోతులోనే వేయడంతో అధిక లోడ్‌తో తిరిగే బండ్లు, ఇతరాత్ర సమయాల్లో పగిలిపోయే అవకాశాలున్నాయి. అందుకే ప్రభుత్వం కనీసం మీటరు లోతులో మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయాలనే నిబంధనలను పెట్టింది. కానీ అవేమీ పట్టించుకోకుండా గర్గుల్‌లో ఇష్టానుసారంగా పైప్‌లైన్ పనులు చేపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పైపైన వేసిన పైప్‌లైన్లను తొలగించి నిర్దేశిత లోతులో వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

16 చెరువులకు రూ.4.22 కోట్లు మంజూరు

● ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

కామారెడ్డి, జనవరి 2: కామారెడ్డి నియోజకవర్గంలో మిషన్ కాకతీయ నాలుగవ విడత కింద 16 చెరువులకు రూ.4.22 కోట్లు మంజూరైనట్లు ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. భిక్కనూరు మండలం కంచర్లలోని కోమటికుంటకు రూ.33.30 లక్షలు, ఇస్సన్నపల్లిలోని దోమరాజుకుంటకు రూ.25.35 లక్షలు, భిక్కనూరులోని అడిగేవాణి కుంటకు రూ.21.70 లక్షలు, జనగామ కుంటకు రూ.15.20 లక్షలు, కుర్లవారి కుంటకు రూ.23.78 లక్షలు, జంగంపల్లిలోని సిబ్బి కుంటకు రూ.18.01 లక్షలు, బస్వాపూర్‌లోని మన్నెవాణి కుంటకు రూ.21.59 లక్షలు, మాచారెడ్డి మండలం భవానిపేట్‌లోని కిష్టంపల్లి కుంటకు రూ.34.35 లక్షలు, ఘన్‌పూర్(బీ) గ్రామంలోని కన్నయ్య చెరువుకు రూ.31.61 లక్షలు, కొండయ్య చెరువుకు రూ.23.10 లక్షలు, పాల్వంచలోని తోటవాణి కుంటకు రూ.25.65 లక్షలు, ఎల్పుగొండలోని గంటవాణి కుంటకు రూ.28.30 లక్షలు, మొదళ్ల కుంటకు రూ.34.32 లక్షలు, బీబీపేట మండలం ఇస్సానగర్‌లోని అల్లమోని కుంటకు రూ.24.72 లక్షలు, రాజంపేట మండలం పొందుర్తిలోని దోసకుంటకు రూ.18.70 లక్షలు, రాజంపేటలోని దుర్గమ్మకుంటకు రూ.22.70 లక్షల నిధులు మంజూరైనట్లు ప్రభుత్వ విప్ తెలిపారు. 70 చెరువులకు నాలుగో విడతకు మిషన్ కాకతీయకు ప్రతిపాదనలు పంపిస్తే మొదటి విడత 16 చెరువులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. కామారెడ్డి పట్టణంలో మిషన్ భగీరథ పథకం కింద రూ.11.35 కోట్లు మంజూరు కాగా రూ.1.50 కోట్లతో కిష్టమ్మ గుడి వద్ద 10లక్షల లీటర్ల వాటర్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మరోకటి ఇందిరానగర్ కాలనీలో రూ.1.50 కోట్లతో 10 లక్షల లీటర్ల వాటర్ ట్యాంకును నిర్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నీటి ఎద్దడి లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రెండు 10 లక్షల లీటర్ల వాటర్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న మనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఈ సమావేశంలో టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మామిండ్ల రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిప్పిరి సుష్మ, పిప్పిరి వెంకటి, పిప్పిరి ఆంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, పంచముఖీ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గైని శ్రీనివాస్‌గౌడ్, చాట్ల రాజేశ్వర్, లక్ష్మీపతి యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ బల్వంత్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

'మహిళా సంఘాలను బలోపేతం చేయాలి'

సదాశివనగర్ రూరల్, జనవరి 2: మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి సిబ్బంది కృషి చేయాలని పీడీ చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సదాశివనగర్ మండలంలో ఐకేపీ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలు బాగుంటాయన్నారు. మహిళా సంఘాలను గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతీ ఎస్‌ఎస్‌జీ పరిధిలో గ్రామ సంఘం, వీవోల సమావేశాలు నెలలో రెండు సార్లు నిర్వహించి ఏ-గ్రేడ్ సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఏ-గ్రేడ్ కలిగి ఉన్న గ్రూప్‌లకే బ్యాంకు లింకేజీలు, తదితర సదుపాయాలు అందుతాయన్నారు. ఇంటింటికి మరుగుదొడ్డి, పరిశుభ్రత వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ మహిళా సాధికారతను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు సుధాకర్, రవీందర్‌రావు, ఏపీఎం సాయిలు, సీసీలు, సభ్యురాల్లు పాల్గొన్నారు.

'తెలంగాణ ఎన్ఆర్ఐ పాలసీని ప్రకటించాలి'

కామారెడ్డి, జనవరి 2 : గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక ద్వారా ఎన్ఆర్ఐ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4న నిర్మల్ జిల్లాలోని కలెక్టరేట్ ఎదుట గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులతో దీక్ష చేపడుతున్నట్లు దుబాయ్ గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక కో-కన్వీనర్ ఆకుల సురేందర్, శంకర్ తెలిపారు. నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, కామారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్, నిర్మల్ జిల్లాలకు చెందిన గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులు దీక్షలో పాల్గొనాలని వారు కోరారు. అక్కడ మరణించే కార్మికుల మృతదేహాలను స్వదేశానికి రప్పించడం, రూ.6లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. గల్ఫ్ దేశంలో ఉద్యోగాలు కోల్పోతున్న వారికి రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు.

'పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి'

మాచారెడ్డి, జనవరి 2: పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పోస్టర్లను ఆవిష్కరించారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఈ నెల 7న ఒక రోజు ఆయుత ధర్మ దీక్ష కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల బాధ్యుడు ప్రశాంత్, రాష్ట్రకమిటీ సభ్యులు కదిరంచా నర్సింహరెడ్డి, టీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి బాబయ్య, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు హన్మండ్లు, ఎస్సీ, ఎస్టీ యూఎస్ ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ, అంతయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రశాంత్, రమేశ్, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

తాడ్వాయి, జనవరి 2: మండల కేంద్రంలో మంగళవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ యూనియన్ క్యాలెండర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామస్వామి, ప్రధాన కార్యదర్శి పెద్దోల సాయిలు, నాయకులు పుల్హారి స్వామి, బస్వరాజు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

'వ్యవసాయానికి 12 గంటల విద్యుత్ సరిపోతుంది'



మాచారెడ్డిలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

మాచారెడ్డి, జనవరి 2: వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అవసరం లేదని 12 గంటల విద్యుత్ సరిపోతుందని మాచారెడ్డి గ్రామ సభలో రైతులు, ప్రజాప్రతినిధులు తీర్మానం చేశారు. పగటి వేళల్లో 8 గంటలు, రాత్రి వేళల్లో 4 గంటలవిద్యుత్ ఇవ్వాలన్నారు. 14వ ఆర్థిక నిధులు మురికి కాలువలు, రోడ్లు, ఎన్ఆర్ఈజీఎస్, పింఛన్లు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ పాలకవర్గం తదితరులుపాల్గొన్నారు.

గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా సాయిరెడ్డి

కామారెడ్డి రూరల్, జనవరి 2: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా బద్దం సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా సంతోష్‌కుమార్‌లను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షుడు దేవిదాస్, ఉపాధ్యక్షుడు భూమయ్య, కోశాధికారి హన్మాగౌడ్, ఎస్టీవోలు ఖయ్యూమ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ

నీరు వృథాగా పోతున్నా పట్టించుకోరా..?

ఏర్గట్ల, జనవరి 2: స్థానిక జడ్పీహైస్కూల్‌లో విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ట్యాంకులో నీరు నిండి వృథాగా పోతున్నా పాఠశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదు. నీటి వసతి లేకుండా పలు పాఠశాలలుండగా, ఉన్న నీటిని ఎలా వినియోగించుకోవాలోనన్న కనీస అవగాహన లేకపోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాల సిబ్బంది ఈ విషయాన్ని గుర్తించి, నీరు వృథాకాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.


వృథాగా పోతున్న నీరు

పాఠశాలకు హరిత శోభ

» సంరక్షణ చర్యలు చేపడుతున్న సిబ్బంది, విద్యార్థులు

ఏర్గట్ల, జనవరి 2: ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతోపాటు విద్యార్థుల భాగస్వామ్యం హర్షించదగినది. ఈ కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు హరితశోభను సంతరించుకుంటున్నాయి. పచ్చటి మొక్కలతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలుగజేస్తున్నాయి. మండలంలోని భీమ్‌నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణపై పాఠశాల సిబ్బందితోపాటు విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఇందులో భాగంగా విరివిగా మొక్కలు నాటి, పాఠశాలకు కొత్త సొబగులు అద్దుతున్నారు. పాఠశాలలో 24 మంది విద్యార్థులున్నారు. హరితహారంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సుమారు 600 మొక్కలను నాటడమే కాకుండా, వాటి సంరక్షణను చూసుకుంటున్నారు. ఈ మొక్కలు ప్రస్తుతం పెరగడంతో పాఠశాల ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. జిల్లా విద్యాధికారి సైతం ఈ మొక్కలను చూసి పాఠశాల సిబ్బంది, విద్యార్థులను అభినందించారు.


భీమ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో ఏపుగా పెరిగిన మొక్కలు

ఆహ్లాదకర వాతావరణం



పాఠశాలలో నాటిన మొక్కలు పెరగడంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. మొక్కలకు స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ నీటి వసతులు ఏర్పాటుచేయించారు. విద్యార్థులతో కలిసి ఈ మొక్కల సంరక్షణ బాధ్యత నిర్వహిస్తున్నాం.

- సతీష్, హెచ్‌ఎం

మొక్కల పెంపకంపై అవగాహన



మొక్కల పెంపకంపై మా ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలకు రోజూ నీరు పోయడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తామంతా కలిసి చూసుకుంటున్నాం.

- రాజ్యలక్ష్మి, విద్యార్థిని

సంక్షిప్తం

కాకతీయ, సరస్వతీ కాలువలకు నీటి విడుదల నిలిపివేత


శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

మెండోర, జనవరి 2: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ, సరస్వతీ కాలువలకు నీటి విడుదలను మంగళవారం నిలిపివేసినట్లు ఏఈఈ మహేందర్ తెలిపారు. ప్రాజెక్టు నుంచి లక్ష్మీ కాలువకు 250, అలీసాగర్, గుత్పకు 315 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుందన్నారు. జూన్ ఒకటో తేదీ నుంచి ప్రాజెక్టులోకి 75.265 టీఎంసీల నీరు వచ్చిందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు (90 టీఎంసీలు) కాగా మంగళవారం సాయంత్రానికి 1076.10 అడుగుల నీటి నిల్వ ఉందని ఏఈఈ తెలిపారు.

జొన్నపంట ధ్వంసం


ధ్వంసమైన జొన్న పంట

మోర్తాడ్, జనవరి 2: మండల కేంద్రంలోని తక్కూరివాడకు చెందిన పుప్పాల అశోక్ జొన్నపంటను సోమవారం రాత్రి అడవి పందులు ధ్వంసం చేశాయి. అశోక్ మూడెకరాల్లో జొన్న పంటను వేయగా, అందులో పది గుంటల వరకు ధ్వంసమైందని ఆవేదన వ్యక్తం చేశాడు. అడవి పందులు మందగా వచ్చి ధ్వంసం చేశాయని, దీంతో సుమారు లక్ష రూపాయల పంట నష్టం వాటిల్లిందని తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత


బాధితుడికి చెక్కు అందజేస్తున్న దృశ్యం

మెండోర, జనవరి 2: మండలంలోని చాకిర్యాల్ గ్రామానికి చెందిన నోముల దేవన్నకు సీఎం సహాయ నిధినుంచి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును వైస్ ఎంపీపీ నాగంపేట్ శేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమలత దేవేందర్, మండల రైతు విభాగం అధ్యక్షుడు గోవింద్ గారి నర్సారెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి


గంగాదాస్, కార్యదర్శి, ఏర్గట్ల

ఆంధ్రజ్యోతి: మండలంలోని ఎన్ని గ్రామ పంచాయతీలకు మీరు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు?

కార్యదర్శి: మండలంలోని ఏర్గట్ల, తడపాకల్, బట్టాపూర్ గ్రామాలకు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాను ?

ఆంధ్రజ్యోతి: ఇంటి పన్నుల వసూలు కోసం ఏం చర్యలు తీసుకుంటున్నారు?

కార్యదర్శి: ఇంటి పన్నుల వసూలు కోసం మండలంలోని కార్యదర్శులంతా కలిసి ఇంటింటికీ తిరుగుతూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం?

ఆంధ్రజ్యోతి: మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా ఎంత ఇంటి పన్ను వసూలు చేశారు ?

కార్యదర్శి: మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా రూ.20,450 ఇంటి పన్నులు వసూలు చేశాం.

ఆంధ్రజ్యోతి: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు ఎంతవరకు పూర్తయ్యాయి?

కార్యదర్శి: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వంద శాతం పూర్తిచేశాం.

ఆంధ్రజ్యోతి: మూడు గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్నందున ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా ?

కార్యదర్శి: ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం. వారికి ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు సకాలంలో చెల్లిస్తున్నారా?

కార్యదర్శి: గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇస్తున్నాం. ఇంటి పన్నులు, నల్లా బిల్లులు సకాలంలో చెల్లిస్తే గ్రామంలో అభివృద్ధి పనులు జరిగే వీలుంటుంది. ప్రజలు సహకరించి ఇంటి పన్నులు చెల్లించాలని కోరుతున్నాం.

- ఏర్గట్ల

'చెరువుల్లో చేపలు పట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలి'

మెండోర, జనవరి 2: గ్రామంలోని చెరువుల్లో చేపలు పట్టుకునేందుకు ముదిరాజ్ కులస్థులకు అనుమతివ్వాలని తహసీల్దార్ జయంతిరెడ్డికి మంగళవారం ముదిరాజ్ కులస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మండల అధ్యక్షుడు గుర్రం మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, చెరువుల్లో చేపలు పట్టుకునే హక్కు ముదిరాజ్ కులస్థులకు కూడా ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జీవో జారీ చేశారని, మెండోరలో ముప్పై కుటుంబాలకు జీవనోపాధి కోసం గ్రామంలోని చెరువుల్లో చేపలు పట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలన్నారు. ముదిరాజ్ మండల అధ్యక్షుడు మహేష్ ముదిరాజ్, గ్రామ మత్స్యశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, సురేష్ ముదిరాజ్, ముత్యం ముదిరాజ్, కులసంఘ సభ్యులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీని కలిసిన ముదిరాజ్ కులస్థులు


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ముదిరాజ్ కులస్థులు

అలాగే మెండోర ముదిరాజ్ కులస్థులు మంగళవారం వైస్ ఎంపీపీ నాగంపేట్ శేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ భవనం మంజూరుకు కృషిచేయాలని ముదిరాజ్ కులస్థులు వైస్ ఎంపీపీని కోరారు. సంఘ భవన మంజూరు విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళతానని నాగంపేట్ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు గుర్రం మహేష్, ముత్యం, ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

'వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ చారిత్రాత్మకం'

వేల్పూర్, జనవరి 2: వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్ అందించడం చారిత్రాత్మకమని టీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. స్థానికంగా మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ పాలెం రజిత, వైస్ ఎంపీపీ రేగుల్ల రాములు, మండల పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి మహిపాల్, రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ కొట్టాల చిన్నారెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి మాట్లాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచితంగా అందజేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ హయాంలో వ్యవసాయ రంగం, పరిశ్రమలు, గృహాలకు విపరీతంగా కరెంటు కోతలు విధిస్తూ, ఆయా వర్గాలను పలు ఇబ్బందులకు గురిచేశాయన్నారు. రైతు పక్షపాతిగా నిలిచిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలోనే 24 గంటలు ఉచితంగా కరెంటు సరఫరా చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి, దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. గతంలోని ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఎత్తిపోతల పథకాలకు కూడా 24 గంటల కరెంటు ఇవ్వడం హర్షణీయమన్నారు. లిఫ్ట్‌కింద ఆయకట్టు సాగులోకి రావడంతో పాటు భూగర్భ జలాలు పెంపొంది బోరుబావుల నుంచి సమృద్ధిగా నీరొచ్చే అవకాశం ఉందన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి మండల రైతాంగం తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు దేగాం రాములు, సోకుమియా మోహన్, భోజన్నయాదవ్, సత్యం, రవీందర్, దయాకర్, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్, దత్తు, తీగల సాయిరెడ్డి, తాళ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారిణికి సన్మానం


లక్ష్మీప్రసన్నను సన్మానిస్తున్న దృశ్యం

వేల్పూర్, జనవరి 2: జాతీయ స్థాయి రోప్‌స్కిప్పింగ్‌కు ఎంపికైన స్థానిక ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని ఆర్.లక్ష్మీప్రసన్నను మంగళవారం సన్మానించారు. ఇటీవల ఆదిలాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రేణుక తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఈ నెల 8 వరకు జరుగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఈసందర్భంగా విద్యార్థినిని అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో లింగమూర్తి, వైస్ ఎంపీపీ రేగుల్ రాములు, సర్పంచ్ నీరడి భాగ్య, వీడీసీ చైర్మన్ ప్రసాద్, పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

మెండోర, జనవరి 2: మండలంలోని బుస్సాపూర్‌లో మొక్కజొన్న పంటను మంగళవారం వ్యవసాయ విస్తరణాధికారులు రేష్మ, సంకీర్తన పరిశీలించారు. తీవ్రమైన చలి కారణంగా పంటలు భూమి నుంచి పోషకాలను సరిగా గ్రహించకపోవడంతో మొక్కజొన్న పంటలో సూక్ష్మ పోషకాల లోపం వస్తుందన్నారు. మొక్కజొన్నలో కింది ఆకుల కొన నుంచి అంచుల వెంబడి ఎండిపోతున్నట్లు కనిపిస్తే అది భాస్వరం లోపంగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మేకల ప్రతాప్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏఈవోలు

సంక్షిప్తం

టెన్త్ విద్యార్థులకు అల్పాహారం



అల్పాహారాన్ని అందిస్తున్న సర్పంచ్

బాల్కొండ, జనవరి 2: మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు సాయంత్రపు అల్పాహారపు కార్యక్రమాన్ని సర్పంచ్ తౌటు గంగాధర్ ప్రారంభించారు. మార్చిలో జరుగనున్న ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచాలని ఆయనన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యాప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తోందని, విద్యార్థులు వాటిని వినియోగించుకుని ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. అందుకు ఎంపీ కవిత, ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, డీఈవో నాంపల్లి రాజేష్ ఆదేశాలమేరకు స్నాక్స్ అందించే కార్యక్రమం చేపడుతున్నారన్నారు. ఎంపీటీసీ జగన్, టీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు లింగాగౌడ్, పాఠశాల హెచ్ఎం సీతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌట్‌పల్లిలో పశు వైద్యశిబిరం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

కమ్మర్‌పల్లి, జనవరి 2: మండలంలోని చౌట్‌పల్లి గ్రామంలో మంగళవారం మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువైద్యశిబిరాన్ని సర్పంచ్ అల్లకొండ రాజన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారిణి అనూష పశులవులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. గ్రామంలోని నాలుగు నెలలు నిండిన పశువులకు గాలికుంటు వ్యాధులు సోకకుండా ముందస్తుగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ గౌసియా తరున్నం, రమేష్, సురేష్, నాగార్జున్, పాడి రైతులు పాల్గొన్నారు.

మోర్తాడ్, దొన్కల్‌లో గ్రామసభలు

మోర్తాడ్, జనవరి 2: మండలంలోని మోర్తాడ్, దొన్కల్ పంచాయతీల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. మోర్తాడ్‌లో సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సభలో కార్యదర్శి జావీద్ అలీ మూడు నెలల ఆదాయ, వ్యయాలను వివరించారు. అనంతరం సర్పంచ్ నవీన్ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. దొన్కల్‌లో సర్పంచ్ హన్మాగౌడ్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. సమావేశంలో వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

దొన్కల్‌లో 'కాకతీయ' పనులు ప్రారంభం

మోర్తాడ్, జనవరి 2: మండలంలోని దొన్కల్ గ్రామానికి చెందిన రెండు చెరువుల్లో మిషన్ కాకతీయ పనులను ఎంపీపీ కల్లెడ చిన్నయ్య, సర్పంచ్ హన్మాగౌడ్ మంగళవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన దరకాస్ కుంటకు 33లక్షల 35 వేలు, నడిమికుంటకు 24 లక్షల 45 వేలు మూడో విడత మిషన్ కాకతీయ కింద నిధులు మంజూరయ్యాయి. ఈ పనులను వారు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ చెరువుల కారణంగా సుమారు 110 ఎకరాల భూమి సాగయ్యే అవకాశముందన్నారు. తూములు, కాలువలు, అలుగులు, మరమ్మతుల కారణంగా పంట పొలాలకు పుష్కలంగా నీరందుతుందని పేర్కొన్నారు. చెరువుల పనులకు నిధులు మంజూరుచేయించిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, మంత్రి హరీష్‌రావులకు ఎంపీపీ చిన్నయ్య, సర్పంచ్ హన్మాగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లెడ ఏలియా, తహసీల్దార్ సూర్యప్రకాష్, పూర్ణానందం, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ పర్సదేవన్న, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పవన్, ఏఎంసీ డైరెక్టర్లు కే.చిన్నరాజేశ్వర్, సంఘం గంగారెడ్డి, శ్రీనివాస్, అనిల్, గంగన్న, నర్సారెడ్డి, చిన్నారెడ్డి, ప్రవీణ్, మోహన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



దొన్కల్ చెరువువద్ద పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ చిన్నయ్య

అగ్నిప్రమాదానికి గురైన ఇళ్ల పరిశీలన

మోర్తాడ్, జనవరి 2: మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో సోమవారం ప్రమాదవశాత్తు కాలిపోయిన మూడిళ్లను మంగళవారం తహసీల్దార్ సూర్యప్రకాష్ పరిశీలించారు. వివరాలు సేకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించే తాత్కాలిక ఆర్థిక సహాయం ఎనిమిది వేలు అందిస్తామన్నారు. డీటీ జనార్ధన్, వీఆర్వోలు మాణిక్యం, రాజేశ్వర్, సర్పంచ్ దడివే నవీన్ పాల్గొన్నారు. ఇదిలా వుండగా, బాధిత కుటుంబాలకు ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట సునీల్ యువసేన నాయకులు సంఘం అనిల్, ఏలాల ప్రకాశ్, నవీద్, భూమేష్, సుధాం, మోతె రాజారెడ్డి తదితరులున్నారు.

కేజ్‌వీల్ ట్రాక్టర్లతో రోడ్లు ధ్వంసం చేస్తే కేసులు

ట్రాక్టర్ యజమానులకు ఎస్ఐ హరిప్రసాద్ హెచ్చరిక



ట్రాక్టర్ యూనియన్ సభ్యులతో మాట్లాడుతున్న ఎస్ఐ హరిప్రసాద్

ఏర్గట్ల, జనవరి 2: మండలంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బీ.హరిప్రసాద్ మండలంలోని ట్రాక్టర్ యూనియన్ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రబీ సీజన్‌లో మండల రైతులు తమ వ్యవసాయ పనులకు కేజ్‌వీల్ ట్రాక్టర్లను వాడుకునే క్రమంలో బీటీ రోడ్లు ధ్వంసమవుతున్నాయని, కేజ్‌వీల్‌ను ఉపయోగించేటప్పుడు వాటిని రైతులు వారి భూములు వద్ద ట్రాక్టర్లకు బిగించుకుని దున్నుకొట్టాలని సూచించారు. వాటిని రోడ్లపైకి తీసుకువచ్చి రోడ్లను ధ్వంసం చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు. కానిస్టేబుల్ చిరంజీవులు, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ల ఆవిష్కరణ

మోర్తాడ్, జనవరి 2: స్థానిక ఎమ్మార్సీ భవనంలో మంగళవారం పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ సూర్యప్రకాష్, ఎస్ఐ సురేష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో రాజేశ్వర్ ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అతిథులు కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మగ్గిడి శంకర్, ప్రవీణ్, ఉపాధ్యాయులు పఠాని గంగాధర్, రాములు, సంధ్యారాణి, స్వేత, సాగర్, సాయన్న, వెంకట్ నారాయణ, నరేష్, నవీన్, భాస్కర్, సాయన్న, గంగారాం పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో..

భీమ్‌గల్, జనవరి 2: భీమ్‌గల్ మండల కేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను మంగళవారం డీ.స్వామి ఆవిష్కరించారు. 2018 సంవత్సరానికిగానూ పీఆర్టీయూ క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం వద్ద ఆవిష్కరించి ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మురహరి, సత్యనారాయణ, గంగాధర్, రాజేంద్రప్రసాద్, డీ.శర్మ, దేవరాజ్, పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, శేఖర్, వినోద్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్, జనవరి 2: వేల్పూర్ మండల విద్యావనరుల క్యార్యాలయంలో మంగళవారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం (2018) క్యాలెండర్‌ను ఎంఈవో లింగమూర్తి, వైస్ ఎంపీపీ రేగుల్ల రాములు, సర్పంచ్ నీరడి భాగ్య ఆవిష్కరించారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల పనిదినాలు, సెలవులు, పండుగలను తెలియజేస్తూ ఈ క్యాలెండర్‌ను ముద్రించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయురా లు రేణుక, పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షు డు గంట అశోక్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌రె డ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.కాంతయ్య, ఉపాధ్యక్షుడు నర్సింహారావు, మండల, జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు సుభాషిణి, అంజలి, పోచయ్య, వినయ్‌కుమార్, గంగాధర్, విజయ్‌కుమార్, శ్రీధర్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'సమష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి'

బాల్కొండ, జనవరి 2: సమష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచులు అన్నారు. మంగళవారం బాల్కొండ, ముప్కాల్ మండలాల్లో ఆయా సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. బాల్కొండ మండలం చిట్టాపూర్, శ్రీరాంపూర్, కిసాన్‌నగర్, నాగాపూర్, ముప్కాల్ మండలం రెంజర్ల, వేంపల్లి, ముప్కాల్, గ్రామాల్లో నిర్వహించిన సభల్లో గ్రామంలో ఇదివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టే పనుల వివరాలను తెలిపారు. అందరి భాగస్వామ్యంతో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ, మురికి కాలువల పూడిక తీత, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేశారు. కొన్నిచోట్ల మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదని, ప్రభుత్వ లక్ష్యం మేరకు ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆయా సభల్లో సర్పంచులు తలారి నర్సు, మంతెన్న చిన్నయ్య, గంగామణి, రజిత, ముస్కు భూమేశ్వర్, కవిత, నార్ల అంజయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



చిట్టాపూర్ గ్రామసభలో అభివృద్ధి పనులను తెలుపుతున్న దృశ్యం

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

భీమ్‌గల్ రూరల్, జనవరి 2: మండలంలోని దేవన్‌పల్లి గ్రామంలో రత్తయ్య మృతిచెందడంతో మంగళవారం టీఆర్ఎస్ నాయకుడు, ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని ముత్యాల సునీల్‌రెడ్డి రత్తయ్య కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. తుక్కజి నాయర్, ఉపసర్పంచ్ కిషన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణకు టీకాలు

భీమ్‌గల్ రూరల్, జనవరి 2: మండలంలోని గోన్‌గొప్పుల గ్రామంలో సోమవారం పశువైద్యాధికారి లింగం గొర్రెలు, మేకలు, పశువులకు గాలికుంటు నివారణ ఉచిత టీకాలు వేశారు. మూగ జీవుల్లో ముఖ్యంగా గాలికుంటు వ్యాధి నివారణకు పశువుల పాకలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము నరేష్ తదితరులు పాల్గొన్నారు.

What do you do to start the slide show

Computer Awareness

1. Object Oriented Programming (OOP) is a _______philosophy:
a) Network b) Design
c) Data Type d) None of These

2. OOP uses a different set of programming languages than old procedural programming languages such as:
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:
a) Networks b) Modules
c) Data Slates d) None

4. Which among the following definitions are correct:
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. Which one among the following is incorrect about 'class':
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. ______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:
a) Object b) Inheritance
c) Class d) None of These

7. An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:
a) Object b) Interface
c) Package d) None of These

8. A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Programming Language:
a) Inheritance b) Object
c) Package d) None of These

9. SRP stands for:
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. OCP stands for:
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. LSP stands for:
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. DIP stands for:
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. ISP stands for:
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. OOP was practiced in the:
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. Full form of DOS:
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. DOS file names are restricted to:
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. OLE stands for:
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. Which shows the name of file:
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. Open, Print and Save display on:
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. Presentations made on:
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. Slides prepares in:
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. Full form of DBMS:
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. RDBMS means:
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. Full form of WWW:
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. Full form of IP:
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. PPP stands for:
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. URL is:
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. KVM stands for:
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. SAN refers to:
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. Full form of COMPUTER is:
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. COBOL is:
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. Ctrl + A is for:
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. Ctrl + S is for:
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. SIM means:
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. CPU is:
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. Cable TV network is example of:
a) MAN b) LAN
c) VAN d) None of These

39. RAM stands for:
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. ROM stands for:
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. Which device connects LAN to Internet :
a) HTML b) Bridge
c) Router d) None of These

42. Sending an E-mail is similar to:
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. What do you do to start the slide show:
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. To print the power point presentation, press:
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. Shortcut key for Subscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. Shortcut Key for Superscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. Shortcut Key for insert hyperlink in document is:
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. We can detect spelling and grammar error by:
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. Shortcut Key for font dialog box is:
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. Shortcut Key for Find and Replace dialog box is:
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసంబంధం ఉంటుంది
2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
3) మనో వైజ్ఞానికంగా తగినది
4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది

2. శీర్షికా పద్ధతిలో లోపం
1) విషయాలు ఎక్కువ కాలం గుర్తుండవు
2) ప్రాథమిక తరగతులకు అనుకూలం కాదు
3) మనో వైజ్ఞానికంగా తగినది కాదు
4) పైవన్నీ

3. ఏక కేంద్ర పద్ధతిలో లోపం
1) మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశపెడతారు
2) విద్యార్థికి విసుగు రావచ్చు
3) సమగ్ర జ్ఞానం, పూర్తి అవగాహన కలుగుతుంది
4) మనో వైజ్ఞానికంగా తగినది

4. శీర్షికా పద్ధతిలో లాభం?
1) విద్యార్థి మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశ పెడతారు
2) ఒక విషయంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది
3) మనో వైజ్ఞానికంగా తగినది
4) విషయాలు ఎక్కువ కాలం గుర్తు ఉండవు

5. హంటర్ స్కోరు కార్డులో గరిష్ఠ గణనలు దేనికి కేటాయించారు?
1) మనో వైజ్ఞానిక ఆధారాలు
2) అభ్యసన అనుభవాలు
3) భాషా శైలి 4) విజయ జ్ఞానం

6. పాఠ్యపుస్తకం యాంత్రిక లక్షణం కానిది?
1) చేతిలో పట్టుకుని వెళ్లే పరిమాణంలో ఉండాలి
2) వాడిన కాగితం నాణ్యంగా ఉండాలి
3) ఆకర్షణీయమైన అట్ట, బైండింగ్ ఉండాలి
4) అక్షరాలు చిన్నవిగా సూక్ష్మంగా ఉండాలి

7. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా నిర్మాణ సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలుపబడి ఉంటే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

8. కిందివాటిలో రచయిత లక్షణం?
1) మంచి విద్యార్హత, అనుభవం కలిగి ఉండాలి
2) విషయంపై పట్టు కలిగి ఉండాలి
3) మార్పులు చేర్పులు తెలుసుకొని ఉండాలి
4) పైవన్నీ

9. వస్తువులను సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలు వంటి కృత్యాల్లో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే జీవశాస్త్ర ప్రణాళికా సూత్రం?
1) ఉపయోగితా సూత్రం
2) సమైక్యతా సూత్రం
3) విద్యార్థి కేంద్రీకృత సూత్రం
4) విరామ సమయ సద్వినియోగ సూత్రం

10. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను కింది తరగతుల్లో, క్లిష్టమైన విషయాల్లో, పై తరగతుల్లో చెప్పే విధానంలో తయారు చేసిన పాఠ్య ప్రణాళికా పద్ధతి?
1) అంశాల పద్ధతి 2) యూనిట్ పద్ధతి
3) భావన పద్ధతి 4) ఏక కేంద్రక పద్ధతి

11. హంటర్ స్కోరు కార్డులో తక్కువ గణనలు దేనికి కేటాయించారు?
1) రచయిత విద్యాస్థాయి 2) వెల, యాంత్రిక లక్షణాలు
3) ఉపాధ్యాయుని సహకారం 4) 1, 3

12. హంటర్ స్కోరు కార్డులో భాషా శైలికి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 100 మార్కులు 2) 140 మార్కులు
3) 110 మార్కులు 4) 120 మార్కులు

13. హంటర్ స్కోరు కార్డులో మనో వైజ్ఞానిక ఆధారాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 1200 మార్కులు 2) 300 మార్కులు
3) 250 మార్కులు 4) 350 మార్కులు

14. హంటర్ స్కోరు కార్డులో వెల, యాంత్రిక లక్షణాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 100 మార్కులు 2) 150 మార్కులు
3) 200 మార్కులు 4) 50 మార్కులు

15. హంటర్ స్కోరు కార్డులో ఉపాధ్యాయుని సహకారానికి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 40 మార్కులు 2) 100 మార్కులు
3) 150 మార్కులు 4) 50 మార్కులు

16. సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?
1) చారిత్రక పద్ధతి 2) భావనల పద్ధతి
3) శాఖాంతర పద్ధతి 4) యూనిట్ పద్ధతి

17. శాస్త్ర సత్యాల ఆవిష్కరణలో మలుపులు, శాస్త్రవేత్తల కృషి ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి ద్వారా తెలుస్తుంది?
1) చారిత్రక 2) శీర్షిక
3) ఏక కేంద్ర 4) శాఖాంతర

18. శీర్షిక పద్ధతి ఏ సైకాలజీ సిద్ధాంతంపై ఆధారపడి తయారు చేశారు?
1) థార్న్‌డైక్ యత్నదోష సిద్ధాంతం
2) థార్న్‌డైక్ అభ్యసన సిద్ధాంతం
3) గెస్టాల్ట్ వాదం
4) బ్రూనర్ శిక్షణ సిద్ధాంతం

టిఆర్‌టి - 2017



19. జీవ పరిణామం అనే పాఠాన్ని 9వ తరగతిలో ప్రవేశపెట్టి అక్కడే పూర్తి చేశారు. అయితే అది ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏకకేంద్ర
3) రుతుక్రమ 4) సమైక్య పద్ధతి

20. మనం పీల్చే గాలి అనే పాఠాన్ని 3వ తరగతిలో ప్రవేశపెట్టి 4, 5, 6, 7 తరగతుల్లో చేశారు? అయితే అది ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏక కేంద్ర
3) రుతు క్రమ 4) సమైక్య

21. కన్ను పనిచేసే విధానాన్ని, కెమెరా పనిచేసే విధానంతో పోల్చి చెప్పడం ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏక కేంద్రక
3) రుతు క్రమ 4) సమైక్య

22. విద్యార్థుల్లో వివిధ ప్రక్రియా నైపుణ్యాలను పెంపొందింపచేసే పద్ధతి?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

23. విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశాల్లో ముఖ్యమైనది 'శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం'. దీనిని పెంపొందింప చేసే పద్ధతి ఏది?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

24. విద్యార్థిని అన్వేషకుడి స్థానంలో ఉంచి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

25. COPES ముఖ్య ఉద్దేశం?
1) విద్యార్థి ప్రక్రియలో శిక్షణ ఇవ్వడం
2) మౌళిక భావనలను పెంపొందించడం
3) 1, 3 4) విద్యార్థి జ్ఞానాన్ని అందించడం

26. విషయానికి ప్రాధాన్యం ఇవ్వని పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక పద్ధతి 2) ఏక కేంద్రక పద్ధతి
3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి

27. కరేల్ అనేది ఏ భాషకు చెందిన పదం?
1) లాటిన్ 2) గ్రీక్
3) ఫ్రెంచ్ 4) ఆంగ్లం

28. పాఠ్య ప్రణాళిక... విషయం, వనరులు, సామగ్రి, బోధన పద్ధతులు కలిగిన ఒక సంపూర్ణ ఛాయా సామర్థ్యం అని అన్నది?
1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్(1960)
2) వెన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
4) స్పియర్స్

29. ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?
1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
2) వెన్నింగ్ హామ్
3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్

30 'పాఠ్య పుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం' అని అన్నది?
1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
3) కొఠారి కమిషన్ 4) వాగేల్

31. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరికులమ్ అని అన్నది?
1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
2) కన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
4) స్పియర్స్

32. పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావాన్నే దృష్టిలోకి తీసుకోవాలి అని అన్నది?
1) హిరస్ట్, పీటర్స్ 2) కన్నింగ్ హామ్
3) జాకబ్ సన్ 4) ఎడ్వర్ట్ విక్టర్

33. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌళిక అంశాలను పేర్కొన్నది?
1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాతీయ విద్యా విధానం-1986
4) ఈశ్వరీభాయి పటేల్ కమిటీ-1977

34. జాతీయ విద్యా విధానం(1986) ప్రకారం పాఠ్య ప్రణాళికలో 10 మౌళిక అంశాల్లో లేని విషయం?
1) పరిసరాల పరిరక్షణ 2) శాస్త్రీయ దృక్పథం
3) సామాజిక వనరుల సద్వినియోగం
4) చిన్న కుటుంబ భావన

35. 1986 జాతీయ విద్యా విధానం సూచన మేరకు దేశ, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంతెంత శాతం ఉండాలి?
1) 80, 20 2) 20, 80
3) 70, 30 4) 50, 50

36. ఉత్తమ పాఠ్యగ్రంథ రచయితకు సంబంధిత సబ్జెక్టును బోధించడంలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?
1) 3 2) 5 3) 7 4) 10

37. విద్యా ప్రణాళిక శిశు కేంద్రీకృతంగా ఉండాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తేవాలని సూచించింది?
1) కొఠారి కమిషన్
2) మాధ్యమిక విద్యా కమిషన్
3) జాతీయ విద్యా విధానం-1986
4) ఈశ్వరీ భాయి పటేల్ కమిటీ

38. చేయడం ద్వారా నేర్చుకోవడం అనే సూత్రానికి పాఠ్య ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వడం?
1) కృత్య కేంద్రీకృత సూత్రం
2) సమైక్యతా సూత్రం
3) అనుభవ సామర్థ్యం సూత్రం
4) వ్యవస్థీకరణ సూత్రం

39. సమాజ సంప్రదాయాలను, సంస్కృతిని పరీక్షించి తరవాత తరానికి అందించే విధంగా పాఠ్యప్రణాళిక ఉండటం?
1) దూరదృష్టి సూత్రం 2) వ్యవస్థీకరణ సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) సృజనాత్మక సూత్రం

40. ప్రాథమిక ప్రణాళిక భావి జీవితానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం అనేది?
1) అనుభవ సామర్థ్య సూత్రం
2) వ్యవస్థీకరణ సూత్రం
3) దూరదృష్టి సూత్రం
4) పరిరక్షణ సూత్రం



ఎ.వెంకటస్వామి
సీనియర్ ఫ్యాకల్టీ

41. ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక, ఉన్నతస్థాయి వరకు తగిన క్రమ సంధానాన్ని ఏర్పరుస్తూ పాఠ్యప్రణాళిక విషయాల కూర్పు, క్రమం ఉండటం?
1) వ్యవస్థీకరణ సూత్రం
2) అనుభవ సామర్థ్య సూత్రం
3) మార్పునకు అనువుగా ఉండటం
4) ఏదీ కాదు

42. వరుసగా కొన్ని సంవత్సరాలు ఒకే పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసే పద్ధతులు?
1) శీర్షిక విధానం 2) ఏక కేంద్ర పద్ధతి
3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియా పద్ధతి

43. 1962-68 అమెరికా అమలు చేసిన (SAPA) Science A Process Approach ఏ పద్ధతికి ఉదాహరణ?
1) ఏక కేంద్ర 2) చారిత్రక
3) ప్రక్రియ 4) శీర్షిక

44.అమెరికాలో ప్రవేశపెట్టిన(1969)లో COPES ఏ పద్ధతికి ఆధారం?
1) ప్రక్రియ పద్ధతి 2) భావన పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) సమైక్య పద్ధతి

45. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, కచ్చితంగా జరగడానికి తోడ్పడే పద్ధతి?
1) ప్రక్రియ పద్ధతి 2) భావనా పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) శాఖాంతర పద్ధతి

46. గాంధీజీ ప్రతిపాదించిన బేసిక్ విధానంలోని మూల సూత్రం సహ సంబంధం ఆధారంగా రూపొందించిన పద్ధతి?
1) ఏక కేంద్ర పద్ధతి 2) భావన పద్ధతి
3) శాఖాంతర పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి

47. ఏ అంశాన్ని తెలుసుకోకపోతే మరొక అంశం సరిగా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదో, ఆ అంశాన్నే మొదట చేర్చి దాని జ్ఞానం ఆధారంతో నేర్చుకోదగిన అంశాన్నే తరవాత అమర్చడం?
1) భావన పద్ధతి 2) ఏక కేంద్ర పద్ధతి
3) తార్కి పద్ధతి 4) చారిత్రక పద్ధతి

48. సరళం నుంచి సంక్లిష్టానికి, తెలిసిన విషయాన్నుంచి తెలియని విషయానికి మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు అమర్చే పద్ధతి?
1) భావన పద్ధతి 2) తార్కిక పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) చారిత్రక పద్ధతి

49. రుతువులను, మాసాలను అనుసరించే, ఆయా కాలాల్లో అప్పుడు లభించే వృక్ష, జంతు, జాలాలు వాటి జీవన క్రియల ఆధారంగా పాఠ్య ప్రణాళికను తయారు చేసే పద్ధతి?
1) తార్కిక క్రమ పద్ధతి 2) చారిత్రక పద్ధతి
3) భావన పద్ధతి 4) రుతుక్రమ పద్ధతి

50. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌళిక బోధనోపకరణం, మొత్తం తరగతికి ఉపయోగపడుతుంది అని అన్నది?
1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
3) కొఠారి కమిషన్ 4) వాగేల్

సమాధానాలు

1) 3	12) 3	23) 2	34) 3	45) 1
2) 4	13) 2	24) 2	35) 1	46) 2
3) 2	14) 1	25) 2	36) 2	47) 3
4) 2	15) 4	26) 4	37) 3	48) 2
5) 1	16) 3	27) 1	38) 1	49) 4
6) 4	17) 1	28) 1	39) 3	50) 1
7) 3	18) 3	29) 4	40) 3	
8) 4	19) 1	30) 2	41) 1	
9) 4	20) 2	31) 2	42) 2	
10) 4	21) 4	32) 3	43) 3	
11) 4	22) 2	33) 3	44) 2	

సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణను మార్చిలోగా పూర్తిచేయాలి

● ఖర్చు వివరాలను పంపించాలి : రాష్ట్ర నీటి పారుదలశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జోషి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులు

నిజామాబాద్ అర్బన్, జనవరి 2: జిల్లాలో చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ మార్చిలోగా పూర్తిచేసి అయ్యే ఖర్చు వివరాలను పంపించాలని రాష్ట్ర నీటి పారుదలశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జోషి మంగళవారం కలెక్టర్‌లను ఆదేశించారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌లతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ కోసం మంజూరు చేసిన నిధులు, ఖర్చు అయిన వివరాలు, మార్చి వరకు అవసరమైన నిధుల వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. రెండు రోజుల్లో వివరాలను పంపించాలని ఆదేశించారు. ఖర్చు అయిన వెంటనే యూసీల వివరాలను పంపించాలన్నారు. ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీలో భాగంగా 20, 21తో పాటు మంచిప్ప ప్రాజెక్టు భూ సేకరణ కోసం 15కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు. 294 ఎకరాల భూ సేకరణ జరగాల్సి ఉందని ఆయన తెలిపారు. ఈ వీసీలో ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు

కోనాసముందర్ విద్యార్థిని ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

కమ్మర్‌పల్లి, జనవరి 2 : మండలంలోని కోనాసముందర్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మలావత్ అఖిల రాష్ట్రస్థాయి మహిళ(సీనియర్) ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయడు మనోహర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న మంగళవారం తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని నాగారం స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి మహిళ(సీనియర్) ఫుట్‌బాల్ పోటీల్లో అఖిల అసమాన ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. అఖిల ఈ నెల 9 నుంచి 12 వరకు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అఖిలను శాలువా, మెమొంటోతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, మహేశ్వర్, రమేష్, విష్ణువర్ధన్, విమల తదితరులు పాల్గొన్నారు.

టీటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నిజామాబాద్ అర్బన్, జనవరి 2: తెలంగాణ టీచర్స్ యూనియన్ నూతన సంవత్సర టేబుల్, వాల్ క్యాలెండర్‌ను మంగళవారం జిల్లా విద్యా శాఖ అధికారి నాంపల్లి రాజేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పంపరి ప్రవీణ్‌కుమార్, సోహైల్ పర్వేజ్ పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుల నిరసన



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు



కలెక్టరేట్ వద్ద నిరసన

- నేషనల్ మెడికల్ కౌన్సిల్ బిల్లు వద్దంటూ నగరంలో ర్యాలీ
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నిజామాబాద్ అర్బన్, జనవరి 2: ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ దేశవ్యాప్త నిరసనలో భాగంగా జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కౌలయ్య, ప్రధాన కార్యదర్శి కె.భూమారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలో డాక్టర్‌లు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల నుంచి బస్టాండ్ మీదుగా డాక్టర్‌లు ర్యాలీగా కలెక్టరేట్‌కు వచ్చారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపిన డాక్టర్‌లు ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కౌలయ్య, డాక్టర్ భూమారెడ్డిలు మాట్లాడుతూ లోక్‌సభలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ బిల్లు ప్రవేశపెట్టవద్దన్నారు. ఈ బిల్లు వల్ల 60శాతం ఎంబీబీఎస్ సీట్లు మేనేజ్‌మెంట్ కంట్రోల్‌లో ఉండి ఫీజులు ఇష్టారీతిగా పెంచుతారని, ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎగ్జిట్ ఎగ్జామ్‌కు ఉంటుందన్నారు. ఒక సంవత్సరం శిక్షన తర్వాత బ్రిడ్జి డాక్టర్లు ఆయుర్వేదిక్, హోమియోపతి వైద్యులుగా నియమించబడడం వల్ల వైద్యవృత్తి క్షీణిస్తుందన్నారు. మెడికల్ కౌన్సిల్‌లోకి నాన్-మెడికల్ పర్సన్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వెంటనే నేషనల్ మెడికల్ కౌన్సిల్ బిల్లును విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు మధుసూధన్, వినోద్‌కుమార్, సూరి, బాపురెడ్డి, సుభాష్, అజ్జ శ్రీనివాస్, హరిప్రసాద్, వెంకటరమణ, సురేష్‌కుమార్, లావణ్య, విశాల్ పాల్గొన్నారు.

'శ్మశాన వాటిక స్థలంలో కల్లుదుకాణం అనుమతించొద్దు'

ఇందూరు జనవరి 2: శ్మశాన వాటిక సమీపంలో కల్లు దుకాణం అనుమతించవద్దని సోమవారం తెలంగాణ మాల మహానాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. మాల మహానాడు సంఘ ప్రతినిధులు నగరపాలక సంస్థ కమిషనర్ జాన్‌సాంసన్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. నగరంలోని మాలల శ్మశాన వాటిక స్థలం సమీపంలో కల్లు దుకాణ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. శ్మశాన వాటికలో అందరి సహకారంతో స్నానాల గదులు, నీటి సదుపాయం కోసం కృషి చేస్తున్నామన్నారు. అంత్యక్రియలకు వచ్చే వారికి, ఈ మార్గం గుండా నడిచి వెళ్లే వారికి కల్లు దుకాణంతో ఇబ్బందులు కలుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పుట్ట బాలయ్య, సుంకరి పోశెట్టి పాల్గొన్నారు.

నేడు మైనార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

నిజామాబాద్ అర్బన్, జనవరి 2: మైనార్టీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జిల్లా మైనార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా మైనార్టీ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు సుమీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30గంటలకు కాంగ్రెస్ భవన్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నాకు రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ మహ్మద్‌ఖాజా ఫక్రుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

ఆదర్శ పాఠశాలల టెండర్ల తేదీ పొడిగింపు

నిజామాబాద్ అర్బన్, జనవరి2: జిల్లాలోని 9 ఆదర్శ పాఠశాలల్లో వొకేషనల్ ఎడ్యూకేషన్ ల్యాబ్‌ల ప్రారంభం కొరకు టూల్స్, ఎక్విప్‌మెంట్ టెండర్‌ల తేదిని డిసెంబర్ 28 నుంచి జనవరి 9వ తేదీకి పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ వేసే ఏజెన్సీలు 9వ తేదీ 5 గంటలలోగా టెండర్లు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు.

మాజీ కౌన్సిలర్‌ను పరామర్శించిన బీజేపీ నాయకులు

ఇందూరు, జనవరి 2: ఇటీవల భర్త వియోగం పొందిన మాజీ కౌన్సిలర్ బీజేపీ మహిళా మోర్చ నాయకురాలు లీలాను సోమవారం బీజేపీ నాయకులు పరామర్శించారు. నగరంలోని నాందేవ్‌వాడలో గల ఆమె నివాసానికి వెళ్లి కుటుంబానికి తమ ప్రఘాట సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టక్కర్ హన్మంత్ రెడ్డి, లోక భూపతిరెడ్డి, పుప్పాల శివరాజ్, తదితరులు ఉన్నారు.


పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బండి అభిలాష్



మాట్లాడుతున్న బండి అభిలాష్

పెద్దబజార్, జనవరి 2: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు బండి అభిలాష్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని పెద్దబజార్‌లో గల సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 అక్టోబర్ 26న భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందన్నారు. ఈ తీర్పును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. కనీసం ప్రయత్నాలు కూడా చేయడంలేదన్నారు. అందుకని అన్ని వర్గాల కార్మికులకు సుప్రీంకోర్టు గైర్ లైన్స్ పాటిస్తే లాభం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న బీడి కార్మికులు భవన నిర్మాణం కార్మికులు అన్ని వర్గాల కార్మికులు సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఎస్‌కే అల్లాస్, శివయ్య, స్వామి, శివరాజ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

'బ్యాంక్ మిత్ర ద్వారా ఇంటి వద్దకే బ్యాంకు సేవలు'

పెద్దబజార్, జనవరి 2: బ్యాంకుమిత్ర ద్వారా ఇంటి వద్దకే బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటాయని ఆంధ్రాబ్యాంక్ డీజీఎం పీవీవీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం నగరంలోని పెద్దబజార్‌లో గల ఆంధ్రా బ్యాంక్ బ్రాంచ్ ఇంటి వద్దకే బ్యాంకు సేవలు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదుపాయం వృద్ధులకు, దివ్యాంగులకు మాత్రమే అందించబడుతుందన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ అప్పారావు, బ్యాంక్ మిత్ర ఫెసిలిటర్ రాజేశ్వర్, గ్రామీణ అభివృద్ధి మేనేజర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

నేడు సాందీపని డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

నిజామాబాద్ అర్బన్, జనవరి 2: బీఏ, బీకాం, బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు బుధవారం కామారెడ్డిలోని సాందీపని డిగ్రీ కళాశాల, కామారెడడ్డి క్యాంపస్ ప్లేస్‌మెంట్ నిర్వహించనున్నట్టు కళాశాల నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

నిజామాబాద్ కల్చరల్, జనవరి2: నగరంలోని ఎల్లమ్మగుట్టలో గల ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రోచ్చరణలు పఠిస్తూ అమ్మవారికి పంచామృత అభిషేకం చేశారు. అమ్మవారికి పుష్పార్చన, విశేష అర్చనలు జరిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయంలో ఏర్పాటు చేసిన స్టోర్ రూంను ప్రారంభించాంరు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పంచరెడ్డి ఎర్రన్న, ప్రధాన కార్యదర్శి దొంతుల గంగాధర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, బీజేపి నాయకులు దేవేంధర్‌రెడ్డి, న్యాలం రాజు, రవి, భరత్‌భూషన్, ఆకుల శ్రీనివాస్, నాగోల్ల లక్ష్మినారాయణకుమార్, నరేష్, పోలీసు శ్రీను, యెండల సురేష్, విజయ్, భక్తులు పాల్గొన్నారు.

ఆలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

నిజామాబాద్‌కల్చరల్, జనవరి2: నగరంలోని ఆలయాల్లో పౌర్ణమిని పురస్కరించుకని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లోని మూల విరాఠ్‌లకు శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకాలను జరిపారు. ఉదయాన్నే ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, పౌర్ణమి హోమాలను జరిపారు. పలు చోట్ల జరిగిన అన్నదానంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. నగరంలోని సాయిహనుమాన్ దేవాలయం, ఆర్యనగర్‌లోని సత్యనారాయణస్వామి దేవాలయం, హమాల్‌వాడి సాయిదేవాలయం, ముబారక్‌నగర్‌లోని సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు సామూహిక సత్యనారాయణ వ్రతాలు వైభవంగా జరిగాయి.

బీవీఎం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వారోత్సవాలు

సుభాష్‌నగర్, జనవరి 2: జనవరి 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు సావిత్రిబాయి పూలే 187 జయంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బీవీఎం జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో భారీ ఎత్తున ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళల స్వాతంత్రం మరియూ సాధికారిత మహిళ అభివృద్దే దేశాభివృద్ధి అనే అంశాలను విద్యార్థినుల్లో బలంగా తీసుకెళ్ళి సావిత్రిబాయి పూలే వారసత్వాన్ని నిర్మిస్తానని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్‌కు క్షీరాభిషేకం

సుభాష్‌నగర్, జనవరి 2: విద్యుత్ ఉద్యోగులకు ప్రత్యేకం ఇంక్రిమెంట్‌లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. మంగళవారం నగరంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌వీకేఎస్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల పక్షపాతి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు 24గంటల విద్యుత్‌ను సరఫరా చేయుటకు కృషి చేసిన విద్యుత్ ఉద్యోగులకు ప్రతిఫలంగా ఇంక్రిమెంట్‌లు ఇవ్వడం తమ శ్రమను గుర్తించినట్లు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రభాకర్, ముక్తర్, టీఆర్‌వీకేఎస్ నాయకులు శివాజీ గణేషణ్, రాజేందర్, మల్లికార్జున్, రాములు, రమేష్, శ్రీనివాస్, లక్ష్మణ్, పద్మ, స్వప్న, రాజేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన బాజిరెడ్డి



నిజామాబాద్ రూరల్, జనవరి 2: నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి ప్రగతి భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కార్పొరేట్‌కు దీటుగా వైద్య సేవలు

» సర్వాంగ సుందరంగా డిచ్‌పల్లి ఆసుపత్రి ముస్తాబు



డిచ్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఇదే..



ఏర్పాటు చేసిన బోర్డు

డిచ్‌పల్లి, జనవరి 2: ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా 24 గంటల పాటు వైద్య సేవలు అందిస్తూ అందరి మన్ననలను చూరగొంటున్న డిచ్‌పల్లి సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోగులు నిత్యం క్యూ కడుతున్నారు. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా 30 పడకల ఆసుపత్రిలో కావాల్సిన వైద్య సేవలను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, కలెక్టర్ రవీందర్‌రెడ్డి, డీఎంహెచ్‌వో వెంకట్, డిప్యూటీ డీఎంహెచ్‌వో రాథోడ్ తుకా రాం సహకారాలతో ఆసుపత్రిని సర్వాంగ సుందరంగా వైద్య సిబ్బంది తీర్చిదిద్దుతున్నారు. అంతే కాకుండా ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనే డిచ్‌పల్లి ఆసుపత్రికి కాయకల్ప అవార్డు రానుంది. ఇందుకోసం ఇటీవలే ఢిల్లీ నుంచి నేషనల్ హెల్త్ మిషన్ టీమ్ సందర్శించింది. ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించడంతో రోగులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారు. 2017-18 సంవత్సరానికి రానున్న కాయకల్ప అవార్డు రాష్ట్రం తరపున డిచ్‌పల్లిని ఎంపిక చేయడం గమనించదగ్గ విషయం. ఇప్పటికే ఆసుపత్రిలో సర్జరీల కోసం హైదరాబాద్, మేడ్చల్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్ ప్రాంతాల నుంచి ఆపరేషన్ల కోసం తరలివస్తున్నారు. రోజుకు ఈ ఆసుపత్రిలో పది నుంచి పదిహేను వరకు ఆపరేషన్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఆసుపత్రిలో గడిచిన 75 రోజుల కాలంలో 150 కేసీఆర్ కిట్లు ఆపరేషన్లు చేసుకున్న వారికి అందించారంటే ఆపరేషన్లు ఏ విధంగా జరుగుతున్నాయో ఇట్టే ఊహించు కోవచ్చు. ఈ ఆసుపత్రిలో ఎక్కడ చూసినా పచ్చదనం, పరిశుభ్రత, అందమైన చెట్లు ఆకట్టుకునే విధంగా బోర్డులు, ప్రైవేటు ఆసుపత్రులను తలదన్నే విధంగా ఔట్‌పేషెంట్ విభాగం, పురుషుల ఓపీ గది, స్త్రీల ఓపీ గది, టీకా మందుల శుభ్ర పరిచే గది, పట్టీలు కట్టే గది, మందులు ఇచ్చుగది, స్త్రీ నిపుణురాలి గది, కార్యాలయం గది, పళ్ల వైద్యులు, స్త్రీలు, పురుషుల మూత్రశాల, ప్రయోగశాల గదుల వివరాలను తెలుపుతూ నోటీస్ బోర్డులను ఏర్పాటుచేశారు. ఈ ఆసుపత్రిలో పేదలకు వైద్య సేవలు అందించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది చర్యలు తీసు కుంటున్నారు. జిల్లాలోనే డిచ్‌పల్లి, బాల్కొండ, నవీపేట మండలాల్లో సామాజిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసినా మెరుగైన వైద్య సేవలు డిచ్‌పల్లిలో అందిస్తున్నారు.

ఇంటర్వ్యూ

డిచ్‌పల్లి ఆసుపత్రిలో వారానికి 25 ఆపరేషన్లు



డాక్టర్ భానుప్రకాష్,
ప్రభుత్వ ఆసుపత్రి, డిచ్‌పల్లి

ఆంధ్రజ్యోతి: వారానికి ఎన్ని ఆపరేషన్లు చేస్తున్నారు?

డాక్టర్: డిచ్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వారానికి 20 నుంచి 25 ఆపరేషన్లు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: సిబ్బంది కొరతను ఎలా అధిగమిస్తున్నారు?

డాక్టర్: సిబ్బంది కొరత విషయాన్ని ఇప్పటికే కలెక్టర్ రవీందర్‌రెడ్డి, డీఎంహెచ్‌వో వెంకట్‌లకు తెలియజేశాం. ఇప్పటికే ఆసుపత్రిలో కావాల్సిన సిబ్బందిలో మెయిల్ స్టాఫ్‌నర్స్, ఇద్దరు అటెండర్లు, ఇద్దరు వార్డుబాయ్‌లు, ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, ఇద్దరు సిస్టర్‌లు అవసరం ఉంది.

ఆంధ్రజ్యోతి: ఎంత మంది వాచ్‌మెన్‌లు ఉన్నారు?

డాక్టర్: ఆసుపత్రిలో ఇద్దరు వాచ్‌మెన్‌లు మాత్రమే ఉన్నారు. అదనంగా మరో నలుగురిని తాము వేతనాలు ఇచ్చి నియమించుకున్నాం. ప్రభుత్వం వెంటనే ఆసుపత్రిలో కావాల్సిన సౌకర్యాలను మెరుగుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆంధ్రజ్యోతి: రోజుకు సిబ్బంది ఎన్ని గంటలు పనిచేస్తున్నారు?

డాక్టర్: ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకే వైద్యులు వైద్య సేవలు అందించాల్సి ఉండగా తాము మాత్రం సేవా ధృక్పథంతో సాయంత్రం 4గంటల వరకు విధులు నిర్వహిస్తున్నాం. ఆది వారం సైతం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విధులు నిర్వహించేందుకు సంతోషంగా ముందుకు వస్తున్నాం. - డిచ్‌పల్లి

కేశారంలో ఇల్లు దగ్ధం

ధర్పల్లి, జనవరి2: కేశారం గ్రామంలో నివాసపు ఇళ్ళు మంగళవారం దగ్ధమైంది సంఘటనా స్థలాన్ని తహశీల్దార్ రమేష్, ఆర్‌ఐ శ్రీనివాస్‌తో సందర్శించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించినట్లు వారు పేర్కొన్నారు. ఆస్తి నష్టాన్ని అంచనా వేశారు. ఇంట్లో గల విలువైన వస్తువులన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. కట్టుబట్టలతో బాధిత కుటుంబం వీధిన పడింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

ఇందల్వాయిలో రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌ను నిలపాలి

• మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగేష్‌రెడ్డి డిమాండ్



మాట్లాడుతున్న నగేష్‌రెడ్డి

డిచ్‌పల్లి, జనవరి2: నిజామాబాద్ ఎంపీ కవిత ఇందల్వాయి మండలకేంద్రంలో తిరుపతికి వెళ్లే రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు నిలిపేవిధంగా ప్రత్యేక చొరవ చూపాలని రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలును ఇందల్‌వాయిలో నిలపడం వల్ల ఇందల్‌వాయి, ధర్పల్లి, సిరికొండ, భీమ్‌గల్ మండలాల ప్రజానీకానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఇందల్‌వాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ కవిత నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వరకు రైల్వే డబుల్ లైన్ వేయించాలని ఈ లైన్‌ద్వారా జిల్లా ప్రజానీకానికి ఎంతో ఉపయోగకరమన్నారు. రూరల్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే భవనం నిజామాబాద్‌లో నిర్మించడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని నియోజకవర్గంలో డిచ్‌పల్లిలో గాని, ఇందల్‌వాయిలో గాని ఆ భవనం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా పసుపు పండించిన రైతులకు మద్దతు ధర లేక దళారులకు రైతులు విక్రయించు కుంటున్నారని పసుపు పండించిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఆయన వెంట పార్టీ ప్రతినిధులు గంగాధర్, రాజునాయక్, నవీన్ గౌడ్, తదితరులు ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండేలా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించాలి

• ఎమ్మెల్సీ భూపతిరెడ్డి వర్గీయుల డిమాండ్

జక్రాన్‌పల్లి, జనవరి 2: రూరల్ నియోజకవర్గంలో డిచ్‌పల్లి లేదా మరో చోట ఆయిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించాలని ఎమ్మెల్సీ భూపతిరెడ్డి వర్గీయులు డిమాండ్ చేశారు. మంగళవారం పడకల్ తండాలో రూరల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో డిచ్‌పల్లి మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, కిషన్ నాయక్ మాట్లాడారు. ప్రస్తుతం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిజామాబాద్‌లో నిర్మించడం వలన ప్రజలకు దూరంగా ఉంటుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా డిచ్‌పల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో ధర్పల్లి, కేశారం సర్పంచ్‌లు కర్క గంగారెడ్డి, రాజు, నాయకులు ప్రసాద్, గంగాధర్‌గౌడ్, మోహన్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూపతిరెడ్డి వర్గీయులు

భూ ప్రక్షాళన సర్వేపై లక్ష్మాపూర్‌లో గ్రామసభ

జక్రాన్‌పల్లి, జనవరి2: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో మంగళవారం భూ ప్రక్షాళన సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఇప్పటి వరకు నిర్వహించిన భూ ప్రక్షాళన సర్వే వివరాలను గ్రామ సభలో చదివి వినిపించారు. అనంతరం రైతులకు భూ ప్రక్షాళన సర్వే ధ్రువపత్రాలను తహశీల్దార్ రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవిత, ఎంపీటీసీ సవిత, నాయకులు నర్సయ్య, కైలాస్‌నాయక్, రైతులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నిజామాబాద్ రూరల్, జనవరి2: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్సీ భూపతిరెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం ఎమ్మెల్సీ నివాసంలో నిజామాబాద్ రూరల్ మండలానికి చెందిన మల్కాపూర్ తండాతో పాటు మోపాల్ మండలం మంచిప్ప వాసులకు లక్షా 57వేలు చెక్కులను పంపిణీ చేశారు. ఎ.భారతికి 22000, జి.పుల్లారెడ్డికి లక్షా 35వేల చెక్కును, కె.మోతికి 22500ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరి, సర్పంచ్‌లు నాగయ్య, మోహన్, పొల్దా మీన జనార్ధన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జక్రాన్‌పల్లి, జనవరి 2: మండలంలోని నారాయణపేట్, లక్ష్మాపూర్‌లో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్య అధికారిణి శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

స్కౌట్స్‌శిక్షణకు సిరికొండ విద్యార్థుల ఎంపిక

సిరికొండ, డిచ్‌పల్లి 2 : ఈ నెల 3 నుంచి 7వరకు జరిగిన రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరానికి సిరికొండ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో ప్రకృతి వైపరీత్యాల నిర్వహణపై జరుగు శిక్షణ శిబిరంలో ఎనిమిది మంది స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులు పాల్గొంటారు. ఇటీవల తృతీయ సోపాన్ పూర్తిచేసిన పాఠశాలకు చెందిన ప్రవీణ్, సూరజ్, శ్రీకాంత్, ముజామిల్, వినయ్, సాయిక్రాంతి, రహూల్, రాములు, ఈ శిబిరానికి ఎంపికయినట్లు సత్యాశోధక్ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు నర్సయ్య చెప్పారు.

ఇస్లాంపురలో సిమెంట్ రోడ్డు పనులకు భూమిపూజ

డిచ్‌పల్లి, జనవరి 2: శాసనమండలి సభ్యుడు డాక్టర్ భూపతిరెడ్డి సీడీపీ నిధుల ద్వారా మంజూరు చేసిన 5లక్షల సిమెంట్ రోడ్డు పనులను మండలకేంద్రంలోని ఇస్లాంపూర కాలనీలో టీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ షాదుల్లా, సర్పంచ్ అంజయ్యతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా షాదుల్ల మాట్లాడుతూ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి గ్రామాల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హైమద్ పాషా, మహ్మూద్, బషీర్, బాబా, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

'తాగునీటి సమస్య తీర్చాలి'

డిచ్‌పల్లి, జనవరి2: మండలకేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత యేడాదిగా విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇక్కట్లు పడుతున్న అధికారులు మాత్రం సమస్య పరిష్కారానికి చొరవ చూపడంలేదని ఉర్దూ మీడియం పాఠశాలలో తక్షణం తాగునీటి సమస్యను పరిష్కరించాలని నడిపల్లి సర్పంచ్ అంజయ్యకు పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంతో పాటు మూత్రశాలలకు వెళ్లేందుకు నీరులేక విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు వరుణ్, విజయ్, గణేష్, తదితరులు ఉన్నారు.

ఏకాగ్రతతోనే ఉత్తమ ఫలితాలు

• మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ విశాల్

ధర్పల్లి, జనవరి2: విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ విశాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల హంసవాహిని విద్యాలయంలో విద్యార్థులతో ముఖా ముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రత ఉంటేనే విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెంపొందుతుందన్నారు. విద్యార్థులు ఎలా చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారో వివరించారు. ఆత్మస్థైర్యాన్ని ఎపుడు కోల్పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్రవంతి, చక్రవర్తి, మాన్ సింగ్, రవి, రాజేశ్వర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ విశాల్

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్

బోధన్, జనవరి 2: పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను మంగళవారం సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు. తన కార్యాలయంలో క్యాలెండర్, డైరీని ఆమె ఆవిష్కరించారు. పీఆర్టీయూ నేతలు ఎంబెల్లి శంకర్, ఖైరాన్, లలిత, శ్రీనివాస్‌రెడ్డి, వీరప్ప, ఖుర్షీద్ పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్

ఇంటర్వ్యూ

హరితహారంలో మూడు లక్షల 37వేల మొక్కలు నాటాం


సురేష్, ఏపీవో, ఎడపల్లి

ఆంధ్రజ్యోతి: ఉపాధి హామీ పథకంలో మండలంలో ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారు. మీరు సక్రమంగా విధులకు హాజరుకావటంలేదని ఆరోపణ?

ఏపీవో: ఎడపల్లి ఉపాధి కార్యాలయంలో 13 క్షేత్రస్థాయి, 4 సాంకేతిక స్థాయి, ఇద్దరు ఆపరేటర్లకు ఒక్కరితోపాటు ఏపీవోగా నేను విధులు నిర్వహిస్తున్నా. నిత్యం విధులకు హాజరవుతున్నా. ఏదైనా జిల్లాస్థాయి సమవేశం ఉంటే తప్ప.

ఆంధ్రజ్యోతి: హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు. ఎన్ని ఉన్నాయి. వాటిని ఈ వేసవిలో ఎలా పరిరక్షిస్తారు?

ఏపీవో: గడిచిన హరితహారం కార్యక్రమంలో 3లక్షల37వేల మొక్కలు నాటాం. వాటిలో 75శాతం ఉన్నాయి. ఈ వేసవిలో వాటిపర్యవేక్షణపై ప్రత్యేక ప్రణాళికతో నీటి వసతి ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఈ సీజన్‌లో ఉపాధి హామీ పథకం ద్వారా ఏయే పనులు చేపడుతారు?

ఏపీవో: కుర్నాపల్లి, ఠాణాకలాన్, జానకంపేట గ్రామాల ఆటవీభూములలో కందకాలు తవ్వించడంతోపాటు, రైతుల పంటకాలువను తీయించడం, ఇతర వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు నిర్వహిస్తాం.

-ఎడపల్లి

గోవిందాపూర్ కాలనీలో కష్టాలు తీరేదెన్నడో.. ?

ఎడపల్లి, జనవరి 2: ఆ కాలనీ ఏర్పడి సూమారు ఐదేళ్లకుపై కావస్తోంది. నేటికీ కనీస మౌలిక వసతులు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ఒడ్డేపల్లి వెళ్లే రోడ్డులో వెలసిన గోవిందాపూర్ కాలనీలో సూమారు 100కుపైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. వీటిలో కొన్ని ఇళ్లు పూర్తికాగా మరికొన్ని ఇళ్లు నిర్మాణదశలో, ఇంకొన్ని ప్రభుత్వ బిల్లులేక ఆగిపోయాయి. అయితే ఈ కాలనీలోకి వెళ్లేందుకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవటంతోపాటు మురికినీరు రోడ్డుపైనే పారుతు కాలనీ ప్రజలను అనారోగాలకు గురిచేస్తోంది. దీంతోపాటు రెండేళ్లక్రితం కాలనీలో నిర్మించిన తాగునీటి ట్యాంకుకు పైపులైన్ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో కాలనీ ప్రజలకు సింగిల్ ఫేజ్ మోటారు నీరే దిక్కవుతోంది. మంచీనీరు లేక ఉన్న మోటారు నీటినే కాలనీప్రజలు తాగడానికి, వాడుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అలాగే కాలనీ మధ్య పెరిగిన పిచ్చిమొక్కలతో రాత్రివేళలో ఇళ్లలోకి విషపురుగులు వస్తున్నాయని, తాము రాత్రి సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవనం సాగిస్తున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు. ఈవిషయమ్మై పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రమీలను వివరణ కోరగా తాగునీటి ట్యాంకుకు గుత్తేదారు ఇంకా పైపులైన్ కనెక్షన్ ఇవ్వలేదని, గోవిందాపూర్ కాలనీ సమస్యలని ఎడపల్లి మండలానికి మంజూరైన రూర్బన్ పథకంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఆమె తెలిపారు.


కాలనీలో అస్తవ్యస్తమైన రోడ్డు, రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

'సమష్టి కృషితో గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి'

రుద్రూరు, జనవరి 2: గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను గ్రామంలో ఉన్న ప్రజలు సమష్టి కృషితో అభివృద్ధి చేసుకోవాలని రుద్రూరు తహసీల్దార్ రాజు అన్నారు. మండలంలోని అంబం (ఆర్), అక్బర్‌నగర్, రుద్రూరు గ్రామాల్లో మంగళవారం పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలను ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో అక్బర్‌నగర్ సర్పంచ్ రామగౌడ్, అంబం (ఆర్) ఎంపీటీసీ రాములు, వీఆర్వో శ్రీనివాస్, మహెబూబ్, రుద్రూరు సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, సెక్రెటరీ అబ్బగౌడ్, వైస్ ఎంపీపీ సంజీవ్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సయ్య వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో..

ఎడపల్లి, జనవరి 2: మండలంలోని మంగళ్‌పాడ్, ధర్మారం గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు ప్రారంభమయ్యాయి. మంగళ్‌పాడ్‌లో ఖాళీ స్థలాలు, ప్లాట్ల విషయంలో కొంతసేపు రసబాసాగా కొనసాగింది. అలాగే ధర్మారంలో రోడ్లు ఇతర మౌలిక వసతులపై చర్చ జరుగగా అధికారులు రుర్బన్ పథకంలో నివేదికలు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు బట్టురేఖ హన్మండ్లు, లక్ష్మీ, ఎంపీటీసీ బుడ్డ విజయలక్ష్మీ ఉన్నారు.


రెంజల్‌లో అధికారులకే పరిమితమైన గ్రామసభ

కోటగిరిలో..

కోటగిరి, జనవరి 2: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ సభల్లో ప్రజలు కోరారు. మండలంలోని ఎక్లాస్‌పూర్, కొల్లూరు గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ బాలగంగాధర్ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఇంటి పన్నులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు సంజు పటేల్, నాగమణి, పంచాయతీ కార్యదర్శులు బాలరాజ్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేటలో..

నవీపేట, జనవరి 2: నవీపేట, యంచ, సిరన్‌పల్లి, పొతంగల్‌లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఆయ గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మానాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కపిల, లింగన్న, చిన్నయ్య, సువర్ణ, పంచాయతీ కార్యదర్శులు విజయ్‌కుమార్, ఇప్తేకారుద్దీన్, సందీప్, సునీత పాల్గొన్నారు.

రెంజల్‌లో..

రెంజల్, జనవరి 2: ప్రజల్లేని గ్రామసభలు అధికారులకే పరిమితమవుతున్నాయి. మూడు నెలలకోసారి జరిగే గ్రామసభల్లో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజలు గ్రామసభలకు రావడమే మానేశారు. మండలంలోని రెంజల్, కందకుర్తి, కూనేపల్లి, బోర్గాం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా గ్రామ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ మహిళా సంఘాల్లో పనిచేసే వారితోనే సభలు మొదలై ముగిశాయి. సమావేశాల్లో రెంజల్ సర్పంచ్, చందూరు సవిత, కందకుర్తి ఇన్‌చార్జి సర్పంచ్ యాదవ్ రావు, కూనేపల్లి ఆకుల లక్ష్మణ్, బోర్గాం సర్పంచ్ రమేష్ తదితరులు ఉన్నారు.

యాదవులు రాజకీయంగా ఎదగాలి: సంఘం జిల్లా అధ్యక్షుడు నరేశ్‌యాదవ్

రెంజల్, జనవరి 2: రాజకీయంగా యాదవులు ఎదగాలని అప్పుడే యాదవులకు రాష్ట్రంలో ప్రాతినిథ్యం లభిస్తుందని యాదవుల సంఘం జిల్లా అధ్యక్షుడు నరేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో యాదవ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంఘంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుల్లయ్యగారి లింగన్న యాదవ్, కార్యదర్శిగా గొల్ల సాయిలు యాదవ్‌ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో యాదవుల భవనాలను నిర్మించి అందులో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న యాదవుల పిల్లలందరికీ విద్యను అందించేందుకు ఉపయోగిస్తామన్నారు. రాజధానిలో యాదవుల కోసం ఐదెకరాల భూమిని కేటాయించి రూ.ఐదుకోట్ల భవన నిర్మాణం జరుగుతుందని, సంక్షేమ పథకం కింద కేసీఆర్ రూ.కోటి ప్రకటించారన్నారు. వీటిని యాదవుల పిల్లలకు విద్య పరంగా ఉపయోగిస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి ముత్తయ్య యాదవ్, కోశాధికారి బండారి కిషోర్ యాదవ్, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న యాదవ సంఘం జిల్లా నాయకులు

ఎడపల్లి టు షిర్డీ పాదయాత్రగా తరలిన సాయిభక్తులు

ఎడపల్లి, జనవరి 2: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి యేటా షిర్డీ పాదయాత్రను ట్రస్టు నిర్వహకులు వెంకటేశ్వర శర్మ చేపడుతున్నారు. అందులో భాగంగానే మంగళవారం ఉదయం ఎడపల్లి బాబా ఆలయంనుంచి 15 మంది భక్తులతో 4వ సారి ఈ పాదయాత్ర కదిలింది. ఈ పాదయాత్ర 16 రోజులపాటు సూమారు 500 కిలో మీటర్లు షిర్డీ వరకు కొనసాగుతుందని భక్తులు పేర్కొన్నారు. బోధన్, రెంజల్, ఎడపల్లి మండలాలకు చెందిన భక్తులు పాదయాత్రలో పాల్గొన్నారు. మహిళా భక్తులు సైతం పాదయాత్రలో ముందుకురావడం అభినందనీయమని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈపాదయాత్ర భక్తి భావం పెంపొదించడంతోపాటు మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని వారు పేర్కొన్నారు.

'సేవా భావాన్ని అలవర్చుకోవాలి'

బోధన్, డిసెంబర్ 2: సమాజంలో ప్రతీ ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలని బోధన్ ఏసీపీ రఘు సూచించారు. మంగళవారం రాకాసిపేటలోని అమ్మనాన్న సేవ ట్రస్టు ఆధ్వర్యంలో వృద్ధులకు, చిన్నారులకు ఏసీపీ రఘు చేతుల మీదుగా సుమారు 50మందికి రగ్గులు పంపిణీ చేశారు. అమ్మనాన్న ట్రస్టు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ప్రభాకర్, ట్రస్టు నిర్వాహకులు వాసుబాబు పీవీ సుబ్బరావు, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

కోటగిరి, జనవరి 2: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీపీ సులోచన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నరేష్‌కుమార్, పీఆర్టీయూ మండల అధ్యక్షులు శానం సాయిలు, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు,కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరులో..

రుద్రూరు, జనవరి 2: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో శాంత కుమారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు శ్రీరాం, రాములు, విఠల్‌రెడ్డి, నాందేవ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వర్నిలో తపస్ క్యాలెండర్..

వర్ని, జనవరి 2: మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంఈవో శాంతకుమారి ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి వరప్రసాద్, వర్ని, రుద్రూరు మండలాల అధ్యక్షులు రమేష్ చౌహాన్, గాలిసాయిలు, కార్యదర్శి వినోద్,కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ దిష్టిబొమ్మ దహనం

ఎడపల్లి, జనవరి 2: మహారాష్ట్ర కోరెగావ్‌లో జనవరి 1న విజయ్ పర్వదినంగా బహుజనులు నిర్వహిస్తున్న ర్యాలీపై ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ నాయకుల దాడికి నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో బహుజన విద్యార్థి సంఘం, అంబేద్కర్ సంఘం అధ్వర్యంలో వారి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి డల్లాసురేష్, బహుజన విద్యార్థిసంఘం నాయకులు అనిల్, అరుణ్,తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

నవీపేట, జనవరి 2: జన్నెపల్లి, సిరన్‌పల్లి, శాకపూర్, నిజాంపూర్‌లలోని అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఐసీడీఎస్ డీడబ్ల్యూవో స్రవంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు అందించే పాలు సక్రమంగా సరఫరా కావడం లేదని ఫిర్యాదులు అందడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు కేంద్రాలను తనిఖీ చేశారు.

మార్కెట్

టమాట	రూ. 04	కాకరకాయ	రూ. 15	క్యాప్సికం	రూ. 15
బెండకాయ	రూ. 25	మునిగెకాయ	రూ. 40	గాజరుగడ్డ	రూ. 25
బీరకాయ	రూ. 30	వంకాయ	రూ. 11	పచ్చిమిర్చి	రూ. 15
దొండకాయ	రూ. 10	పాలకూర	రూ. 07	నిమ్మకాయ	రూ. 01
బిన్నిసుకాయ	రూ. 13	మెంతికూర	రూ. 13	దోసకాయ	రూ. 07
		కొత్తిమీర	రూ. 05	ఆలుగడ్డ	రూ. 07
		పుదీన	రూ. 15	గోబిగడ్డ	రూ. 08

పక్షం రోజులుగా పైప్‌లైన్ లీకేజీ

- శాఖల మధ్య సమన్వయ లోపం
- పలు డివిజన్‌లలో నిలిచిపోయిన తాగునీటి సరఫరా
- అపరిశుభ్రంగా రైల్వేకమాన్ రోడ్డు
- భారీ గుంతలతో పొంచి ఉన్న ప్రమాదం



ధ్వంసం అయిన తాగునీటి పైప్‌లైన్

ఇందూరు: నగరంలో తాగునీటి పైప్‌లైన్‌ల లీకేజీలను అరికట్టడంలో నగర పాలక సంస్థ అధికారులు విఫలం చెందుతున్నారు. ప్రధాన పైప్‌లైన్‌లకు పడిన రంధ్రాలను యుద్ధ ప్రాతిపధికన మూసివేసి తాగునీరు కలుషితం కాకుండా చూడాల్సిన అధికారులు రోజుల తరబడి ఆలస్యం చేస్తున్నారు. దీంతో నగరానికి తాగునీరు సరఫరా అయ్యే ప్రధాన పైప్‌లైన్ లీకేజీలు మరమ్మతుల పనులు రోజుల తరబడి కొనసాగుతున్నాయి. లీకేజీలతో తాగునీరు రోడ్లపై వృథాగా పోవడమే కాకుండా కలుషితమవుతున్నాయి. నగరంలోని భూగర్భ మురికి నీటి పైప్‌లైన్‌ల నిర్మాణ పనుల కోసం పొక్లెయినర్‌తో తవ్వకాలు చేపడుతున్న ప్రాంతంలో సమీపంలో ఉన్న తాగునీటి పైప్‌లైన్‌లు ధ్వంసం అవుతున్నాయి. దీంతో సిమెంట్ పైప్‌లు పగిలిపోయి నీటి సరఫరా స మయంలో భారీ లీకేజీలు ఏర్పడుతున్నాయి. రోజుల తరబడి రక్షిత మంచి నీరు ప్రవాహంలో రోడ్లపై పారుతుంది. లీకేజీలు ఏర్పడినప్పుడు సదరు ప్రాంతానికి వస్తున్న కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టి చేతులు దులుపు కుంటున్నా రనే విమర్శలు ఉన్నాయి. నగరం లోని రైల్వే కమాన్ ప్రాంతంలో ఇటీవల లీకేజి ఏర్పడిన తాగునీటి పైప్ లైన్‌లను మరమ్మతులు చేపట్టడానికి రోజల తరబడి పనులు చేస్తున్న ప్రజలకు తాగు నీరు సరఫరా జ ర గ డ ం లేదు.


మరమ్మతులు చేస్తున్న కార్మికులు

దీంతో నగరంలోని పలు డివిజన్‌లలో పక్షం రోజులుగా మంచి నీటి సరఫరా నిలిచిపోయింది. పొక్లెయినర్‌తో భారీ తవ్వకాలు జరిపి గుంతలు చేసిన అధికారులు తాగునీటి సరఫరాను పునరుద్ధరించలేదు. దీంతో నగరంలోని సగ భాగం ప్రాంతాలకు తాగునీరు అందించే భారీ పైప్ లైన్ పనులు మరమ్మతులు జరగకపోవడంతో ఈ పైప్‌లైన్ ద్వారా కుళాయి లకు నీరు వచ్చే ప్రాంతాల ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోంటున్నారు. ఈ ప్రధాన పైప్‌లైన్ నుంచి వచ్చే రక్షిత మంచినీరు కంఠేశ్వర్ ప్రాంతంలోని వాటర్ ట్యాంకు, గంగాస్థాన్ వాటర్ ట్యాంకులు నింపి సమీప కాలనీలకు తాగునీరు సరఫరా అవుతుంది. కార్పోరేషన్, పబ్లిక్ హెల్త్ అధికారుల నిర్లక్ష్యంతో పను లు నత్తనడకన సాగుతున్నాయి. ప్రధాన పైప్ ను రెండు పక్కల విడదీసి ఉంచారు. అక్కడ తాగునీరు వృథాగా పోతుంది. దీనిని తోడేయడానికి మోటారు పెట్టి రోడుపైనే వదిలి వేస్తున్నారు. దీంతో రోడ్డు మొత్తం బురదమయంగా తయారవుతుంది. భూగర్భ డ్రైనేజీ ట్రీట్‌మెం ట్ ప్లాంట్‌కు అను సంధానిస్తూ భారీ పైప్‌లను ఏర్పాటు చేయడం కోసం సుమారు 18 ఫిట్ల గుంతల కోసం తవ్వకాలు చేశారు. భద్రతా చర్యలు తీసుకోకుండా పనులు చేయడం తో పాటు ఇరుకు రోడ్డు గుండా ట్రాఫిక్ రద్దీతో ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. కొన్ని చోట్ల పైప్‌లైన్ లీ కేజీలను అరికట్టడానికి యుద్ధప్రాతిపధికన చర్యలు చేపట్టారు. అయినప్పటికీ పైప్‌లైన్ లీకేజీ సమస్య మాత్రం సరి కాలేదు. పరిసర ప్రాంతాలకు సరఫరా అయ్యే తాగునీరు కలుషితం అవుతుంది. కొన్ని రోజులుగా తవ్వినా గుంతల్లో లీకేజీల ద్వారా వస్తున్న నీటిని జనరేటర్ సహాయంతో తోడు తున్నప్పటికీ బురదనీటిగా మారుతుంది. ఇంజ నీరింగ్ విభాగం అధికారులు హడావిడిగా పనులు చేసినా లీకేజీలను అరికట్ట లేకపోతున్నారు. వారం రోజులుగా పనులు కొనసాగుతున్నాయి. నగరంలోని రైల్వే కమాన్ పరిసర ప్రాంతాలైన పాముల బస్తీ, హమాల్‌వాడి, సుభాష్‌నగర్, చంద్రశేఖర్ కాలనీ, కంఠేశ్వర్, మారుతినగర్, గౌతంనగర్, తారకరామనగర్, కెనాల్‌కట్ట, తదితర ప్రాంతాల్లో తాగునీటి సర ఫరా నిలిచిపోయి. పక్షం రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. మరో పక్షం రోజులు పనులు జరగనున్నందున తాగునీటి సరఫరా ఉండకపోవచ్చని అధికారులు చెపుతున్నారు. అధికారులు, శాఖల సమన్వయంతో పైప్‌లైన్ పనులు పూర్తి చేసి తాగునీరు సరఫరా పునరుద్దరించాలని కోరుతున్నారు. అధికారులు దృష్టి సారించి వెంటనే లీకేజీని అరికట్టి తాగునీటిని కలుషితం కాకుం డా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పైప్‌లైన్ లీకేజీతో నీటి సరఫరా నిలిపివేత

ఇందూరు, జనవరి 2: నగరంలోని కోటగల్లిలో గల లాల్‌కోట్ వాటర్ ట్యాంకు ఫీడర్ పైప్‌లైన్ లీకేజీ ఏర్పడడంతో పరిసర ప్రాంతాలకు నీటి సరఫరా ఉండదని నగర పాలక సంస్థ కమిషనర్ జాన్‌సాంసన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ చానల్ ద్వారా కులాయిలకు నీటి సరఫరా జరిగే గాయత్రీనగర్, చంద్రనగర్, కోటగల్లి, తదితర ప్రాంతాలకు మరమ్మతుల నేపథ్యంలో నీటి సరఫరా ఉండదని తెలిపారు.

సంక్షిప్తం..


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో విజయ్ విద్యార్థుల ప్రతిభ

నిజామాబాద్ అర్బన్, జనవరి2: డిసెంబర్ 29, 30 తేదీల్లో కరీం నగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన 3వ తెలంగాణ వింటర్, ఇంటర్ జిల్లాల స్విమ్మింగ్ చాంపియన్ షిప్‌లో జిల్లాకు చెందిన విజయ్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. గ్రూప్-4 విభాగంలో రిత్విక, గ్రూప్-2 విభాగంలో సంజనలు వివిధ ఈవెంట్‌లలో మొదటి స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 25, 26, 27 తేదిలలో చెన్నైలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గోనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి అమృతలత, కరస్పాండెంట్ ప్రభాదేవి, ప్రిన్సిపాల్ వసంతలు అభినందించారు.

ఆవోపా క్యాలెండర్ ఆవిష్కరణ

ఇందూరు, జనవరి 2: ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫేషనల్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం నగరంలోని కిసాన్‌గంజ్‌లో గల సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త చేతుల మీదుగా ఆవిష్కరించారు. సంస్థ 40 సంవత్సరాల పూర్తిచేసుకున్న సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ముందుగా శ్రీకన్యక పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూధన్, రఘు, జగదీశ్, లింగయ్య, చిదుర చంద్రశేఖర్, రవీంధర్, రాజు, వినోద్, వెంకటేషం, మాణిక్యం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

'ట్రిపుల్ తలాక్ రద్దు బిల్లును ఆమోదించడం ఏకపక్షం'

ఇందూరు జనవరి 2: ముస్లిం సమాజంలోని మత పెద్దలు, మహిళా సంఘాలతో సంప్రదింపులు, అభిప్రాయాలు స్వీకరించకుండానే కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ట్రిపుల్ తలాక్ రద్దు బిల్లును ఏకపక్షంగా ఆమోదించడం అప్రజాస్వా మికమని పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు షేక్ షాదుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి సంప్రదింపులు జరప కుండానే బిల్లును అఘా మేఘాల మీద బిల్లును రూపొందించారని ఆరోపించారు. తాము అత్యున్నతంగా భావించే ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుని మనవిని ప్రధాని లెక్క చేయకుండా నిర్ధాక్షిణ్యంగా తిరస్కరించారన్నారు. దేశంలోని వివిధ ముస్లిం సంస్థల ప్రతినిధుల, ముస్లిం మహిళల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా మోదీ తన నిర్లక్ష్య వైఖరి ముస్లింలపై చూపించారని విమర్శించారు. ఈ మధ్యకాలంలో సమస్యపై ఫలప్రదమైన పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్న తరుణంలో ట్రిపుల్ తలాక్ పై సుప్రింకోర్టు చట్ట వ్యతిరేకమని తీర్పునిచ్చిందన్నారు. రాజకీయ లబ్దికోసం ప్రభుత్వం బిల్లును పాస్ చేసినట్లుగా భావిస్తున్నామన్నారు. సెక్యూలర్ శక్తులుగా చేప్పుకునే వారు సమానత్వం, జెండర్ జస్టిస్ అంటూ మాటలు చెబుతూ ముస్లిం సమాజం గొంతు నోక్కడం ఎంతవరకు సమంజసమన్నారు.

ప్రజావాణికి 23 వినతులు

నిజామాబాద్ అర్బన్, జనవరి 2: ప్రతీ వారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఈ వారం 23 వినతులు నమోదయ్యాయి. సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం సెలవు కారణంగా మంగళవారం నిర్వహించారు. ప్రగతి భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ రవీందర్‌రెడ్డి, ఇన్‌చార్జి డీఆర్‌వో వినోద్‌కుమార్, డీఆర్‌డీవో పీడీ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.


వినతులు స్వీకరిస్తున్న అధికారులు